నేరేడుచర్ల పట్టణంలో
మితిమీరిన పోలీస్
అగడాలు... నిలదీసిన
ఇరగదీసిన మహిళ
6

నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

వంటతో... తంటా..!
మధ్యాహ్న భోజన
కార్మికుల అవస్థలు
5

సూర్యాపేట | సోమవారం | 29-07-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 155 | పేజీలు: 4 | వెల: రూ.1/-

# తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు నిలువెత్తు ప్రతీక బోనాల ఉత్సవాలు

**తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు నిలువెత్తు ప్రతీక బోనాల ఉత్సవాలు: మంత్రి సీతక్క**

హైదరాబాద్,జూలై28( నిజం చెపుతాం న్యూస్ )

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు నిలువెత్తు ప్రతీక బోనాల ఉత్సవాలని స్త్రీ, శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క (%వీఱఅఱర్వతీ ాఝుఎఝ% ) అన్నారు. ఆదివారం ఆర్కేపురం డివిజన్‌లోని ఖిల్లా మైసమ్మ దేవాలయంలో నిర్వహించిన బోనాల (%దీశీఝశ్రీబ%) ఉత్సవాలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం (%జశీఅస్త్రతీవంం +శీఙవతీఅఎవత్%) పెద్ద ఎత్తున నిధులు కేటాయించిందన్నారు. రానున్న రోజుల్లో ఆలయ అభివృద్ధి కోసం అధిక నిధులు తీసుకొచ్చి ఆలయాన్ని భక్తుల కోసం మరింత అభివృద్ధి చేస్తామని చెప్పారు. అనంతరం ఆలయ సిబ్బంది మంత్రికి దేవాలయ విశిష్టత గురించి వివరించారు.



**ఖిల్లా మైసమ్మ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి**

ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్‌లోని ఖిల్లా మైసమ్మ దేవాలయ బోనాల ఉత్సవాలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి( %మీూూ ాఝుఎత్ష్ఠు =వ౧౧ఎ%) హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదం అందజేశారు.

అనంతరం రాష్ట్ర ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలు సుఖ సంతోషాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మాజీ సీఎం కేసీఆర్ నేతృత్వంలో పెద్ద ఎత్తున నిధులు కేటాయించి ఆలయాల అభివృద్ధి చేశారని చెప్పారు.



## శ్రీశైలానికి 4.40 లక్షల క్యూసెక్కుల వరద

ఎగువన భాగాల నుంచి వస్తున్న భారీ వరద ప్రవాహంతో జూరాల, సుంకేశుల నుంచి అధికారులు దిగువకు నీటిని వదులుతున్నారు.

శ్రీశైలానికి భారీగా 4.40 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం

నాగర్ కర్నూల్ : ఎగువన భాగాల నుంచి వస్తున్న భారీ వరద ప్రవాహంతో జూరాల, సుంకేశుల నుంచి అధికారులు దిగువకు నీటిని వదులుతున్నారు. దీంతో ఈ రెండు ప్రాజెక్టుల నుంచి వస్తున్న భారీ వరద నీరు శ్రీశైలం జలాశయానికి ( %ాతీఱయఝఱశ్రీఝఎ ఝఎ%) వచ్చి చేరుతుంది.%సుంకేశుల (%ాబనివఅంబశ్రీఝ%) నుంచి 1.40 లక్షల క్యూసెక్కులు, జూరాల (%జీబతీఝశ్రీఝ ాతీశీయవష్%) నుంచి 3 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండడంతో శ్రీశైలానికి సుమారు 4.40 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. దీంతో శ్రీశైలం డ్యామ్ అధికారులు ఎడమ, కుడిగట్టు విద్యుత్ కేంద్రాల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసి 60,977 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.ప్రస్తుతం శ్రీశైలం డ్యామ్ పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులకు గాను ప్రస్తుతం 872.60 అడుగుల వరకు నీరు వచ్చి చేరింది. మరో 13 అడుగుల నీటి మట్టం పెరిగితే శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయికి చేరుకుంటుందని అధికారులు తెలిపారు. నిర్దేశించిన స్థాయి వరకు నీటి మట్టం పెరిగితే ఒకటి, రెండురోజుల్లో శ్రీశైలం గేట్లు తెరిచేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు.

## బ్యాంకాక్‌లో నంద్యాల జిల్లా వాసి కిడ్నాప్.. 8 లక్షలు ఇవ్వాలని డిమాండ్!

హైదరాబాద్,జూలై28( నిజం చెపుతాం న్యూస్ )

బ్యాంకాక్‌లో నంద్యాల జిల్లా వాసి కిడ్నాప్‌నకు గురవ్వడం కలకలం రేపింది. ఉద్యోగరీత్యా బ్యాంకాక్‌కు వెళ్లిన మధుకుమార్‌ను కొంతమంది దుండగులు అపహరించారు. అనంతరం అతని కుటుంబసభ్యులకు ఫోన్ చేసి రూ.8లక్షలు డిమాండ్ చేశారు.

వివరాల్లోకి వెళ్తే.. నంద్యాల జిల్లా డోన్ మండలం చిన్నమల్కాపురం గ్రామానికి చెందిన మధు కుమార్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. ఉద్యోగరీత్యా ఈ నెల 24న బెంగళూరు నుంచి అతను బ్యాంకాక్ వెళ్లాడు. ఆ తర్వాత ఈ నెల 25న మధు కుమార్ మొబైల్ నుంచి తన అక్క రాజ్యలక్ష్మి ఓ మెసేజ్ వచ్చింది. తనను కొంతమంది కిడ్నాప్ చేశారని, రూ.8 లక్షలు ఇస్తే వదులుతామని.. లేదంటే చంపేస్తామని బెదిరిస్తున్నారని వచ్చిన ఆ మెసేజ్ చూసి రాజ్యలక్ష్మీ కంగారుపడింది. వెంటనే మధుకుమార్‌కు కాల్ చేయగా ఫోన్ స్విచ్ఛాఫ్ అని వచ్చింది. దీంతో భయపడిపోయిన మధుకుమార్ తల్లిదండ్రులు డోన్ రూరల్ పోలీసులను ఆశ్రయించారు.

బ్యాంకాక్‌లో నంద్యాల జిల్లా వాసి కిడ్నాప్ అయ్యాడని వచ్చిన ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. మధు పనిచేస్తున్న కంపెనీలోనూ పోలీసులు విచారిస్తున్నారు. నిజంగానే మధుకుమార్ బ్యాంకాక్ వెళ్లాడా? లేదా? అన్న వివరాలను ఎయిర్‌పోర్టులో అధికారులను కోరారు. వాళ్లిచ్చే సమాచారం కోసం పోలీసులు ఎదురుచూస్తున్నారు. అలాగే సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా కూడా పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

# ఈ ఒలింపిక్స్ పతకం చారిత్రాత్మకం..

**మను భకర్‌ను అభినందిస్తూ రాష్ట్రపతి, ప్రధాని ట్వీట్..!**

హైదరాబాద్,జూలై28( నిజం చెపుతాం న్యూస్ )మను భకర్‌ను అభినందిస్తూ రాష్ట్రపతి, ప్రధాని ట్వీట్..! %మీఝఅబ దీష్ఠుఎవతీ% ఎ పారిస్ వేదికగా జరుగుతున్న ఒలింపిక్స్‌లో పది మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో కాంస్యం పతకం సాధించింది. ఒలింపిక్స్‌లో పతకం నెగ్గిన తొలి భారతీయ మహిళా షూటర్‌గా మను భకర్ చరిత్ర సృష్టించింది. ఇప్పటివరకు ఒలింపిక్ మహిళల షూటింగ్ విభాగంలో భారత్‌కు లభించిన తొలి పతకం ఇదేకావడం విశేషం.

పారిస్ వేదికగా జరుగుతున్న ఒలింపిక్స్‌లో పది మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో కాంస్యం పతకం సాధించింది. ఒలింపిక్స్‌లో పతకం నెగ్గిన తొలి భారతీయ మహిళా షూటర్‌గా మను భకర్ చరిత్ర సృష్టించింది. ఇప్పటివరకు ఒలింపిక్ మహిళల షూటింగ్ విభాగంలో భారత్‌కు లభించిన తొలి పతకం ఇదేకావడం విశేషం. ఈ క్రమంలో మనుభాకర్‌కు అభినందనలు వ్యక్తమవుతున్నాయి. మను భకర్ పతకం సాధించడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. మను భకర్ సాధించిన కాంస్యం చారిత్రాత్మకమైన పతకమని అభివర్ణించారు. పారిస్ ఒలింపిక్స్‌లో తొలి పతకం అందించావు.. వెల్ డన్ మను భకర్ అంటూ అభినందించారు. కాంస్యం



గెలిచినందుకు కంగ్రాచ్యులేషన్స్.. ఈ పతకం ఎంతో ప్రత్యేకమన్నారు. ఒలింపిక్స్‌లో ఇప్పటివరకు భారత్‌కు షూటింగ్ కేటగిరిలో పతకం అందించిన తొలి మహిళగా మను భకర్ అవతరించిగా.. నిజంగా ఇది అద్భుతమైన ఘనత అంటూ ప్రధాని ట్వీట్ చేశారు.

అలాగే, భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సైతం అభినందనలు తెలిపారు. మను భాకర్‌ను చూసి భారతదేశం గర్విస్తోందని.. ఆమె ఫీట్ చాలా మంది క్రీడాకారులకు.. ముఖ్యంగా మహిళలకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఆమె భవిష్యత్‌లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు రాష్ట్రపతి ట్వీట్ చేశారు. పారిస్‌లో జరుగుతున్న ఒలింపిక్స్‌లో మను భకర్ మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో కాంస్య పతకం సాధించింది. 221.7 పాయింట్లతో మను భాకర్ మూడవ స్థానంలో నిలిచింది. దక్షిణకొరియాకు చెందిన వైజే ఓహ్ 243.2 పాయింట్లతో స్వర్ణం గెలుచుకుంది. అదే దేశానికి చెందిన వైజే కిమ్ 241.3 పాయింట్లతో రజతం గెలుచుకుంది. టైటిల్ పోరులో మను భకర్ అద్భుత ప్రదర్శన కనబరిచి సరికొత్త చరిత్రను లిఖించింది. ఒలింపిక్స్‌లో షూటింగ్ కేటగిరిలో పతకం సాధించిన తొలి భారతీయ మహిళగా ఆమె నిలిచింది.

## జోగింపేట ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ ను తనిఖీ చేసిన కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్

పార్వతీపురం, జూలై 28 (నిజం చెపుతాం ప్రతినిధి) : జోగింపేట ప్రతిభా కళాశాలను (స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సు) ను జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. కళాశాలలో వంటగది, సరుకుల నిల్వ గది, డార్మిటరీలు, పరిసరాలు, డైనింగ్ హాల్ క్షుణ్ణంగా పరిశీలించారు. సరుకుల రిజిస్టరు, ఇతర రిజిస్టర్ లు తనిఖీ చేశారు. విద్యార్థులు, సిబ్బందితో ముఖాముఖి మాట్లాడారు. సరుకులను జాగ్రత్తగా నిల్వ చేయాలని ఆయన



ఆదేశించారు. ఎలుకలు, ఏ ఇతర క్రిమి కీటకాలకు అందుబాటులో లేకుండా అన్ని చర్యలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. ఆహార పదార్థాల తయారీలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. శుభ్రమైన నీటిని వాడాలని, ఆహార పదార్థాలు తయారి సమయంలో ఒకరు విధిగా వాటి వద్ద ఉండాలని అన్నారు. మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని ఆయన ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రతలో రాజీ లేదని, బయట చెత్త కుండీలు ఏర్పాటు చేసి వాటిని ఉపయోగించాలని సూచించారు.

**ఉన్నత శిఖరాలు ధ్యేయం కావాలి**

భోజనం చేస్తున్న విద్యార్థుల మధ్యనే కూర్చుని భోజన నాణ్యత, విద్యా బోధన, అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ఉన్నత లక్ష్యంతో చదువు కొనసాగించాలని ఆయన సూచించారు. నలుగురికీ సహాయ పడే స్థాయికి చేరాలని, అందులో అమితమైన సంతోషం, ఆనందం, సంతృప్తి కలుగుతుందని చెప్పారు. ఉన్నత రంగాలకు చేరితే ఇతరులకు స్ఫూర్తిప్రదంగా నిలుస్తారని ఆయన అన్నారు. విద్యా సంవత్సరం ఆరంభంలో ఉన్నామని సందేహాలు ఉంటే వెంటనే నివృత్తి చేసుకుని విజ్ఞానాన్ని పెంచుకోవాలని ఆయన సూచించారు. జిఇఇ మెయిన్స్ , ఇతర జాతీయ, రాష్ట్ర స్థాయి ప్రవేశ పరీక్షల పట్ల పూర్తి అవగాహన పొందాలని తద్వారా వాటిలో మంచి ర్యాంకులు సాధించగలమని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ తమకు ఆసక్తిగల రంగాల్లో గొప్ప ప్రతిభా వంతులుగా రాణించాలని ఆయన ఆకాక్షించారు.

విద్యార్థులలో ఉత్సాహాన్ని పెంపొందిస్తూ వారితో వాలీబాల్ అడారు. క్రీడల్లోనూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించవచ్చని సూచించారు. క్రీడలలో ఆసక్తిగల వారు ఒలింపిక్ స్థాయిలో పతకాలు సాధించాలని సూచించారు

## ఢిల్లీ వరదల్లో తెలంగాణ విద్యార్థిని సోని మృతి..

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దిగ్భ్రాంతి**

హైదరాబాద్,జూలై28(నిజంచెపుతాం న్యూస్

ఢిల్లీలో రాజేంద్రనగర్ లోని ఓ సివిల్స్ కోచింగ్ సెంటర్‌లో వరదల కారణంగా(%ణవశ్రీష్ట్రఱ టశ్రీశీ౧౦%) సికింద్రాబాద్‌కు చెందిన తానియా సోని(%ఝఅఱ ాశీఅఱ%) అనే(25) ఏళ్ల యువతి మృతిచెందిన ఘటనపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి(%ఖఱంష్ఠుఅ తీవ౧౧ఎ%) దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.తానియా సోని తండ్రి విజయ్ కుమార్‌ను కిషన్ రెడ్డి ఫోన్లో పరామర్శించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భౌతికకాయం వీలైనంత త్వరగా కుటుంబసభ్యులకు అప్పగించేందుకు సంపూర్ణంగా సహకరిస్తామని తెలియజేశారు.

ఢిల్లీ పోలీసులు, ఇతర అధికారులతో మాట్లాడి పెండింగ్‌లో ఉన్న అన్ని ఫార్మాలిటీస్‌ను త్వరగా పూర్తిచేయడంలో చొరవ తీసుకోవాలని ఢిల్లీలోని తన కార్యాలయ సిబ్బందిని కిషన్ రెడ్డి ఆదేశించారు. కాగా, ఢిల్లీలో గత కొద్ది రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఏకధాటిగా కురుస్తున్న వానలతో ఢిల్లీ ప్రజలు అతలా కుత లం అవుతున్నారు. అయితే భారీ వర్షాలకు ఢిల్లీ రాజేంద్రనగర్‌లోని రావ్ ఐఏఎస్ స్టడీ సెంటర్‌లోకి వరదనీరు చేరింది. బేస్మెంట్‌లోని లైబ్రరీలో ముగ్గురు విద్యార్థులు చదువుకుంటుండగా ఒక్కసారిగా నీరు ముంచెత్తింది. దీంతో ఎటూ వెళ్లలేని స్థితిలో విద్యార్థులు తానియా సోని (25), శ్రేయా యాదవ్ (25), నెవిన్ డాల్విన్ (28) నీట మునిగి మృతిచెందారు. రంగంలోకి దిగిన ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపట్టి మృతదేహాలను బయటకు తీశారు. మరికొంతమంది విద్యార్థులను సురక్షితంగా కాపాడారు. దీనిపై 24గంటల్లో నివేదిక ఇవ్వాలని ఢిల్లీ మంత్రి అతిశీ రాష్ట్ర సీఎస్‌కు ఆదేశాలు జారీ చేశారు.

## మిర్యాలగూడలో పోస్టల్ ఎంప్లాయిస్ సమావేశం సమస్యలపై చర్చ



మిర్యాలగూడ ప్రతినిధి జులై 28 (నిజం చెపుతాం).

27వ ద్వైవార్షిక సమావేశం నేషనల్ యూనియన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్ గ్రూప్ సి, పోస్టుమెన్ మరియు ఎం.టి.ఎస్. (గ్రామీణ బ్యాంక్ సేవ) సూర్యాపేట డివిజన్, స్థానిక సాయినాథ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించబడింది. ఈ సమావేశం ఉదయం 10 గంటలకు ప్రారంభమైంది. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సూర్యాపేట డివిజన్ పోస్టల్ సూపర్డెంట్ వి. వెంకటేశ్వర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు.సుమారు 200 మంది పోస్టల్ సిబ్బంది ఈ సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా ఆలిండియా సెక్రటరీ జనరల్ శ్రీ వాసిరెడ్డి శివాజీ పాల్గొన్నారు. వారు డిమాండ్ చేసిన ముఖ్యాంశాలు:

1. గ్రామీణ తపాలా ఉద్యోగులను డిపార్ట్మెంట్ ఉద్యోగులుగా గుర్తించడం.

2. 2023 డిసెంబర్ నెలలో తొలగించబడిన 12 మంది ఉద్యోగులను తిరిగి తీసుకోవడం.3. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 8వ వేతన సంఘాన్ని ఏర్పాటు చేయడం.4. కరోనా సమయంలో నిలిచిపోయిన 18 నెలల డీఏ బకాయిలను విడుదల చేయడం.5. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడం.6. గ్రామీణ తపాలా ఉద్యోగులపై పోస్టల్ అధికారుల ఒత్తిడిని నిలిపివేయడం.ఈ సమావేశంలో పాల్గొన్న ఇతర ముఖ్య వ్యక్తులు: ఎన్వి జిడిఎస్ తెలంగాణ కార్యదర్శి మత్తయి వెంకటేశ్వరరావు, తెలంగాణ క్లాస్ 3 సెక్రటరీ ఎం. రామ్ కుమార్, ఆంధ్రప్రదేశ్ ఎన్విజిడిఎస్ కార్యదర్శి ఎస్. యోగేశ్వరరావు, నల్లగొండ డివిజన్ సెక్రటరీ హేమ్లా నాయక్, పోస్టల్ డివిజన్ నాయకులు సుధాకర్, రవి, పరమేష్, మహేష్, రవి కోటయ్య, సిరాజుద్దీన్, కిషన్ నాయక్, మరియు ఉపేందర్రెడ్డి.2026 నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు:- గ్రూప్ సి అధ్యక్షుడు: డి. సుధాకర్- ఎస్ పి ఎం ఎన్ ఎస్ పి క్యాంప్ ఎస్: పరమేష్- సెక్రెటరీ మిర్యాలగూడ హెచ్ ఓ: రాంబాబు- పోస్ట్మాన్ యూనియన్ అధ్యక్షుడు: జి. కోటయ్య

## అగ్గిపెట్టే దొరకని మాజీ ఆర్థిక మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలను ఖండిస్తున్నాం:-



బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు గండిచెర్వు వెంకన్న గౌడ్

మునుగోడు జులై 28 (నిజం చెపుతాం): తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవిని తృణపాయంగా వదిలేసి ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఆమరణ నిరాహార దీక్ష చేసిన ప్రియతమ నాయకులు తెలంగాణ రాష్ట్రం గుండె చప్పుడు రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పై అగ్గిపెట్టే దొరకని మాజీ ఆర్థిక మంత్రి హరీష్ రావు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని తక్షణమే మంత్రి కి బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని,లేని పక్షంలో రాష్ట్రంలో తిరగకుండా అడ్డుకుంటామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు గండిచెర్వు వెంకన్న గౌడ్ హెచ్చరించారు.

స్థానిక పట్టణంలోని బీసీ సంఘం కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరంతరం పేద ప్రజల కోసం తపించే వ్యక్తి, ఎంతో మంది పేద విద్యార్థులను తన స్వంత డబ్బుతో చదివిస్తూ, ఎంతో మంది పేద ప్రజలకి వైద్య ఖర్చులు భరిస్తూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలి దశ ఉద్యమంలో మంత్రి పదవిని త్యాగం చేసి, తెలంగాణ రాష్ట్రం వచ్చేదాకా మంత్రి పదవిని స్వీకరించనని శపదం చేసిన ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అయితే, మలి దశ ఉద్యమంలో మంత్రి పదవిని తృణపాయంగా త్యాగం చేసి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆమరణ నిరాహార దీక్ష చేసి తెలంగాణ రాష్ట్రం వచ్చాకే మళ్ళీ మంత్రి పదవిని స్వీకరించిన గొప్ప నేత కోమటిరెడ్డి వెంకటరెడ్డి రెడ్డి అని,అలాంటి మంచి వ్యక్తిని తెలంగాణ ఉద్యమ సమయంలో బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు సంపాదించుకొని,తెలంగాణ రాష్ట్రం వచ్చాక భారీ అవినీతి చేసి లక్ష కోట్లు సంపాదించిన వ్యక్తి, ఎంతో మంది విద్యార్థుల బలిదానాలకి కారణమైన,శ్రీకాంతాచారి చావుకి కారణమైన, అగ్గిపెట్టే దొరకని మాజీ ఆర్థిక మంత్రి హరీష్ రావు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని హాఫ్ నాలెడ్జ్ అనడం సిగ్గు చేటు అని అన్నారు.. తిరుమలకి ఆ ఏడుకొండల వెంకన్న ఎలాగో, ఈ నల్లగొండ జిల్లాకు తెలంగాణ రాష్టానికి ఈ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అలాగే అని అన్నారు..వెంటనే మంత్రి వెంకట్ రెడ్డి కి బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో నిన్ను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు...ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేరేటి మల్లేష్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి ఈర్ల లింగస్వామి యాదవ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చామకూరి శంకర్, పుట్ట రాకేష్ ముదిరాజ్, నకిరేకంటి అజయ్, దేవేందర్,సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు...

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పట్ల హర్షం వ్యక్తం చేసిన టిపీసీసీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మహ్మద్ రజాక్



సంస్థాన్ నారాయణపురం జులై 28 (నిజంచెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండలం కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభ సమావేశాలలో ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ బడుగు బలహీన వర్గాల సంక్షేమ బడ్జెట్ అని టిపిసిసి రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మహ్మద్ రజాక్ తెలిపారు. సంస్థాన్ నారాయణపురం మండలం లో రజాక్ మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన తెలంగాణ పూర్తి స్థాయి బడ్జెట్ 2,91,191కోట్లు.తెలంగాణ ఏర్పాటు నాటికి 75577కోట్ల అప్పు ఈ ఏడాది డిసెంబర్ 6లక్షల 71 వేల కోట్ల కు చేరింది.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 42 వేల కోట్ల బకాయిలు చెల్లించింది అని ఆయన అన్నారు తెలంగాణ ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేస్తు ఇందిరమ్మ రాజ్యం లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తోనే బడుగ బలహీన వర్గాల ప్రజల కష్టాలు దాదాపు తీరిపోనున్నాయని ఆయన తెలిపారు.రాష్ట్రంలో మైనారిటీ సంక్షేమానికి 3 వేల 3 కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు.గత పది సంవత్సరాల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు.అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూములు ఇస్తామని చెప్పి ప్రజలను గత ప్రభుత్వం మోసం చేసిందన్నారు.ఎన్నికల్లో చెప్పిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారందరికీ ఇల్లు మంజూరు చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినట్టు ఎన్నికలలో ఇచ్చిన హామీలన్ని అర్హులైన వారి అందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తుంది అని అన్నారు.త్వరలో జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు.

## చౌటుప్పల్ జడ్పీహెచ్ఎస్1993-94 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



చౌటుప్పల్,జులై28 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల1993-94 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ధర్మోజి గూడెం జయ గార్డెన్ నందు పదవ తరగతి చదివినటువంటి విద్యార్థిని విద్యార్థులు 30 సంవత్సరాలు సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 30 సంవత్సరాల క్రితం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు పాండురంగ విట్టల్, అంజయ్య,ప్రసాద్ రావు,రంగారావు మరియు ధనంజయ లను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆనాటి గురువులు మాట్లాడుతూ మేము చదువు చెప్పినటువంటి విద్యార్థిని విద్యార్థులు ఈరోజు ఉన్నత స్థితిలో ఉన్నప్పటికీ మాపై ఇంత ప్రేమతో గౌరవం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులు దేశానికి, రాష్ట్రానికి,గ్రామానికి మన తల్లిదండ్రుల పేరును నిలబెట్టే విధంగా మీరు మీ పిల్లలను పెంచి దేశానికి గుర్తింపు తెచ్చే విధంగా తయారు చేయాలని ఉపాధ్యాయులు ఉపదేశించారు.ఈ కార్యక్రమంలో దండ అరుణ్ కుమార్, బోనకుర్తి కిషోర్, బడుగు జయప్రకాష్, గోషిక కరుణాకర్, ఉడుగు మల్లేష్ గౌడ్, బాలకృష్ణ,బొబ్బిళ్ళ కాలేశ్వర్,ఉడుగు సత్యం,డాకోజి కవిత,గంజి సుమతి, వేముల యమున, అనురాధ,పోలోజు జ్యోతి,పాలకూరల గీత,పోలోజు శ్రీనివాస చారి,గంజి శ్రీహరి,వెంకటేష్, వర్కాల వెంకటేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా కిసాన్ మోర్చా జిల్లా రైతు నాయకుల సమావేశం



28 జులై నకిరేకల్ ( నిజం చెప్తాం )నల్గొండ జిల్లా పార్టీ ఆఫీసులో భారతీయ జనతా కిసాన్ మోర్చ జిల్లా రైతు నాయకులు సమావేశం కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మసూద్ రెడ్డి గారు పాల్గొని రైతు సమస్యలపై రెండు లక్షల రుణమాఫీ ఏ కొరి లేకుండా రుణమాఫీ చేయాలి అదే విధంగా రైతు భరోసా అమలు చేయాలి కౌలు రైతులకు 15వేల రూపాయలు పెట్టుబడి సహాయంగా తక్షణమే అమలు చేయాలి రైతు కూలీలకు 12 వేల రూపాయలు సాయం వెంటనే చేయాలి అని మాట్లాడడం జరిగింది అదేవిధంగా పార్టీ కార్యక్రమంలో భాగంగా జిల్లా మండల సమావేశాలు 31 లోగా కమిటీలు పూర్తి చేయాలి ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శిలు గుడుగుంట్ల సాయన్న గౌడ్ గుండా నవీన్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పాదూరి వెంకట్ రెడ్డి కిసాన్ మోర్చా కేతపల్లి మండల అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సాయం అందజేసిన గౌటే లక్ష్మణ్



రాజపేట,జులై 28 (నిజంచెపుతాం) రాజాపేటలో ఇటీవల మరణించిన తాళ్లపల్లి ఎల్లమ్మ కుటుంబాన్ని ఆదివారం గౌటే లక్ష్మణ్ పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందించారు.ఈ కార్యక్రమంలో పూసరాజు,వరిమడ్ల కనకయ్య,గుర్రం శ్రావణ్,గౌటేప్రశాంత్, గౌటే భాస్కర్, గౌటే కృష్ణ,అరుణ్,దారుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాతృ సేవా సమితి ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 50కేజీల బియ్యాన్ని అందజేశారు.



వెూటకొండూరు:28(నిజం చెపుతాం)

మోటకొండూరు మండల పరిధిలోని చాడ గ్రామానికి చెందిన వ్యక్తీ అనారోగ్యంతో బాధపడుతు మరణించిన శ్యామల కొండయ్య గారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ..మాతృ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం రోజు 50కిలోల బియ్యాన్ని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాతృ సేవ సమితి సభ్యులు గుర్రాల రమేష్,ఏలూరు అశోక్,యాట రామచందర్,వెంకటేష్ పబ్బతి శ్రీనివాస్ రెడ్డి , సొప్పరి సైదులు, రావులపల్లి సతీష్,కొత్తోజు రవి,మహుమద్ యూనిస్ బియ్యాన్ని పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాజబోయిన శంకర్, గుర్రాల నరసింహ, చంద్రయ్య,రఘు,శేఖర్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## తీజ్ పండుగ లో ఎమ్మెల్యే బిఎల్ఆర్





మిర్యాలగూడ ప్రతినిధి జులై 28(నిజం చెపుతాం). దామరచర్ల మండలం గణేష్ పాడ్ గ్రామంలో నిర్వహించిన గిరిజన ఆచార సంప్రదాయ తీజ్ పండుగ వేడుకల్లో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు,, బత్తుల లక్ష్మారెడ్డి -బి ఎల్ ఆర్ డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ లి.. ఘన స్వాగతం పలికిన గ్రామస్థులు, గిరిజన మహిళలు.. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే గిరిజన అడపడుచులతో కలసి గిరిజన సంప్రదాయ నిత్యం ఆడి సందడి చేశారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ఘనంగా కొత్తచెరువు పెద్దమ్మతల్లి పండగ



పాల్గొన్న రైతులు

సంస్థాన్ నారాయణపురం జులై 28 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కొత్తచెరువు పెద్దమ్మతల్లి పండగను స్థానిక రైతులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు పెద్దమ్మ గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలో పాడిపంటలు ఎక్కువ మొత్తంలో పండాలని, గ్రామంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నరు.

## చిన్ననాటి మిత్రునికి ఆర్థిక సాయం అందజేసిన ఆత్మీయ మిత్రులు



2001-2002 బ్యాచ్,10వ తరగతి విద్యార్థులు పదవ తరగతి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 28(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని పెద్దపడిశాల గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో 2001-2002 10వ తరగతి చదివినటు వంటి పెద్ద పడిశాల గ్రామానికి చెందిన రావుల మధుసూదన్ తండ్రి రావుల యాదగిరి గారు అకాల మరణానికి చింతిస్తూ.. 2001- 2002 10వ తరగతి మిత్రులు వారి తోటి మిత్రునికి ఆర్థిక సాయం అందించడం జరిగింది. కార్యక్రమంలో (టి.జే.యు) తెలంగాణ జర్నలిస్టు యూనియన్ అడ్డగూడూరు మండల అధ్యక్షుడు చింత సుధాకర్,అంబటి,వేణు,అంబటి సమ్మయ్య,సుక్క సోమయ్య,ఆకుల మహేందర్,యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## బంజారా సంప్రదాయం ప్రకారంగా సంత్ సేవాలాల్ మహారాజ్ కి పూజలు



పాల్గొన్న బన్సీలాల్

సంస్థాన్ నారాయణపురం,వాచ్య తండా,జులై 28 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం వాచ్య తండాలో సంతు సేవాలాల్ మహారాజ్,ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఉత్సవాలలో భాగంగా మేరమ్మ యాడి,దేవతకు ప్రత్యేక పూజలు పూజలు చేశారు. గ్రామంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని రైతులకు పంటలు బాగా పండాలని దేవతకు మొక్కారు.ఈ కార్యక్రమం లో జిహెచ్ఎంసి,వాంకుడోతూ బన్సీలాల్,దంపతులు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సుధాకర్,బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు రాజు నాయక్,శంకర్ లాల్,రమేష్,సత్తి,గోపీచంద్,లాల్ ప్రసాద్,మాజీ ఉపసర్పంచ్,భక్తులు,గ్రామస్తులు,తదితరులుపాల్గొన్నారు.

## తుఫాను ప్రీ రిలీజ్ ఈవెంట్ లో మూస అలీ ఖాన్



మిర్యాలగూడ ప్రతినిధి జూలై 28(నిజం చెపుతాం). బిచ్చగాడు సినిమా ప్రపంచవ్యాప్తంగా రికార్డులు సృష్టించిన హీరో విజయ్ ఆంటోని నటించిన తుఫాన్ ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్ హైటెక్ సిటీ అవాసా హెూటల్ లో ఘనంగా జరిగింది.తుఫాన్ ప్రీ రిలీజ్ ఈవెంట్ లో హీరో విజయ్ ఆంటోని తో పాటు బాహుబలి కట్టప్ప సత్య రాజ్ తో పాటు తుఫాన్ సినిమా యూనిట్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నుంచి సినీ నటులు మూసా ఆలీ ఖాన్ హాజరయ్యారు.మూసా ఆలీ ఖాన్ మాట్లాడుతూ ఆగష్టు 2వతేదీ తుఫాన్ చిత్రం విడుదల అవుతుందని బిచ్చగాడు రికార్డులు తుఫాన్ తిరగరాస్తుందనిహీరో విజయ్ ఆంటోని మరియు చిత్ర యూనిట్ కు శు భాకాంక్షలు తెలిపారు.

## ఎక్స్పోకు మిర్యాలగూడ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్




మిర్యాలగూడ ప్రతినిధి జూలై 28(నిజం చెపుతాం) మిర్యాలగూడ సూపర్ స్టార్స్ %డ% డైనమిక్ ఫోటో %డ% వీడియో గ్రాఫర్స్ టెక్నాలజీ పరంగా మరింత అప్డేట్ అవ్వడం కోసం నిర్వహించే ప్రత్యేక ఎక్స్పోకు బయల్దేరారు. ఈ ఎక్స్పోలో తాజా కెమెరాలు, ఫోటోగ్రఫీకి సంబంధించిన పరికరాలు, మరియు ఇతర టెక్నాలజీ ప్రొడక్ట్స్ ప్రదర్శనలో ఉంటాయి. ఈ ఎక్స్పోకు మిర్యాలగూడ నుంచి ప్రస్థానించిన ముఖ్య సభ్యులు అధ్యక్షుడు చక్రి, కార్యదర్శి లక్ష్మణ్, మరియు కోశాధికారి నాగార్జున. వారు బస్సులో ప్రయాణిస్తూ హైదరాబాద్ చేరుకోనున్నారు. ఈ ప్రయాణం ద్వారా వారు తాజా టెక్నాలజీ పరిజ్ఞానం సేకరించి, తమ సంస్థలో వాటిని పరిచయం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు.ఇది కేవలం ఫోటోగ్రఫీకి మాత్రమే కాదు, వీడియో గ్రాఫీ, గ్రాఫిక్ డిజైనింగ్ మరియు అనుకూలమైన పరికరాల పరంగా కూడా మరింత అవగాహన పెంచడానికి ఉపయోగపడే అవకాశం ఉంది. ఈ కార్యక్రమం వారి సామర్థ్యాలను మరింత మెరుగుపరచి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తమ ప్రాజెక్టుల్లో ప్రయోగించడానికి సహాయపడుతుంది. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్స్ వీడియో ఎడిటర్స్ ఆల్బం డిజైనర్స్ ల్యాబ్ ఓనర్స్ ల్యాబ్ టెక్నీషియన్స్ ఫ్లెక్సీ ప్రింట్ లామినేషన్ వర్క్స్ వారు పాల్గొన్నారు

## శ్రీ సాయి దత్త ఆశ్రమంలో శ్రీ అనగాష్టమి వ్రతములు:



మిర్యాలగూడ ప్రతినిధి జులై 28(నిజం చెపుతాం). రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమంలో ఆదివారం శ్రీ అనగాష్టమి వ్రతములు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో నాగ సాయి, దత్తాత్రేయ విగ్రహాలకు అభిషేకం అనంతరం భక్తుల సామూహికంగా వ్రతములు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున దంపతులు పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమానికి ఆలయ అధ్యక్ష కార్యదర్శులు గుండ శ్రీనివాస్, గుడుగుంట నరేందర్, మట్టయ్య సోమన్న, పందిరి సత్యనారాయణ, జగన్నాథ రావు, జానకి రాముడు, రవి కిరణ, విక్రం, వెంకన్న, అంజిబాబు, అరుణ, భాగ్యలక్ష్మి, పద్మ, చంద్రకళ, కల్యాణి, భవాని, శారద తదితరులు పాల్గొన్నారు.

## ప్రజ పోరాటాలలో వీరి పాత్ర చిరస్మరణీయం




ఎంఏ ఇక్బాల్ సిపిఎం పట్టణ కార్యదర్శి

ఆలేరు జులై 28 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిషత్ మాజీ అధ్యక్షులు సూదగాని ఎట్టయ్య, సిపిఎంనాయకులు ఎలుగల బాలయ్య మరియు వద్దేమాన్ శ్రీనివాసు ల వర్ధంతి సభ సిపిఎం కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఏ.ఇక్బాల్ మాట్లాడుతూ ఆలేరు ప్రాంత ప్రజ పోరాటాలలో వీరి పాత్ర చిరస్మరణీయంగా నిలిచి పోతుందని అన్నారు.ఎర్ర జెండా పట్టిన నాయకులు ప్రజా ఉద్యమాలను పేద ప్రజల శ్రేయస్సును మర్చిపోకుండా వారి మేలు కోరి పోరాటాలలో ముందుండే వారిని సూదగాని ఎట్టయ్య ప్రత్యక్ష ఎన్నికల్లో మొట్టమొదటి ప్రజా పరిషత్ అధ్యక్షులుగా ఎన్నికయి ఆయన చేసిన సేవలు ప్రజలు నేటికీ గుర్తు చేసుకుంటారని,కామ్రేడ్ ఎలుగల బాలయ్య మరియు వద్దేమాన్ శ్రీనివాసులు సైతం ఎలాంటి ప్రజాపాతినిధ్య పదవి లేనప్పటికీ నిరంతరం పార్టీ కోసం ప్రజల కోసం తాము మరణించేంత వరకు పాటు పడ్డారని అటువంటి నాయకుల స్ఫూర్తితో బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించడమే వారికి నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మోరిగాడి రమేష్,ఘనగాని మల్లేష్,తాళ్లపల్లి గణేష్,వడ్డెమాను బాలరాజు,మోరిగాడి లక్ష్మణ్,ఘనగాని రాజు,మొరిగాడి అజయ్,డివైఎఫ్ఐ నాయకులు వద్దేమాన్ విప్లవ్,భువనగిరి గణేష్,గజ్జల నరసింహులు,కటకం సుదర్శన్,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ దూసరి సత్తయ్య ఆశయసాధనకు కృషి చేస్తాం



ఆలేరు జులై 28 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని గుండ్లగూడెం గ్రామంలో జూకంటి పౌల్ అధ్యక్షతన నిర్వహించిన కామ్రేడ్ దూసరి సత్తయ్య వర్ధంతి సభకు ముఖ్య అతిథిగా సీపీఎం పార్టీ మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ హాజరై మాట్లాడుతూ దూసరి సత్తయ్య ఆనాడు భూమి కోసం,భుక్తి కోసం,పీడిత ప్రజల విముక్తి కోసం దొరల పాలన అంతం కోసం ఏసీ రెడ్డి నాయకత్వంలో ఎర్రజెండా భుజాన పెట్టుకుని సమాజ మార్పు కోసం తనదైన శైలిలో కమ్యూనిస్ట్ ఉద్యమాలలో పాల్గొన్నారన్నారు.గుండ్లగూడెం గ్రామంలో పేదల పక్షాన కోట్లాడి ప్లాట్లు ఇప్పించడంలో ముఖ్య పాత్ర పోషించారని అన్నారు.అలాగే వ్యవసాయ కార్మికుల కూలీ రెట్లుపెంపు కొరకు,కల్లు గీత కార్మికు ల సమస్యలపై నిరంతరం పని చేశారనీ గుర్తుచేశారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి కేటాయింపులు చేయకపోవడం చాలా అన్యాయం అని,అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో కేటాయించిన నిధులను సక్రమంగా ఖర్చు పెట్టాలని అన్నారు.అలాగే గ్రామాల్లో మౌలిక సదుపాయాలను కల్పించడంలో ప్రత్యేక అధికారులు శ్రద్ధ చూపాలి అని,పారిశుధ్యం,మంచి నీటి సమస్యలను పరిష్కరించాలని,గ్రామాలలో కోతులు,కుక్కల బెడద ఎక్కువగా ఉంది అని,వాటి నుండి ప్రజలకు రక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో దూసరిమల్లమ్మ,మాజీ సర్పంచ్ దూసరి విజయ ఆంజనేయులు,మురళీ,చెక్కిళ్ళ ఉపేంద్ర, కొల సదానందం,శ్రీరాములు,మిట్ట భిక్ష పతి,బింగి చంద్రయ్య, ఈ.వెంకటేష్,జూకంటి విజయ లక్ష్మి,మాధవ రెడ్డి,అలేటి శ్రీను,హనుమయ్య,ఉప్పలస్వామి, సమీరాబేగం, లక్ష్మి,చంద్రయ్య,రంజిత్ మెహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా గుజ్జరి శ్రవణ్ కుమార్ ని గెలిపించండి, జాటోతూ రాజు నాయక్



సంస్థాన్ నారాయణపురం,జులై 28 (నిజంచెబుతాం): సంస్థాన్ నారాయణపూర్ మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా గుజ్జరి శ్రవణ్ కుమార్ ని గెలిపించాలని జాటోతు రాజు నాయక్ ఒక ప్రకటనలో తెలియజేశారు.ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సంస్థాన్ నారాయణపురం పుట్టపాక, గ్రామానికి చెందిన గుజ్జరి శ్రవణ్ కుమార్ విద్యార్థి సంఘం నాయకుడిగా అనేక పోరాటాలు విద్యార్థుల సమస్యలపై గళం విప్పి ముందుండి పోరాటం చేశాడని,ఎన్ ఎస్ యుఐ,ఆర్గనైజేషన్ గా పని చస్తున్న క్రమంలోనే పార్టీ కోసం స్థానిక సంస్థల ఎలక్షన్ లో పాల్గొని పార్టీ విజయం కోసం కృషి చేశారు.కాంగ్రెస్ పార్టీకి వీర విధేయుడుగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ 6 ఆరు గ్యారెంటీ హామీలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో కీలకపాత్ర వహించారు.అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,తదితరు పాల్గొన్నారు.

## దోమల నివారణ విష జ్వరాల కట్టడి చేయాలి - ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి జులై 28 (నిజం చెపుతాం)

మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ మరియు మున్సిపల్ అధికారులతో మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బి ఎల్ ఆర్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో డ్రైనేజ్ సమస్యలు అధికంగా ఉన్న వార్డులో ప్రతిరోజూ శుభ్రపరచాలి అలాగే ఎప్పటికప్పుడు సానిటైజేషన్ చేస్తూ దోమలను పూర్తిగా కట్టడి చేసి డెంగ్యూ, మలేరియా లాంటి విష జ్వరాలను పూర్తిగా కట్టడి చేయాలని సూచించారు ... అలాగే పర్యావరణ పరిరక్షణ కోసం నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ప్లాస్టిక్ కవర్ల నియంత్రణ కార్యక్రమం మరియు వన మహోత్సవం మరియు 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు ..

## మహిళ సంక్షేమానికి ప్రభుత్వం కృషి



రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు మహిళలు సిద్ధంగా ఉండాలి

నారాయణపురం మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం,జులై 28 (నిజంచెపుతాం): మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని సంస్థాన్ నారాయణపురం మండలం మాజీ ఎంపీపీ గుత్తా ఉమా చందర్ రెడ్డి అన్నారు.ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు,మున్సిపాలిటీ ఎన్నికల్లో మహిళలు సత్తా చాటేందుకు సిద్ధంగా ఉండాలన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్లు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సంక్షేమపథకాలు మహిళల పేరిట అమలు చేస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తుందని,మహిళలు రాజకీయల్లో రాణించాలని సూచించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళ్లేలా మహిళా కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.

## తీజ్ పండుగకు ఎమ్మెల్యేను ఆహ్వానించిన గిరిజన ఆడపడుచులు



మిర్యాలగూడ ప్రతినిధి జూలై 28(నిజం చెపుతాం). తీజ్ పండుగసందర్భంగా గిరిజనుల ఆచారాలు, సాంప్రదాయాలు ప్రతిఫలించే ఈ పండుగ కోసం మిర్యాలగూడ శాసనసభ్యులు లిబత్తుల లక్ష్మారెడ్డి బి ఎల్ ఆర్ నిలి ప్రత్యేకంగా ఆహ్వానించడానికి గిరిజన ఆడపడుచులు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుకు విచ్చేసారు.తీజ్ పండుగలి గిరిజన మహిళల సాంప్రదాయాల్లో కీలకమైన పండుగ. ఈ పండుగ సందర్భంగా, మహిళలు తమ సాంప్రదాయ దుస్తులు ధరించి, పూజలు, నృత్యాలు, సంగీతాలతో వేడుకను నిర్వహిస్తారు. గిరిజన ఆడపడుచులు ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ని ఆహ్వానిస్తూ, తీజ్ పండుగలో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా, బి ఎల్ ఆర్ గిరిజనుల ఆచార సాంప్రదాయాలపై అవగాహన కల్పిస్తూ, వారి సంస్కృతిని గౌరవించడంలో తమ పాత్రను వివరించారు.అంతేగాక, తీజ్ పండుగ సందర్భంలో బి ఎల్ ఆర్ గిరిజన మహిళలకు సామాజిక, ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాలను ప్రకటించారు. ఈ పండుగను మరింత ఘనంగా, సంతోషంగా జరుపుకోవాలని బి ఎల్ ఆర్ పిలుపునిచ్చారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం




వలిగొండ జూలై 28 (నిజం చెపుతాం)

అసెంబ్లీ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర కమిటీ అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన ఉద్యమకారులు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస గౌడ్ అధ్యక్షత వహించాగా ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించాలని ఈ అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం పెట్టాలని మీరు ఇచ్చిన హామీ 250 గజాల ఇంటి స్థలంతోపాటు 25 వేల రూపాయల పెన్షన్ మిగతా రాయితీలు కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల నాయకులు శీలం స్వామి రాష్ట్ర మహిళా బాకారం లావణ్య జోగు అంజయ్య మల్లం వెంకటేశం గంధమల్ల మల్లమ్మ ఐటిపాముల పుష్ప సిరిపంగి గణేష్ ఈతాప మల్లేశం నందనం శీను పబ్బు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రిశుడీ ని దర్శించుకున్న ప్రముఖులు



యాదగిరిగుట్ట, జులై28(నిజం చెపుతాం) యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామివారిని ఆదివారం తెలంగాణ ఆర్టీసీ ఎండీ వి.సజ్జనార్,తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి కుటుంబ సమేతంగా వేర్వేరుగా స్వామివారిని దర్శించుకున్నారు.అర్చకులు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, ప్రధాన ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అద్దాల మండపంలో అర్చకులు వేదాశీర్వచనం నిర్వహించగా.ఈవో భాస్కర్ రావు స్వామివారి చిత్రపటం,అభిషేక లడ్డు ప్రసాదం అందజేశారు.

## బాహుపేట గ్రామంలో వాటర్ ప్లాంట్ %డ% సిసి కెమెరాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 28(నిజం చెపుతాం

యాదగిరిగుట్ట మండల పరిధిలోని బహుపేట గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదగిరి గుట్ట మండల మాజీ ఎంపీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన సీసీ కెమెరాలు,వాటర్ ప్లాంట్ ను ఆదివారం రోజు ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నేర నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ప్రజలుకు మంచి నీరు అందించాలనే ఉద్దేశంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు,డీసీపీ రాజేష్ చంద్ర,ఏసీపీ,సిఐ లు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్ టియు టిఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులుగా మోటే సత్తయ్య నియామకం



చౌటుప్పల్,జులై28 (నిజంచెపుతాం):

పిఆర్ టియు టిఎస్ రాష్ట్ర సంఘం మోటె సత్తయ్య ఎస్ఏ జెడ్పిహెచ్ఎస్ తంగడపల్లి చౌటుప్పల్ ను యాదాద్రి భువనగిరి జిల్లా పిఆర్ టియు టిఎస్ జిల్లా అధ్యక్షులుగా నియామక ఉత్తర్వులను ఆదివారం జారీ చేశారు.మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్,జిల్లా అధ్యక్షులు జలిగామ రామ్మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకటయ్యల చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోటె సత్తయ్య గత 40 సంవత్సరాలుగా పి ఆర్ టి యు సంఘానికి, ఉపాధ్యాయులకు అనేక సేవలు అందజేసినందుకు మండల అధ్యక్షులుగా, జిల్లా అధ్యక్షులుగా,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా అనేక స్థాయిలలో వీరు సంఘానికి సేవలు అందించినందుకు వీరి సేవలను గుర్తించి పిఆర్ టియు టిఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు నియామకం చేశామన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లాలో సంఘ అభివృద్ధికి వీరి సేవలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.ఈ సందర్భంగా మోటె సత్తయ్య మాట్లాడుతూ..నాకు అప్పగించిన బాధ్యతలను ఉపాధ్యాయులకు, విద్యార్థుల విద్యాభివృద్ధికి, పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు నా వంతు కృషి చేస్తానని ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేసి ఉపాధ్యాయుల సమస్యల సాధనకు కృషి చేస్తానన్నారు.ఈ పదవిలో నన్ను నియమించిన రాష్ట్ర అధ్యక్షులు పెగిలి శ్రీపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కమలాకర్ రావు,కూర రఘోత్తమ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ మరియు జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా పాఠశాలలకు ఉచిత కరెంటు అందజేసి, స్కావెంజర్ ను నియమించాలని, పెండింగ్ బిల్స్ మంజూరు చేయాలని మరియు డిఏ బకాయిలు పిఆర్సి విడుదల చేయాలని ప్రభుత్వాన్ని వేడుకొన్నారు.వీరి నియామకం పట్ల రాష్ట్ర నాయకులు బల్ల ఉందర్ రావు,కర్ణాకర్ రెడ్డి, పి.సుందర్ రెడ్డి, సోమరాజు,కెఆర్ మాధవరెడ్డి,వి.కిషోర్ మేడి యాదయ్య, నరసయ్య, విశ్వనాథం,భాస్కర్, ఉపేందర్,బిక్కు, రాజిరెడ్డి,చౌటుప్పల్ అధ్యక్షులు జి.నరేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి పి.కృష్ణ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## వాటర్ ప్లాంట్,సిసి కెమెరాలు ప్రారంభించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



స్టేట్ లో రెండవ వైర్లెస్ సి.సి.కెమెరాలు బహుపేటలో.

యాదగిరిగుట్ట జులై 28 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల పరిధిలోని బహుపేట గ్రామంలో ఆదివారం నాడు సీసీ కెమెరాలు మరియు వాటర్ ప్లాంట్ ను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మరియు డీసీపీ రాజేష్ చంద్ర తో కలిసి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేర నియంత్రణ కు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు.బాహుపేట గ్రామంలో స్టేట్ లోన్ రెండవ వైర్ లెస్ సి.సి కెమరాలను పెట్టడం ఎంతో సంతోషించదగ్గ విషయమని, అలాగే ఆలేరు నియోజకవర్గం లో బహుపేట గ్రామాన్ని ఇతర గ్రామలు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ సీసీ కెమెరా లను దాతల సహాయంతో మరియు తాజా మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం తన సొంత డబ్బులు కలిసి ఆరు లక్షల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేశారు.అలాగే ప్రజలకు మంచి నీరు అందించాలనే ఉద్దేశంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ ఏర్పాటుకు పది లక్షల రూపాయలు విడుదల చేసినట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు,అధికారులు,డీసీపీ రాజేష్ చంద్ర,ఏసీపీ,సిఐ లు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరికలు



ఆలేరు జులై 28 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని పటేల్ గూడెం గ్రామం నుండి 6 గ్యారంటీ అమలు అవుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీతో అభివృద్ధి సాధ్యమని ఆకర్షితులై ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు.ప్రజాపాలనలో అభివృద్ధి సాధ్యం అవుతుందని,ఆరు గ్యారెంటీ లు అమలు చేస్తూ ప్రతి గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామన్నారు.ఈ చెరికలో గవ్వల సంతోష్ బిఅరెస్ పార్టీ యువజన సీనియర్ నాయకుడు,వస్పరి ఐలయ్య బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు తదితరులు కాంగ్రెస్ కండువా ను కప్పుకున్నారు.

## రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి - పోల గాని వెంకటేష్ గౌడ్



మిర్యాలగూడ ప్రతినిధి జులై 28(నిజం చెపుతాం). నల్లగొండ నియోజక వర్గంలో పానగల్లు పచ్చల సోమేశ్వరి దేవాలయంలో స్టార్ క్యాంపియన్ చైర్మన్ పోల గాని వెంకటేష్ గౌడ్ గారు కాంగ్రెస్ నాయకులు పూజలు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేసి నారు తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని మంచిగా వర్షాలు కురవాలని పంటలు బాగా పండాలని ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరినారు వారిని నల్లగొండ నకిరేకల్ చిట్యాల కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున సన్మానించడం జరిగినది వెంకటేష్ గౌడ్ గారుమాట్లాడుతూ హరీష్ రావు వాక్యాలు ఖండించిన వెంకటేష్ గౌడ్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై హాఫ్ నాలెడ్జి అంటూ మాజీ మంత్రి హరీష్ రావు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం అగ్గిపెట్టె దొరకని మాజీ ఆర్థిక మంత్రి హరీష్ రావు తను చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం మంత్రి పదవిని తృణపాయంగా వదిలేసి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అమరణ నిరాహార దీక్ష చేసిన ప్రియతమ నాయకులు తెలంగాణ రాష్ట్ర గుండెచప్పుడు రాష్ట్ర రోడ్లు భవనాల మరియు సినిమా ట్ గ్రఫీ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి పై హరీష్ రావు గారు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలిదశ ఉద్యమంలో త్యాగం చేసి తెలంగాణ రాష్ట్రం వచ్చేదాకా మంత్రి పదవిని స్వీకరించానని శపథం చేసిన ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అయితే మళ్లీ దశ ఉద్యమంలో మంత్రి పదవిని త్రపాయంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అమరనా నిహార దీక్ష చేసి తెలంగాణ రాష్ట్రం వచ్చాకే మళ్లీ మంత్రి పదవిని స్వీకరించిన గొప్ప నేత కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు అలాంటి మంచి వ్యక్తి పై హరీష్ రావు వ్యాఖ్యలు ఖండిస్తున్నాను రానున్న రోజుల్లో స్థానిక సంస్థలలో జిల్లా మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు జిల్లా అధ్యక్షుని ఆశీస్సులతోటి జిల్లావ్యాప్తంగా సుడిగాలి పర్యటన చేసి జడ్పిటిసి ఎంపీపీలు సర్పంచులు కౌన్సిలర్లు మొత్తం కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాలను కైవసం చేసుకునే విధంగా సుడిగాలి పర్యటన చేస్తానని కోరుచున్నాను ఈ కార్యక్రమంలో మాజీ ఓబిసి జిల్లా చైర్మన్ వనమాల రమేష్ నేత చాపల యాదగిరి గంగాపురం గణేషు చాపల సురేష్ మే తేరా బాబు మున్నా గోకరకొండ రాంబాబు దాసు సతీష్ దశరథ లతీఫ్ శ్రీకాంత్ నాగార్జున పాల్గొన్నారు

## జెండాలు మోసి అధికారంలోకి తీసుకువచ్చిన బీసీలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలి-మారం శ్రీనివాస్



మిర్యాలగూడ ప్రతినిధి జులై 28 (నిజం చెపుతాం)

మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ పక్కన బీసీ భవన్ ఆవరణలో జరిగిన సమావేశంలో ఏళ్ల తరబడి జెండా మోసి. పార్టీ నీ అధికారం లోకి తీసుకువచ్చిన బీసీ లకు నామినేటెడ్ పదవులు ఇచ్చి న్యాయం చేయాలని మిర్యాలగూడ బీసీ జెఎసి విజ్ఞప్తి చేసింది. బీసీ జేఏసీ నాయకులు మారం శ్రీనివాస్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బంటు సైదులు, రాపోల్ పరమేష్, బీసీ సీనియర్ నాయకులు పుప్పాల సత్యం, కోల సైదులు మాట్లాడుతూ మిర్యాలగూడ అధికార పార్టీ లో సీనియర్ నాయకుడు చిరుమర్రి కృష్ణయ్య గారు ఓకే పార్టీ లో 50 సంవత్సరాలుగా తన సేవలందిస్తున్నారనీ అన్నారు.. ఏ ప్రభుత్వం వచ్చినా కూడా ఇతర పార్టీ వైపు చూడకుండా, తన పార్టీని తన తల్లి లాగా భావించి ఆయా పార్టీలు పదవులు ఇస్తా అని ఆశ చూపిన పార్టీలు మారకుండా తనకి ఏ పదవులు రాకపోయినా పార్టీ బలోపేతం కోసం కృషి చేశారని అన్నారు. పార్టీ అభివృద్ధి కోసం ప్రభుత్వం రావటానికి అహర్నిశలు కృషి చేసిన అధికార పార్టీ బీసీ నాయకుడు చిరుమర్రి కృష్ణయ్య సేవలను విస్మరించ వద్దని బీసీ కుల సంఘాలు, బిసి ఉద్యోగ సంఘాలు అభిమానులు కోరుతున్నామన్నారు. రాష్ట్ర స్థాయిలో నామినేట్ పోస్ట్ ఇవ్వాలని కోరారు... ప్రభుత్వం 50% బీసీలకు నామినేట్ పోస్టులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఏ పార్టీ అధికారం లోకి వచ్చినా బీసీ లకు పదవులు ఇవ్వడం లో వివక్ష చూపుతుందని అన్నారు. బీసీలను జెండాలు మోసే కూలీ లుగానే పరిగణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలకు అతీతంగా ఎంతో అనుభవం ఉన్న బీసీలు ఉన్నాగా బీసీలకు సరైన ప్రాధాన్యత లేకపోవడం వలన బీసీ కుల సంఘాలకు, బిసి ఉద్యోగులకు ప్రాధాన్యత ఉండకపోవటం.. బీసీ నిరుపేదలకు సంక్షేమ పథకాలు సబ్సిడీ లోన్ లు అందకపోవటం వలన బీసీలు ఎంత ఇబ్బంది పడుతున్నారో తెలియని విషయం కాదు. రాష్ట్ర జనాభా లో యాభై శాతం పైగా ఉన్న బీసీ లు పార్టీని అధికారం లోకి తీసుకువచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎన్నికల ముందు రాహుల్ గాంధీ బీసీ జనగణన జరిపి రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. హామీ మేరకు రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు పెంచిన తరవాతే ఎన్నికలు నిర్వహిస్తే బీసీలకు సరైన న్యాయం జరుగుతుందని పత్రికా ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు చల్లా సోమలింగంయాదవ్,

తోట వెంకటేశ్వర్లు, దాసరాజు జయ రాజు, అమృతం రవీంద్ర, నరసింహ చారితదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ కంటిచూపు కేంద్రాన్ని సందర్శించిన ఆర్టీఐ జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్




చౌటుప్పల్,జూలై28 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులోని లయన్స్ క్లబ్ భవనంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసిన సందర్భంగా సమాచార హక్కు రక్షణ చట్టం-2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ ఆదివారం సందర్శించారు.అక్కడ అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆర్.టి.ఐ జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ మాట్లాడుతూ.. లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ లైన్స్ క్లబ్ ఆఫ్ చారిటబుల్ ట్రస్ట్ సేవ సంస్థ వారు మున్సిపల్ కేంద్రంలో లయన్స్ క్లబ్ భవనంలో ఏర్పాటు చేసిన కంటి చూపు పరీక్ష కేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు.ఎలాంటి ఓపి ఫీజు లేకుండా కంటి పరీక్షలు చేయడం ఎంతమంది పేద ప్రజలకు ఉపయోగపడుతుందనితెలిపారు.చౌటుప్పల్ పట్టణ ప్రజలు చుట్టుపక్కల, గ్రామప్రజలు ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాచేపల్లి ప్రకాష్ గుప్త భవిష్యత్తులో పేద ప్రజలకు మరిన్నిసేవా కార్యక్రమాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ దాచేపల్లి ప్రకాష్ గుప్త,ఎండి అతహర్ పాషా, కార్యదర్శి మోగుదాల రమేష్,కోశాధికారి గోశిక కరుణాకర్,డాక్టర్ సంధ్యారాణి,శ్రీనివాస్ మరియు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఉత్తమ పార్లమెంటేరియన్ కు ఘన నివాళి - శ్రీకాంత్ గౌడ్



మిర్యాలగూడ ప్రతినిధి 28(నిజం చెపుతాం). మిర్యాలగూడ మాజీ పార్లమెంట్ సభ్యులు కేంద్ర మాజీ మంత్రి%ాా% రాజకీయ విలువలకు ఆదర్శ శిఖరం%ాా%స్వర్గీయ ఎస్. జైపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా నెక్లెస్ రోడ్ లోని స్ఫూర్తి స్థల్ లో%ాా% ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు పలువురు మంత్రులతో కలిసి నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ నూతి శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి



కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దంగుల నరసింహ్మ

సంస్థాన్ నారాయణపురం,జులై 28 (నిజంచెపుతాం):ప్రభుత్వం శాసనసభలో ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ బడుగు బలహీన వర్గాల సంక్షేమ బడ్జెట్ అని కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్ధంగుల నరసింహ్మా, ఒక ప్రకటనలో తెలిపారు.ఆదివారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తోనే బడుగ బలహీన వర్గాల ప్రజల కష్టాలు దాదాపు తీరిపోనున్నాయని ఆయన తెలిపారు.గత పది సంవత్సరాల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు.అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూములు ఇస్తామని చెప్పి ప్రజలను గత ప్రభుత్వం మోసం చేసిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినట్టు ఎన్నికలలో ఇచ్చిన హామీలన్ని అర్హులైన వారి అందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తుంది అని అన్నారు.

## యువ జర్నలిస్టు నాంపల్లి సందీప్ కుటుంబాన్ని ఆదుకుంటాము



ప్రభుత్వ పరంగా రావలసిన సహాయం అందజేస్తాము

టియుడబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ చలసాని శ్రీనివాస రావులిలి

సూర్యాపేట జూలై 28 నిజం చెపుతా%శీ% న్యూస్ :::

సూర్యాపేట ముద్ర ప్రతినిధిఇటీవల అనారోగ్యంతో మరణించిన యువ జర్నలిస్టు నాంపల్లి సందీప్ కుటుంబాన్ని ఆదుకుంటామని టి యు డబ్ల్యూ జే ఐ జే యు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు హామీ ఇచ్చారు ఇటీవల మరణించిన జర్నలిస్టు సందీప్ ఇంటికి ఆదివారం వెళ్ళి సందీప్ కుటుంబ సభ్యులను మీడియా ప్రతినిధులతో కలిసి సందీప్ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించినివాళు లర్పించి పరామర్శించిన అనంతరం మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ జర్నలిస్టు సందీప్ ఆకస్మిక మరణం తనను కలచివేసిందని అన్నారుసూర్యాపేట లో అందరితో కలసిమెలసి పనిచేస్తున్న సమయంలో సందీప్ మరణించడం సహచర జర్నలిస్టులకు చాలా భాధను కలిగించిందని అన్నారు సందీప్ సతీమణిపిల్లలకు ప్రభుత్వ పరంగా అందవలసిన సహాయం అందిస్తామనిరాష్ట్ర సమాచార ప్రసార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ప్రెస్ అకాడమి చైర్మన్ శ్రీనివాస రెడ్డి లను కలిసి సందీప్ కుటుంబ పరిస్థితి పై వివరిస్తానని అన్నారుప్రభుత్వ పరంగా రావాల్సిన సహాయాన్ని తప్పకుండా సందీప్ కుటుంబానికి అందేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు ఇంకా ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె ఐజెయు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ బంటు కృష్ణఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు బత్తుల మల్లికార్జున్ ప్రధాన కార్యదర్శి రెబ్బ విజయ్ గన్నోజు జనార్ధన చారికార్యదర్శి ఎబిన్ మల్లేష్ హెచ్ ఎం టీ వీ నాగరాజుతల్లాడ చందన్ ఆంధ్రజ్యోతి నాగరాజుకొండ్లె క్రిష్ణయ్యరామకృష్ణ రామచంద్ర రాజుజహీర్ తండు వెంకటేష్ హైమద్ పాషా ప్రవీణ్ కాటంగౌడ్ శంకర్ పలువురు ప్రింట్ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# అంబటి వెంకటయ్య మృతి పట్ల ఎమ్మెల్యే సంతాపం



తుంగతుర్తి ప్రతినిధి జులై 28 నిజం చెపుతాం

సూర్యాపేట జిల్లా నాగారం మండలం పసునూర్ గ్రామనికి చెందిన అంబటి వెంకటయ్య ఆదివారం అనారోగ్యముతో మృతి చెందిన విషయం తెలిసి వారి గ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేసి వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన తుంగతుర్తి శాసనసభ్యులులి మందుల సామేలు ఆయనతోపాటు అంబటి రాములు, తదితరులు పాల్గొన్నారు

# బదిలీ కావాలంటే సస్పెన్షనే.. కావాలా ..??




ఇష్టమున్నచోట ఉండుట కోసం.. ఉపాధ్యాయుల, కుటిలయత్నాలు.

లక్షల జీతాలు... ఉద్యోగం పోదని... ఉపాధ్యాయుల సాకు. విమర్శిస్తున్న విద్యార్థులు సంఘ నాయకులు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చదువు నేర్పేది.... ఎవరో.

తుంగతుర్తి ప్రతినిధి జూలై 28 నిజం చెపుతాం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బదిలీలను ఆన్లైన్లో వెబ్ ఆప్షన్ల ద్వారా చేపట్టుతుండడంతో అక్రమ మార్గంలో బదిలీ కావాలనే వారికి కష్టాలు తప్పేటట్టు లేదు. దీంతో బదిలీ కావాలంటే సస్పెన్షన్ మార్గంగా కొందరు ఉద్యోగులు తప్పటడుగులు వేస్తున్నారు. దీంతో తాజాగా మండలంలో ఇద్దరు ఉపాధ్యాయులు ఈ దారినే ఎంచుకున్నట్లు సమాచారం. సస్పెన్షన్ అయిన తర్వాత మూడు నాలుగు నెలల అనంతరం మళ్లీ దరఖాస్తు చేసుకొని నాయకుల అండదండలతో తాము కోరుకున్న మండలానికి వెళ్లొచ్చు కాకపోతే రెండు లేక మూడు నెలలు సస్పెన్షన్ కాల పరిమితితో ఇబ్బంది పడ్డ అనంతరం తాము కోరుకున్న ప్రాంతంలో ఉద్యోగం విధులు సాఫీగా కొనసాగవచ్చు అనే దుర్బుద్ధి, ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఉద్యోగంలో సస్పెన్షన్ కావాలంటే ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా పాఠశాల విధులకు ఎగనామం పెడితే అధికారులు సస్పెన్షన్ చేస్తారని ఈ మార్గాన్ని ఎంచుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఆ తరువాత రాజకీయ అండదండలతో, అధికార యంత్రాంగానికి డబ్బులు ఎలా చూపి, తాము కోరుకున్న మండలంలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించవచ్చని ఈ మూడు నెలలు ఏదో విధంగా కాలం గడుపుతూ ఉంటామని ఉపాధ్యాయులు తమ మిత్రులతో తెలుపుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో చాలావరకు అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులు మాత్రమే ఎక్కువగా ఉండటం గమనార్హం. కొంతమంది ఉపాధ్యాయులు తమ ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా, కుటుంబ పరిస్థితుల దృష్ట్యా ఇటువంటి నిర్ణయాలు తీసుకోవడం దురదృష్ట కరమైన విషయం. కావాలని సస్పెన్షన్ అయినా వారిని ఎక్కడైతే వీధులకు ఎగనామం పెట్టి సస్పెన్షన్కు గురయ్యా రో మళ్లీ అదే ప్రాంతంలో పోస్టింగ్ ఇవ్వాలని, విద్యార్థుల తల్లి తండ్రులు, విద్యార్థి సంఘ నాయకులు, మేధావులు జిల్లా ఉన్నతాధికారులను కోరుతున్నారు...

# తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో ఈరోజు అనగాలిలి



సూర్యాపేట్ జూలై 28 నిజం చెపుతా%శీ% న్యూస్ ::

సిద్దార్థ హై స్కూల్ ఆవరణలో డివిజన్ అధ్యక్షులు %జీ%. నరసింహా రావు అధ్యక్షతన సూర్యాపేట డివిజన్ కమిటీ సమావేశం నిర్వహించనైనది. సమావేశంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కేఏ మంగ గారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావడానికి మన వేదిక నిరంతరం కృషి చేయాలి. ప్రభుత్వ పాఠశాలలో బడుగు బలహీన వర్గాల పిల్లలు విద్యను అభ్యసిస్తున్నారు వారికి నాణ్యమైన విద్య అందించడానికి పాఠశాలల సంరక్షణకు మన వేదిక నిరంతరం కృషి చేయాలి ఈ పాఠశాలల్లో వార్డు సభ్యుడు పిల్లల నుండి ఒక ఉన్నత స్థాయి ఎమ్మెల్యే ఎంపీ మరియు ఉన్నత స్థాయి అధికారి కలెక్టర్ పిల్లలు కూడా ఈ పాఠశాలలో చదివినప్పుడే పాఠశాలకి న్యాయం జరుగుతుంది అంటే కామన్ స్కూల్ విధానాన్ని ఈ ప్రభుత్వం ప్రవేశపెడితే బడుగు బలహీన వర్గాల పిల్లలకు న్యాయం జరిగి ఉచిత విద్య నాణ్యమైన విద్య అందుతుంది తద్వారా సమాజం బాగుపడుతుందని అదేవిధంగా హెల్త్ సెంటర్స్ ఈ రాష్ట్రంలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి నిరంతరం మన ఈ హెల్త్ సెంటర్స్ ని సందర్శించి అక్కడ సామాన్య మానవుడికి మెరుగైన వైద్యం అందేటట్టుగా డాక్టర్లు సమయపాలన జరిపేటట్టుగా అన్ని మందులు నాణ్యమైన విధంగా ఉండి అందుబాటులో ఉండేటట్టుగా మనం నిరంతరం సందర్శించి సక్రమమైన మార్గాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించాలని అందేటట్టు చూడాలని వేదిక ద్వారా మిమ్మల్ని కోరుతున్నాను. ఆ దిశలో ప్రజలను కూడా చైతన్య పరచాలని మిమ్మల్ని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు %=%. ధన మూర్తి గారు, ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ గారు, కోదాడ డివిజన్ అధ్యక్షులు %ఎ%. వెంకటరమణ గారు, డివిజన్ ప్రధాన కార్యదర్శి జి కృపాకర్ గారు మరియు కోశాధికారి శ్రీదేవి గారు, స్వప్న గారు, అంజయ్య గారు, వెంకట్ రెడ్డి గారు పాల్గొని ప్రసంగించారు. తదనంతరం నూతనంగా మరల సూర్యాపేట డివిజన్ కమిటీని ఎన్నుకొన్నారు ఈ కమిటీలో మరల అధ్యక్షులుగా %జీ%. నరసింహా రావు, జనరల్ సెక్రెటరీగా జి కృపాకర్, కోశాధికారిగా శ్రీదేవి, ఉపాధ్యక్షులుగా వెంకట రెడ్డి, స్వప్న, జానయ్య తదితరులు ఎన్నికయ్యారు వారికి జిల్లా అధ్యక్షులు అభినందనలు తెలియజేశారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ



హుజూర్నగర్ జూలై 28 (నిజం చెపుతాం) రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్త మ్ కుమార్ రెడ్డి సహకారంతో హుజూర్నగర్ పట్టణ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ ఆధ్వర్యంలో హుజూర్నగర్ పట్టణంలోని 14వ వార్డుకు చెందిన సివినేని హరీష్ వారి కుటుంబానికి సీఎం సహాయ నిధి నుంచి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును 14వ వార్డ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో అందించడం జరిగింది. ఈ సందర్భంగా వార్డు అదక్షులు యోహాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి అమలయ్యే ప్రతి పథకం ప్రజలకు చేరేలా చూస్తామని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సేమ్ రిలీఫ్ ఫండ్ అందుతుందని ఆయన తెలిపారుఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు. 14వ వార్డు అధ్యక్షులు పెద్దారపు రామకృష్ణ. దుగ్గి సైదులు. మామిడి అశోక్. లచ్చుమల్ల సైదులు. శివనేని అబ్రహం. ముప్వ బాబు. గొర్రె వీరబాబు. కోలపూడి దేవమని. కోలపూడి విక్రమ్. సివినేని రాజా. తిరపయ్య. చివనేను సువార్త. సివినేని త్రివేణి. తదితర వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# పి ఆర్ టి యు మండల శాఖ క్యాంపియన్




హుజూర్నగర్ జూలై 28 (నిజం చెపుతాం)

హుజూర్ నగర్ మండలంలో పి ఆర్ టి యు హుజూర్ నగర్ మండల శాఖ యూనియన్ క్యాంపెయిన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య అతిథి గా జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు తీగల నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేముల శ్రీనివాస్ గ, మండల ప్రధాన కార్యదర్శి బోళ్ల కవిత , ప్రధానోపాధ్యాయులు పెనుగొండ శ్రీనివాస్ , నలబోలు శ్రీనివాస్ రెడ్డి , ఎండి . లతీఫ్ , జయవాణి,మన్నెం వెంకట రెడ్డి మాతంగి ప్రభాకర్ , మధుసూదన్ రెడ్డి , పోరెడ్డి వెంకట్ రెడ్డి , శ్రీను నాయక్ , బాబు నాయక్ , మాస్టర్ వేణు , మీరావాలి , కొప్పుల బ్రహ్మ రెడ్డి , జిల్లా సత్యనారాయణ , తాత రాజు శీను , సిరికొండ వెంకటయ్య , బేబీ రాణి , జయమ్మ , పురుషోత్తం , నాగశ్రీ , జనార్దన్ రెడ్డి , రవీందర్ రెడ్డి , సీత ,అన్వేష్ , రజిత , షాబాన , అశోక్ , శాంత రేణుక , మైసయ్య , రాంబాబు , తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అధ్యక్ష పదవులను బలహీన వర్గాల వారికి ఇవ్వాలి



సూర్యాపేట జూలై నిజం చా పుతా%శీ% న్యూస్ : సిద్దార్థ ఉన్నత పాఠశాల లో సామజిక న్యాయ పోరాట సమితి వ్యవస్థాపకులు , న్యాయవాది తళ్లమల్ల హసేన్ ఆధ్వర్యంలో రాజకీయపార్టీలలో, సామజిక న్యాయం అంశం పై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న సీనియర్ దళిత నాయకులు టీ యమ్ ర్ పి స్ జాతీయ కన్వీనర్ తప్పేట్ల శ్రీరాములు, విశ్రాంత తహసీల్దార్, సామజిక న్యాయవేదిక అధ్యక్షులు భద్రయ్య మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాల్లో క్రింది స్థాయి నుండి పై స్థాయి వరకు జెండాలు మోస్తూ, పార్టీల అభివృద్ధి కోసం తమ కుటుంబాన్ని, తమ ఆస్తులను త్యాగం చేస్తూ నిరంతరం కృషి చేస్తున్న బిసి,ఎస్సీ, ఎస్టి నాయకులను బిజెపి, కాంగ్రెస్, టిఆర్ఎస్, సిపిఎం, సిపిఐ పార్టీలు నిర్లక్ష్యం చేస్తూ, రాష్ట్రఅధ్యక్ష పదవులు అగ్రకులాలవారు మాత్రమే ఉన్నారని, అన్ని అవకాశాలను అగ్రవర్ణనాలు మాత్రమే అనుభవిస్తున్నారు. ఇప్పటికైనా తమ విధానాలు మార్చుకొని రాష్ట్ర అధ్యక్షులు గా బీసీ,యస్సి, ఎస్టీ నాయకులకు ఇవ్వాలని బీజేపీ, కాంగ్రెస్, బి ర్ స్ పార్టీలను కోరినారుఈ సమావేశం లో తెలంగాణ రాష్ట్ర బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గా %ాజ% వారికీ, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గా %దీ=ా% పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గా %ూ% నాయకులకు ఇవ్వాలని, బీసీ కులగణ తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు, నిర్వహించలని, పెరిగిన జనాభా ప్రకారం రిజర్వేషన్స్ పెంచాలని తీర్మానం చేసారుఈ సమావేశం లో లిడీటీఫ్ జిల్లా అధ్యక్షులు రేపాక లింగయ్య, లంబాడి హక్కులపోరాట సమితి జిల్లా అధ్యక్షులు, నాగేందర్ నాయక్, %ణదీనూ% రాష్ట్ర అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, బీసీ సంక్షేమం జిల్లా అధ్యక్షులు చలమళ్ళ నర్సింహా, రజక సంఘము రాష్ట్ర నాయకులు సట్టు నాగయ్య,మహిళ సంఘము నాయకులు చెన్నాగోని అంజమ్మ, అన్నెపర్తి పద్మ,బీసీ సంఘము రాష్ట్ర కార్యదర్శి కంచుకోమ్ముల వెంకట్, బచ్చలకూరి జానయ్య, బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి వంగూరి రమేష్, %ాజ ూ% ఉపాధ్యాయ సంఘము జిల్లా అధ్యక్షులు అయోధ్య,నామ నాగయ్య, మంగ్తనాయక్, వీరేష్ నాయక్, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి దాసరి దేవయ్య,మాలమహానాడు జిల్లా అధ్యక్షులు బోయిల అఖిల్, కార్యదర్శి గాజుల నర్సయ్య,తెలంగాణ విద్యార్థి వేదిక రాష్ట్ర నాయకులు గుండాల సందీప్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి



సూర్యాపేట జూలై 28 నిజం చాపుతా%శీ% న్యూస్ ::::

ఈనెల 29 న జరుగు జిల్లా మహాసభను విజయవంతం చేయాలి

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు అరవపల్లి లింగయ్య

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో తెలిపిన విధంగా వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సూర్యాపేట జిల్లా అధ్యక్షులు అర్వపల్లి లింగయ్య తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వికలాంగుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఈనెల 29న జిల్లా కేంద్రంలోని పాత వ్యవసాయ మార్కెట్ మిర్చి యార్డులో జరుగు సూర్యాపేట జిల్లా మూడవ మహాసభకు జిల్లాలోని వికలాంగులందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ జిల్లా మహాసభలో వికలాంగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు చర్చించి రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసే విధంగా ఈ జిల్లా మహాసభలో తీర్మానాలు చేయడం జరుగుతుందని తెలిపారు. మన సమస్యల పరిష్కారం కోసం జరుగు ఈ మహా సభలకు పెద్ద ఎత్తున వికలాంగులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ జిల్లా సమావేశాలకు ముఖ్య అతిథిలుగా రాష్ట్ర అధ్యక్షులు కే వెంకట్ రాష్ట్ర కార్యదర్శి అద్వయ్య పాల్గొననున్నట్లు తెలిపారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన వెంకన్న గౌరవ అధ్యక్షులు శిరం శెట్టి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# బీ సి హక్కుల సాధన సమితి రాష్ట్ర కౌన్సిల్ సమావేశం.




నేరేడుచెర్ల జూలై 28 నిజం చెపుతాం న్యూస్:

ఈరోజు అనగా ఆదివారం నాడు హైదరాబాదులోని సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో జరుగుతున్న %దీ జ% హక్కుల సాధన సమితి రాష్ట్ర కౌన్సిల్ సమావేశం లో ప్రసంగిస్తున్నసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించిందని.. ప్రకటించిన ప్రకారం అమలు చేయాలని బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42% రిజర్వేషన్ కల్పిస్తామని ఆ ఎన్నికల్లో నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించి ఉన్నారని 56 శాతం గా ఉన్న బీసీలకు రాష్ట్ర బడ్జెట్లో కేవలం 9000 కోట్లు మాత్రమే కేటాయించారని అట్టి బడ్జెట్లో బీసీలకు 20 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని ధనుంజయ నాయుడు తన ప్రసంగంలో పేర్కొన్నారు బీసీల న్యాయమైన హక్కుల సాధన కోసం ఆగస్టు 12వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల కలెక్టర్ల ముందు' బీసీ డిమాండ్స్ డే" గా ధర్నాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు

# వంటతో... తంటా..! మధ్యాహ్న భోజన కార్మికుల అవస్థలు

పెన్ పహాడ్ జూలై 28 నిజం చెపుతాం:



ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన వంటకు కట్టెలపోయే దిక్కు ఆటకెక్కిన గ్యాస్ స్టవ్ ల సరఫరా అందరి సబ్సిడీ సిలిండర్లు వర్షాకాలంలో ఇబ్బందులు పడుతున్న మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు.. పెన్ పహాడ్ మండలంలో వివిధ గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన వంటకు సరైన వసతులు లేక ఏజెన్సీ నిర్వాహకులు నానా అవస్థలు పడుతున్నారు. పెరుగుతున్న కూరగాయల ధరలతో పాటు సకాలంలో బిల్లులు అందక ఒకవైపు ఇబ్బందులు పడుతుంటే మరోవైపు పాఠశాలల్లో వంటగదులు లేక ఆరుబయట కట్టెల పొయ్యి పైన వంటలు చేయాలంటే పొగ నేరుగా కళ్ళల్లోకి వెళ్తుండడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్ని చోట్ల ఆరుబయట మరికొన్ని చోట్ల ఇండ్లలో వండి తేవాల్సిన పరిస్థితి లు నెలకొన్నాయి మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించి నప్పటి నుంచి ప్రభుత్వం గ్యాస్ ఇస్తామని చెబుతున్న నేటికీ అమలుకు నోచుకోలేదు వసతితో కూడిన విద్యాలయాలు హాస్టల్లో గ్యాస్ పై వంట చేస్తుండగా! సర్కారు బడుల్లో కట్టెలపోయే దిక్కు అవుతుంది. అందని సబ్సిడీ సిలిండర్లు ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులు కట్టెల పొయ్యి పై అష్ట కష్టాలు పడుతూ వంటచేసి విద్యార్థు భోజనాలు పెడుతున్నారు. విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకంలో వంట చేసేందుకు సబ్సిడీ సిలిండర్లు అందించడం లేదు ఏళ్లు గడిచి న నాటి ఊసే ఎత్తడం లేదు దీంతో మధ్యాహ్న భోజన నిర్వాహకులు కట్టెల పొయ్యి మీదే వంటలు చేయాల్సి వస్తుంది అసలే వర్షాకాలం కట్టెలు దొరక్క. అవి మండక పోయి ద్వారా వచ్చే పొగతో నిర్వాహకులు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు చెట్ల కింద వరండాల్లో వంటలు చేస్తున్నారు మండలంలోని 40 ప్రాథమిక ,నాలుగు ప్రాథమిక ఉన్నంత, ఎనిమిది ఉన్నంత పాఠశాలలు ఉన్నాయి. అనేక పాఠశాలలో వంట గదులు నిర్మించినప్పటికీ అవి విశాలంగా వంట చేసేందుకు వీలుగా లేకపోవడంతో నిరుపయోగంగా మారాయి దీంతో చెట్ల కింద వ రండాల్లో వంటలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది సిలిండర్ లేక పోవడంతో కట్టెల పొయ్యి నుంచి వచ్చే పొగతో తరగతి గదులు గోడలు మసిబారుతున్నాయి. ఉపాధ్యాయులు తరగతి గదులు తలుపులు మూసి పాటలు బోధించాల్సి వస్తుంది పొగ కారణంగా తాము రోగాల బారిన పడే ప్రమాదం ఉందని నిర్వాహకులు ఆందోళన చెందుతున్నారు. దీనికి తోడు కట్టెల కొరత తీవ్రంగా ఉండటంతో నానా అవస్థలు పడుతున్నారు సబ్సిడీపై సిలిండర్లు అందిస్తే తమకు ఈ కష్టాలు ఉండవని వాపోతున్నారు

గ్యాస్ సిలిండర్లు అందించాలి మధ్యాహ్న భోజనం వంట చేసేందుకు ప్రభుత్వం సబ్సిడీపై గ్యాస్ సిలిండర్లు అందించాలి కట్టెల పొయ్యి పై వంట చేయాలంటే చాలా ఇబ్బంది పడుతున్నాం ఆరుబయట వంట చేస్తున్నాం గాలికి పోయి మండక అష్ట కష్టాలు పడుతున్నాము మధ్యాహ్న భోజన కార్మికురాలు అందే వెంకటమ్మ ధూపహాడ్

# గాదరి కిషోర్ ...నోరు అదుపులో పెట్టుకో ...ఖబర్దార్.



టి పి సి సి రాష్ట్ర నాయకులు అడ్వకేట్ యుగంధర్

తుంగతుర్తి ప్రతినిధి జూలై 28 నిజం చెపుతాం

తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పై దొంగ నోట్ల దొగ్గ గాధారి కిషోర్ కుమార్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను అనుచిత వ్యాఖ్యలు వెంటనే విరమించుకొని భేషరతుగా క్షమాపణలు చెప్పాలని టీ పీసీసీ రాష్ట్ర నాయకులు అడ్వకేట్ యుగంధర్ డిమాండ్ చేశారు.ఆదివారం యుగంధర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ దొంగ నోట్ల ముద్దాయి మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ నోరు అదుపులో పెట్టుకోవాలని అన్నారు. అక్కడ ఉన్నది వెంకట్ రెడ్డి నీలాగా అక్రమాలు అత్యాచారాలు చేసిన వారు కాదు బిడ్డ మళ్ళీ నోరు జారితే నాలుక చిలుస్తాం అని విమర్శించారు.ప్రభుత్వ పాలనలో ఏవైనా లోపాలు ఉంటె ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న పార్టీలు లోపాలను ఎత్తి చూపి వాటిని మార్చుకునే విదంగా ప్రభుత్వానికి సూచనలు ఇస్తే స్వాగతిస్తాం అని మా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పదే పదే చెప్తున్నా వినకుండా అవినీతి చేసి సంపాదించినా డబ్బు మదంతో ఉన్న బి ఆర్ఎస్ నాయకులు నోటికి ఎంతోస్తే అంత మాట్లాడుతుండడం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గమనిస్తున్నట్లు అన్నారు.మీరు సక్కగా పాలిస్తే అసెంబ్లీ ఎన్నికల్లో ఎందుకు ఓడిపోయేవాళ్లు ఎంపీ ఎన్నికల్లో కనీసం ఒక్కటంటే ఒక్క సీటు కూడా గెలవలేని మీరు ప్రజాపాలన చేస్తున్న ప్రభుత్వం పై మంత్రులపై తీవ్రమైన పదజాలాలతో దూషించడం సిగ్గుచేటని అన్నారు గడిచిన 10 సంవత్సరాల కాలంలో లక్షల కోట్ల అప్పులు చేసి, పర్సంటేజ్ లతో దోచుకున్నారని దుయ్యబట్టారు. ఇకనైనా మీరు, మీ అలవాట్లు , మీ పదజాలం మారకుంటే, నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆగ్రహానికి గురి కావడం తప్పదని హెచ్చరించారు...

# శివాలయంలో ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలోనిత్య పూజా విధాన శిక్షణ





నెరేడుచెర్ల జులై 28 నిజం చెపుతాం న్యూస్:

ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో నేరేడుచర్ల శివాలయంలో గత ఐదు రోజులుగా జరుగుతున్న నిత్య పూజా విధాన శిక్షణ కార్యక్రమంలో భాగంగా గృహిణులు ఇంట్లో నిత్యం చేసుకునే పూజలో తప్పులు ఉండటంతో వాటిని శాస్త్రీయ పద్ధతిలో జరుపుకునేందుకు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమం అర్చకుల ద్వారా అర్థవంతంగా సులభంగా నేర్పించబడింది అదేవిధంగా ఈ ఐదు రోజులపాటు హిందూ ధర్మ శాస్త్రం గురించి పలువురు పెద్దలచే వివరించబడింది. ఈ కార్యక్రమం నిర్వాకులు బంటు శ్రీనివాస్ గారు, ఓరువాల అనిత గారు, కీత సరోజినమ్మ గార్లు అర్చకులు నందుల లక్ష్మీ నరసింహ శాస్త్రి గారి సహకారంతో పూజా విధాన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న గృహిణులకు ఐదు రోజులు విజయవంతంగా నేర్పించబడ్డాయి ఈ కార్యక్రమానికి సహకరించిన ఆలయ కమిటీ వారికి, పెద్దలకు, మహిళలకు, ప్రతి ఒక్కరికి ధర్మ జాగరణ సమితి తరపున పేరుపేరునా ధన్యవాదములు తెలియజేస్తున్నాము

# ఏ బి ఏ పి జిల్లా అధ్యక్షులు ముత్యంరాజు కు సన్మానం




సూర్యాపేట జులై 28 నిజం చెపుతా%శీ% న్యూస్ ::

అఖిల భారతీయ అయ్యప్ప ధర్మాప్రచార సభ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు రంగు ముత్యంరాజు గురుస్వామి నీ ఆ సంఘం జాతీయ అధ్యక్షులు, కే అయ్యప్ప దాస్, రాష్ట్ర అధ్యక్షులు టి పుల్లంరాజు లు ఘనంగా సన్మానించారు. శని, ఆదివారం లలో ఖమ్మం పట్టణం లో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర కమిటీ సమావేశం, జాతీయ కమిటీ సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశం నకు తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి సుమారు 200మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా కమిటీ కి అధ్యక్షులు గా ఎన్నికైన రంగు ముత్యంరాజు గురుస్వామిని మెమెంటో తో సన్మించారు. ఈ కార్యక్రమం లో జాతీయ కార్యదర్శి లు బెల్లం హరిప్రసాద్, బేతి తీర్మల్ రావు, సిరిశెట్టి రాజేష్ గౌడ్ ,, రాచర్ల రమేష్, బలంజనేయులు, అది మోహన్ రెడ్డి,కర్కా సిద్ధు, భాస్కరచారి, వంకాయలపాటి శంకర్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ముత్యంరాజు గురు స్వామి మాట్లాడుతూ అయ్యప్ప ధర్మాప్రచార సభ ద్వారా సూర్యాపేట జిల్లా లో భక్తుల సహకారంతో ఆధ్యాత్మిక, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

# కోదాడ పట్టణంలో మన్ కి బాత్ కార్యక్రమం



కోదాడ, జూలై 28 (నిజం చెపుతాం)

సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో ఉదయం 11 గంటలకు శ్రీ ప్రధాని మంత్రి మోడీ గారి "మన్ కి బాత్" కార్యక్రమం కోదాడ పట్టణం లోని " వాసవి భవన్" లో జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్గొండ పార్లమెంట్ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల మానిటరింగ్ కమిటీ కన్వీనర్ , మన్ కి బాత్ సూర్యాపేట జిల్లా కన్వీనర్ వంగవీటి శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.పట్టణ బీజేపీ నాయకులు జల్లా జనార్దన్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మునగాల శ్రీనివాస్ , వంగాల పిచ్చయ్య , చల్లా వెంకటేశ్వర్లు , చల్లా వినాయక రావు , గజ్జి రామమూర్తి చీదెళ్ళ సతీష్,కొదుమూరి రామకృష్ణ , కందిబండ శ్రీనివాసరావు , కొదుమూరి విశ్వేషరావు , కట్టకోజు నాగేంద్ర చారి , సంపేట బాగ్యరాజు , పబ్బతి నాగేశ్వరావు , కోదుమూరు లక్ష్మి నరసమ్మ , పెనుగొండ శ్రీనివాసరావు , గుండా శ్రీనివాసరావు , వెంపటి రంజిత్ కుమార్ , సూరే పరమేశ్వరావు పాల సూర్యనారాయణ , పెరం గురులక్ష్మి , సైదా ,బి రాణి , కే రాణి, స్వామి నాగేశ్వర్ రావు గారులు సుమారుగా 50 మంది బిజెపి పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సంచిలో నుంచి పర్సు దొంగతనం

**వెంటపడి పట్టుకున్న మహిళ**

**పోలీసే స్టేషన్లో అప్పగింత**

నెరేడుచెర్ల జూలై 28 నిజం చెపుతాం న్యూస్:

నేరేడుచర్ల పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డు బస్ స్టాఫ్ వద్ద మహిళ సంచిలో నుం చి పర్సును ఒక అగంతకుడు దొంగలించాడు. ఆది వారం సాయంత్రం మహిళ బస్సు ఎక్కుతుండగా ఈ సం ఘటన చోటు చేసుకుంది. ఎస్ఐ రవీంద్రనాయక్, బాధిత మహిళ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చిలుకూరు మండలం బేతవోలు గ్రామానికి చెందిన చిమ ట భవాని పాలకవీడు మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలకు ఆదివారం వెళ్లింది. భవాని కూతురు 8వ తరగతి చదువుతూ హాస్టల్ లో తో అక్కడికి వెళ్లింది. తిరిగి సాయంత్రం నేరేడుచర్లకు చేరుకుంది. నేరేడుచర్లలో పండ్లు తీసుకుని బస్సు ఎక్కుతుం డగా వెనుక నుంచి వచ్చిన నల్లి రవి పర్సు దొంగలించాడు. సంచి పట్టుకున్నట్లుగా అనిపించి వెనుకకు తిరి గి చూసే సరికి పర్సు తీసుకొని వెళుతున్న దో గుర్తించి వెంటనే వెంబడించింది. అతను పారిపోతూ కనిపించకుండా వుండేందుకు పక్కనే ఉన్న హొటల్కు వెళ్లాడు. అక్కడ అతన్ని గుర్తించి అన్నా నా పర్సు ఇవ్వు, అందులో ఆధార్కార్డు ఉంది. నేను ఇంటికి వెళ్లాలి అంటూ వేడుకుంది. కాని దొంగ మాత్రం నేను దొంగను కాదంటూ వాదనకు ది గాడు. అక్కడే ఉన్న మరో వ్యక్తి అతని జేబులు గాలించినా పర్సు దొరకలేదు. దొంగ తెలివిగా టైట్ పాయింట్ వేసి ఉండడంతో పాయింట్లోకి వేశాడు. అది మోకాలు సమీపంలో చేరుకొని ఆగిపోయింది. బాధిత మహిళ గుర్తించడంతో అక్కడే ఉన్న వ్యక్తి అతని పాయింటు నుంచి పర్సు బయటకు తీశాడు. అతన్ని పట్టుకొని పరిసర ప్రాంతవాసులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అతన్ని పట్టుకొని స్టేషనక్కు తీసుకు వచ్చి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపా రు. మహిళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నేరేడుచర్ల పట్టణంలో మితిమీరిన పోలీస్ అగడాలు... నిలదీన ఇరగదీసిన మహిళ




నేరేడుచర్ల, జూలై 28 నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల పట్టణంలో పోలీసుల దందా నడుస్తోంది ఇదేమి నిర్వాహకం అంటూ వ్యాపారులు ముక్కున వేలేసుకుంటున్నారు. గత కొన్ని రోజులుగా చిన్న వ్యాపారులు నానా యాత లు వడుతున్నారు. రోడ్డు మీద కూరగాయలు, పండ్లు, బజ్జీలు, , పాలు, పెరుగు అమ్ముకుంటున్న వారిని బెరిస్తూ మీ ఆధార్ కార్డులు మావద్ద ఉన్నాయి. మీకు జరిమానా తప్పదంటూ కొందరు పోలీసులు హెచ్చం స్తున్నారు. రోడ్డుమీద బండ్లు పెట్టుకునే వారి ఆధార్ కార్డులు తీసుకొని జరిమానాలు విధిస్తున్నారు. దీంతో ఐదం పోతున్న ఎవ్యాపారస్తులు చేసేది లేక వారికి ఉచితంగా అడిగినవి ఇస్తున్నారు. అసలు విషయం ఏమిటంటే ప్రతి రోజూ పోలీస్ స్టేవ్ నిబ్బందికి వంట చేస్తున్నారు. కాబట్టి ప్రతి రోజు కూరగాయాలు మాకు ఉచితంగా ఇవ్వాల్సిందేనంటూ బలవంతంగా తీసుకు పోతున్నారు. వారికి నచ్చినవి. ఇష్టం వచ్చిన తాజా కూరగాయలు తూకం లేకుండానే సం చీలో దీని ఇవ్వాలి. లేదంటూ వార్నింగ్లు తప్పవు అంటూ బెదిరింపులకు దిగుతుండడంతో ఏమీ చేసేది లేక కూరగాయల దుకాణ దారులు ఉచితంగా కూరగాయలు ఇస్తున్నారు. అంతే కాదు వండ్ల దుకాణాల వద్ద, బజ్జీలు, బొం డాలు అమ్ముకునే వారి వద్ద, జిలేబీలు అమ్ముకునే వారి వద్ద కూడా ఇలానే తీసుకు వెళు తున్నారంటూ వినవస్తున్నాయి. కూరగాయల దుకాణాల యజమానులు, పాలు, పెరుగు అమ్ముకుని జీవించే వ్యాపారులు గత కొన్ని రోజులుగా ఎవరికీ చెప్పుకోలేక నరకయాతన పడుతున్నారు. ఆదివారం రోజున హుజూర్నగర్ రోడ్డులోని ఓ దుకాణం వద్ద ఒక పోలీసు వచ్చి కూరగాయలు ఇవ్వాలంటూ అడగి నంచిలో వేసుకున్నారు. ఇదే షామలో గతంలో మూడుసార్లు ఉచితంగా కూరగాయలు తీసుకు వెళ్లాడు. మళ్లీ ఆదివారం రావడంతో దుకాణంలో దంపతులిద్దరు ఉన్నారు. సంచిలో కూరగాయలు వేసుకున్నాడు. డబ్బులు ఇవ్వమని మహిళ అడిగింది. స్టేషన్కు అంటూ చెప్ప డంతో పోదాం వద సేను కూడ్ట షన్కు వస్తా ఎన్ని సార్లు ఫ్రీగా తీసుకపోతారు. మేము రోడ్డు మీద బతుకుతుంటే మా వద్ద ఇలా బెదిరించి తీసుకుంటున్నారు అంటూ నదరు మహిళ గొడవ చేస్తూ సంచీ గుంజుకుంది వ సర ప్రాంతం వాళ్లు ఇదంతా చూస్తుండడంతో సదరు పోలీస్ సిబ్బంది చేసేది ఏమీ లేక వంద వంద పెట్టి వెళ్ళిపోయాడు వెళ్ళిపోయాడు. మిగిలిన డబ్బులు అడుగుతుండగానే అక్కడ నుంచి ళ్లిపోయారు. ఈ విషయంపై దుకాణ దా రులను ప్రశ్నిస్తే మేము ఒక్కల్లమే కాదు, వట్టణంలో అందం వరిస్థితి ఇలా నే ఉంది. స్టేషన్లో వంట పెట్టుకుంటున్నాం కాబట్టి మాకు ఉచితంగా ఇవ్వాలంటూ బెదిరించి తీసుకు వెళుతున్నారని దుకాణదారులు తెలిపారు. ఇదే విషయంపై పట్టణంలోని వలు కూరగాయల దుకాణదారు లను వివరాలు తెలుసుకోవడంతో అందరూ ఇదే బాధను క్తం చేస్తూ, నూ పేర్లు చెబితే ఇబ్బందులు పెడ్తా రంటూ భయపడుతున్నారు. ఇంతగా బెది రించి వసూళ్లకు పాల్పడుతున్నా. వీరి విషయం ఉన్నతాధికారులకు తెలియదా. లేక తెలిసినా అవసరాలు తీరుతున్నాయా అని వదిలేశారా అర్థం కావడం లేదు. ప్రతి రోజు హొటల్ నుంచి భోజనాలు తెచ్చుకుంటే డబ్బులు ఎక్కువ అవుతున్నాయనే సాకుతో ఈ దందా మొదలు పెట్టినట్లు తెలిసింది. వంటకు కావాల్సిన గ్యాను, బియ్యం కూడా ఉచితంగానే వస్తున్నాయంటూ కొందరు బాహాటంగా విమర్శిస్తు న్నారు. బజ్జీలు, జిలేబీలు కూడా వదల దం లేదు అంటూ ఓ వ్యా పారి ఆవేదన వ్యక్తం చేశాడు. ముగ్గురు హోం గార్డులు ఇదే దందా నడువుతున్నా, స్టేషన్లోని మిగితా సిబ్బంది మాత్రం తమకు ఏమీ తె లియదు అంటూ పెదవి విరుస్తున్నారు. మాంసం తీసుకు వెళు తున్నప్పుడు ఉల్లిగడ్డలు, టమాటాలు, కొత్తిమీర, పూదీన కూడా ఉచితంగా తీసుకు వెళు తున్నారంటూ ఆకు కూరలకు అమ్ముకునే వారు చెబుతున్నారు. ఇంత దందా నడుస్తున్నా ఏమీ తెలియనట్లు ఉండడం పట్ల పట్టణ వాను లు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. గత వారం రోజులుగా ఈ విషయంపై పట్టణంలో చర్చ సాగుతున్నా అధికారులకు మాత్రం తెలియక పోవడం గమనార్హం. తెలియదా, తెలిసి ఊరుకున్నారా అనే విషయంపై వ్యా పారులు గుసగుసలాడుతున్నారు. ఈ సంఘటనపై ఉన్నతాధికారులు పూర్తిస్థాయి విచారణ చేపడితే మరికొన్ని వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# విశిష్ట సేవలందిస్తున్న శివశక్తి ఫౌండేషన్



శివశక్తి ఫౌండేషన్ ద్వారా 40 వేల కంటి శుక్ల ఆపరేషన్లు

వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు

వినుకొండ రూరల్ జూలై 28 (నిజం చెపుతాం) శివశక్తి ఫౌండేషన్ ద్వారా శంకర నేత్రాలయం సహకారంతో నియోజకవర్గంలోని ఇప్పటికీ 40 వేల మంది అవ్వా, తాతలకు కంటి శుక్లం ఆపరేషన్లు చేయించి ఆదుకోవడం జరిగిందని శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. ఈనెల 14వ తేదీ వినుకొండలో జరిగిన మెగా కంటి వైద్య శిబిరంలో శంకర కంటి వైద్య నిపుణుల బృందం కంటి పరీక్షలు నిర్వహించి సుమారు 1900 మంది వృద్ధులకు శుక్ల ఆపరేషన్లు అవసరమైన వారికి నిర్ధారించగా ఆదివారం రెండు బస్సుల్లో సుమారు 100 మందిని శివశక్తి ఫౌండేషన్ ద్వారా శంకర కంటి ఆసుపత్రి పెద్దకాకానికి తరలించారు. దీనిలో భాగంగా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, లీలావతి దంపతులు అవ్వ తాతలను ఆప్యాయంగా పలకరించి పరామర్శించారు. గతంలో ఒక కన్ను ఆపరేషన్ చేయించుకుని రెండవ కంటి శుక్లాం ఆపరేషన్ లకు వెళ్లేవారిని గత అనుభవాలను అడిగి తెలుసుకుని కొత్తగా వెళ్తున్న వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ గత 25 ఏళ్లగా శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ద్వారా నియోజవర్గ ప్రజలకు నిరంతర సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికీ శంకర కంటి ఆసుపత్రి, శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ సౌజన్యంతో 40వేల మందికి పైగా కంటి ఆపరేషన్లు చేయించి ఆదుకోవడం జరిగిందన్నారు. సర్వేంద్రియాం నయనం ప్రధానం అన్ని అవయవాల కంటే కంటి చూపు ప్రధానమని నేత్రదానం గొప్పదని భావించి శివశక్తి ఫౌండేషన్ వృద్ధులకు ఉచితంగా కంటి శుక్లాల ఆపరేషన్లు చేయిస్తుందన్నారు. తన సతీమణి ఫౌండేషన్ చైర్మన్ గోను గుంట్ల లీలావతి అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. మా కుటుంబం ప్రజాసేవకు అంకితమై ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తూనే ఉంటామని, శివశక్తి ఫౌండేషన్ అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పఠాన్ ఆయాబ్ ఖాన్, పివి సురేష్ బాబు, కాకాని హరిబాబు, యూత్ జానీ, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు ధ్వంసం అయిన బాధితులకు సహాయం అందించిన సురేష్ కుమార్ రెడ్డి



తూర్పుగోదావరి జిల్లా (బిక్కవోలు)జూలై 28..నిజం చెపుతాం న్యూస్

బిక్కవోలు మండలం ఊలపల్లి బీసీ పేటకు చెందిన తెల్లాకుల వీరయ్య, కాంతం ల గృహం ఇటీవల కురిసిన భారీ వర్షాల ధ్వంసం అయింది. విషయం తెలుసుకున్న స్థానిక నేత తొండాపు సురేష్ కుమార్ రెడ్డి తక్షణ సాయంగా ఆ కుటుంబానికి బియ్యం, కూరగాయలు, నిత్యావసర వస్తువులు అందజేసారు. అలాగే బాధిత కుటుంబాన్ని బిక్కవోలు ఎమ్మార్వో కన్యాకుమారి, డిప్యూటీ తహసిల్దారు కృష్ణా ఎం.ఆర్.ఐ .నందకిషోర్, వులపల్లి వీఆర్వో కె శ్రీనివాస్, వీఆర్వో సుబ్రహ్మణ్యం పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పరంగా సహాయం అందజేస్తామని సురేష్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కాకర్ల రామతరకం ,అర్జున్ చౌదరి, వీరబాబు,రాజేష్, బాబి, గ్రామ ఎన్డీఏ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ కి తీవ్రమైన అన్యాయం జరిగింది



వినుకొండ జూలై 28 (నిజం చెపుతాం) ఆదివారం ఉదయం 10 గంటలకు ఆల్ ఇండియా కిసాన్ మహాసభ ఏఐసీసీటియు సంఘాల ఆధ్వర్యంలో ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ కి తీవ్రమైన అన్యాయం చేశారని విభజన చట్టంలో చేసిన ఆంధ్రప్రదేశ్ కి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని చెప్పి నేటి బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం యొక్క వాటా ఇవ్వకుండా ప్రపంచ బ్యాంకు దగ్గర అమరావతిని అభివృద్ధి చేయటం కోసం 15 వేల కోట్లు అప్పిస్తామని చెప్పటం కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించారు. ఈ బడ్జెట్లో రాష్ట్ర ప్రభుత్వానికి రావలసిన ఆర్థిక వనరుల్ని ఇవ్వకుండా రాష్ట్రంలో ప్రధానమైనటువంటి విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ, విశాఖ రైల్వే జోన్ ఇంకా అనేక పరిశ్రమలకు పోలవరం నిర్వాసితులకి చెల్లించవలసిన బకాయిల గురించి ఒక్క హామీ కూడా ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వ యొక్క వైఖరిని ఆల్ ఇండియా కిసాన్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు తోట ఆంజనేయులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైఎస్ఆర్సిపి నాయకుడు జగన్మోహన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వ యొక్క విధానాలపై ప్రశ్నించకుండా మనకు రావాల్సిన న్యాయబద్ధమైన వాటాలను రాబట్టటంలో పూర్తిగా వైఫల్యం చెందారని వారిని ప్రశ్నించడానికి కూడా సాహసం చేయలేనటువంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలు యొక్క పాత్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. తెలుగుదేశం, వైఎస్ఆర్ పార్టీ, జనసేన అవకాశవాద రాజకీయాలకు పరాకాష్టగా ఈ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం తీవ్రమైన అన్యాయం జరిగిందని భవిష్యత్తులో రైతు సంఘం, కార్మిక సంఘాలు, ప్రజాసంఘాలు కలుపుకొని ఉద్యమాల కొనసాగిస్తామని తెలియజేశారు. అనంతరం శివయ్య స్తూపం సెంటర్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పత్రాలను తగలబెట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు ఎస్ కె ఫిరోజ్, ప్రసాద్ భాస్కర్, బుజ్జి, మాబు, రైతు సంఘం నాయకులు కె వెంకటేశ్వర్లు, చిన్న కిష్టయ్య, అందుగులపాటి వెంకటేశ్వర్లు, ఉప్పలపాటి సుబ్బారావు, ప్రజా సంఘాల నాయకులు పిడుగు విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఈవో- 1ల బదిలీలు చేపట్టాలి

ఎంఈవో-1సంఘం ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం



పార్వతీపురం, జులై 28(నిజం చెపుతాం): మండల విద్యా శాఖాధి కారులు -1 లకు జీరో సర్వీస్ తో బదిలీలు చేపట్టాలని ఎంఈవో-1అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం ఆదివారం ఒక ప్రకటన లో కోరారు. ఎంఈవో-1లకు చాలా కాలంగా దాదాపు ఏడేళ్లుగా బదిలీలు జరగలేదన్నారు. 2017 నుండి పని చేస్తున్న స్థానాల్లోనే చాలామంది ఎంఈవో లు పని చేస్తున్నారని, కావున బదిలీల కోసం ఎదురు చూస్తున్న పరిస్థితి ఉందన్నారు. అదేవిధంగా మండలం లో దాదాపు రెండు వందల మంది టీచర్లకు డ్రాయింగ్ ఆఫీసర్ గా ఉన్న ఎంఈవో 1 లకు తమ జీతభత్యాలు చేసుకునే సెల్ఫ్ డ్రాయింగ్ అధికారం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. కావున ఎంఈవో 1లకు సెల్ఫ్ డ్రాయింగ్ పవర్స్ కల్పించాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఇటీవల విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ ని స్వయంగా కలిసి వినతిపత్రం అందచేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం తెలిపారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# తెలంగాణ రైతులకు మాట ఇస్తున్న జులై 31 దాటక ముందుకే 1.లక్ష50,000 రుణమాఫీ రుణమాఫీ చేసి తీరుతాం

**- కల్వకుర్తి పట్టణంలో వంద పడకల ఆసుపత్రి మంజూరు చేస్తాం.**
**- ముచర్ల దగ్గర 50 ఎకరాలలో 100 కోట్లతో స్కిల్ యూనివర్సిటీ మంజూరు.**
**- రాష్ట్రంలోని 1. లక్ష రూపాయలు రుణమాఫీ కాంగ్రెస్ పార్టీ చేసింది.**





కల్వకుర్తి పట్టణం జులై 28 ప్రతినిధి సిద్దిక్ (నిజం చెపుతాం ):- కల్వకుర్తి పట్టణం పరిధిలోని బి.ఎస్. ఎన్.ఎల్ గ్రౌండ్లో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి బహిరంగ సభ అధ్యక్షతన భారీ ఎత్తున ప్రజలు తరలి వచ్చారు. ఈ సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గం లోని స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ, కల్వకుర్తి పట్టణంలోని 100 పడకల ఆసుపత్రి, ఆమంగల్ పట్టణ కేంద్రంలోని జూనియర్ డిగ్రీ కళాశాలల భవనాలు, ఇంజనీరింగ్ కాలేజీ, పాలిటెక్నిక్ కాలేజ్, ప్రభుత్వ మెడికల్ కళాశాల, నియోజకవర్గంలోని గ్రామాల నుండి మండల కేంద్రాల వరకు డబల్ లైన్ రోడ్లు, మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రం వరకు 4 లైన్ ల రోడ్లు, మాడుగుల మండలంలోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీల పనులు, తాండ్ర హై స్కూల్ కు నిధులు, తుక్కుగూడ నుంచి కల్వకుర్తి పట్టణం వరకు 6 లైన్ నేషనల్ హైవే రోడ్డు,అనేక అంశాలు ప్రజల సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు ప్రస్తావించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి లో సుదిని జైపాల్ రెడ్డి 5 వ వర్ధంతి సందర్భంగా కల్వకుర్తి కి రావడం జరిగింది. నేను జడ్పిటిసిగా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా ఇప్పుడు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎదిగిన కల్వకుర్తి ప్రాంత బిడ్డనే, జయపాల్ రెడ్డి కల్వకుర్తికి నాలుగు సార్లు ఎమ్మెల్యే,ఐదు సార్లు ఎంపీగా అమూల్యమైన సేవలందించారు. దేశ రాజకీయాల్లో శాసించిన కల్వకుర్తి రాజకీయ నాయకులు.నమ్మిన సిద్ధాంతం కోసం పార్టీలకు అతీతంగా ప్రజల కోసం పనిచేశారు. కల్వకుర్తి నియోజకవర్గంలో తండాల నుంచి సర్పంచుల స్థాయి వరకు ప్రతి ప్రజానీతి రాజకీయ విశ్లేషకులు. 2014లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకపోవడానికి సీఎం అభ్యర్థిని ప్రకటించకపోవడం. 2014లో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో కల్వకుర్తి నుంచి జైపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి ఉంటే సీఎం అభ్యర్థిగా ఉండేవారు తప్పకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడేది. ఏందిరా యూనియన్ మంత్రిగా ఉన్నప్పుడు జయపాల్ రెడ్డి సూచన మేరకే తెలంగాణ రాష్ట్ర ఏర్పడింది. ఒకసారి కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే మాటలు ఎక్కడి వరకైనా వెళ్తుంది. కల్వకుర్తి లో 100 పడకల ఆస్పత్రి మంజూరు చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుంది. ఈ ప్రాంతంలో చైతన్యం ఉన్నది నిరుద్యోగుల సమస్య ఉన్నది. అమనగల్ జూనియర్ కాలేజ్ డిగ్రీ కాలేజ్ భవనాలు పూర్తిచేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీది. మాడ్గుల మండల కేంద్రంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పూర్తి చేస్తాం. రోడ్ల కొరకు 180 కోట్లు. కల్వకుర్తి నియోజకవర్గం లోని ప్రతి గ్రామం నుండి మండల కేంద్రం వరకు రోడ్లు వేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీది. కల్వకుర్తి నుండి హైదరాబాద్ వరకు విపరీతమైన రద్దీ పెరిగింది. కల్వకుర్తి నుంచి హైదరాబాద్ 4 లైన్ల రోడ్లు మంజూరు చేస్తాం.తాండ్ర హై స్కూల్ కు 5.కోట్ల రూపాయలు మంజూరు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కోరిక కల్వకుర్తి నియోజకవర్గం లో ప్రభుత్వ భూములు తక్కువ ఉండటం వల్ల ముచర్ల ప్రాంతంలో స్కిల్ యూనివర్సిటీ ని 50 ఎకరాలలో 100కోట్లతో ఆగస్టు మొదటి వారంలో ప్రారంభించబోతున్నాం. మాడుగుల మండలానికి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం. ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం. 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు, మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రంలోని 1. లక్ష రూపాయలు రుణమాఫీ కాంగ్రెస్ పార్టీ చేసింది. కల్వకుర్తి సభ వేదికగా తెలంగాణ రైతులకు మాట ఇస్తున్న జులై 31 దాటక ముందుకే 1.లక్ష50 000 రుణమాఫీ రుణమాఫీ చేసి తీరుతాం. రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి,పంచాయతీ, మునిసిపాలిటీ ఎన్నికలలో కూడా బిఆర్ఎస్ సీటు వచ్చే అవకాశం లేవు. రాష్ట్రంలో ప్రజలకు కష్టాలు రాలేదు ప్రజలు చి కొట్టిన కెసిఆర్ కేటీఆర్ లకు బుద్ధి రాలేదు. జైపాల్ రెడ్డి విగ్రహ ఆవిష్కరణ చేయడం నా అదృష్టం. అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ ముగిింది.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలు కార్యకర్తలు, నాయకులు ,ప్రజా ప్రతినిధులు , సభకు విగ్రహ ఆవిష్కరణకు పెద్ద ఎత్తున తరలివచ్చిన జనాలకు రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలు విగ్రహ ఆవిష్కరణకు కొత్ర గేటు వద్ద జాగ్రత్తగా రావాలని రేవంత్ రెడ్డి సూచించారు. అనంతరం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని కొట్రా చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన మాజీ కేంద్ర మంత్రి సుదిని జయపాల్ రెడ్డి క్యాంసా విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, డిస్టిక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, ఏఐసీసీ కార్యదర్శి సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్ల వంశీచందర్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ కల్వకుర్తి ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, షాద్నగర్ ఎమ్మెల్యే శంకరయ్య, మహబూబ్నగర్ ఎమ్మెల్యే ఎన్.ఎం శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆశాదీప్ రెడ్డి, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, సంజు యాదవ్, ఎన్నం భూపతిరెడ్డి, సర్పంచులు,ఎంపిటీసీలు, జడ్పిటిసిలు,ఎంపీపీలో, పార్టీ మండల అధ్యక్షులు, కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే సర్పంచ్ రేసులో యువనాయకుడు : శ్రీకాంత్

**- గ్రామాభివృద్ధి కొరకు ఎల్లపుడు ముందంజలో ఉంటా**



( నిజం న్యూస్ జూలై 28 జుక్కల్ )కామారెడ్డి జిల్లా : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత రెండు రోజుల క్రితం త్వరలో నే సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తాం అని తెలపడంతో ఆయా గ్రామాలలో జోరుగా యువకుల్లో సందడి మొదలైంది.రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో యువత ముందడుగుల్లో రావటానికి సిద్ధమైంది.ఇది ఇలా ఉండగా మల్లపూర్ గ్రామంలో గ్రామాభివృద్ధి కొరకు ప్రజా సమస్యల కొరకు ముందు గానే ప్రజల సేవలు చేస్తున్న శ్రీకాంత్ రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో ముందంజలో ఉంటాని ఏ క్షణం అయిన గ్రామ ప్రజలకు సమస్య వస్తే నేను ముందుంటానని గ్రామ ప్రజలందరూ నేను చేసే గ్రామభివృధి కొరకు పనులకు ప్రజలందరూ సహకరించాలని విన్నవించుకున్నారు.

## ఎవరైనా గంజాయి సాగు చేసిన అమ్మిన. పేకాటా ఆడిన ఆట కోసం స్థావరం ఇచ్చిన జైలు




సిర్గాపూర్ వలయాది కారి వెంకట్ రెడ్డి సంగారెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి తుక్కారెడ్డి జులై 28( నిజం చెపుతాం )నారాయణ ఖేడ్ నియోజకవర్గం ఇప్పుడున్న పరిస్థులలో గ్రామాలలో గిరిజన తండాలలో గంజాయి సాగుచేసిన అమ్మిన. మధ్యవర్తిత్వమ్ చేసిన.వారు జైలు పాలు అవుతారని వారి కుటుంబం విదిన పడుతుందని సిర్గాపూర్ ఏస్ ఐ వెంకట్ రెడ్డి హెచ్చరించారు.. మరియు గ్రామాలలో పేకాట జూదం. బెట్టింగ్. వంటివి చట్ట నేరం అలాగే హోటల్లు పొలంలో గుడిసెలు వంటి వాటిలో పేకాటా ఆడితే ఆడిన వారితో పాటు యజమాని పైన కూడా కేసులు నమోదు చేస్తామని అన్నారు.. మరియు వాహన దారులు కచ్చితంగా తమ వాహనాలకు సంబంధించిన పత్రాలు. డ్రైవింగ్ లేసెన్స్ కలిగి ఉండాలనీ.హెల్మెట్ ధరించాలి. రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలి.లైషన్స్ లేనివారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాధని.. బడి వయసు పిల్లలను పనిలో పెట్టుకుంటే బాల కార్మికచట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామని అన్నారు. కావున మండల ప్రజలు పోలీసు వారితో సహకరించి శాంతి భద్రతలకు విగాతం కలుగ కుండా చూడాలని అందరూ బాగుండాలి అందులో మనము ఉండాలని ఏస్ ఐ వెంకట్ రెడ్డి కోరారు

## ఇదీ ఒక రహదారి చినుకు పడితే చిత్తడే అదుపు తప్పితే అంతే



సంగారెడ్డి నారాయణ ఖేడ్ జులై 28(నిజం చెపుతాం )నారాయణ ఖేడ్ నియోజకవర్గం లోని సిర్గాపూర్ మండల కేంద్రం లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు. పోలిస్టేషన్. వసతి గృహాలు. వారంతపు సంత. అనునిత్యం 30 గ్రామలు గిరిజన తండాల నుండి తమ పనుల కోసం సిర్గాపూర్ కు రావడం తో పాటు నియోజకవర్గం నారాయణ ఖేడ్ కు వెళ్లకతప్పదు.. అన్ని బాగున్నా అల్లుడి నోట్లో శని ఉన్నట్లు మండల కేంద్రం సిర్గాపూర్ ప్రధాన రహదారి కుడి ఎడమ అంటే వచ్చే ముందు పోయే ముందు చిత్తడిగా మారి నరకం చూపుతుందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పుడు కురుస్తున్న వర్షానికి గుంతలు ఏర్పడి ద్విచక్ర వాహన దారులు ప్రమాధాల బారిన పడ్డారు. ఇప్పటికైనా సంబందిత పాలకులు. అధికారులు స్పందించి రోడ్డు బాగు చేయాలనీ మండల ప్రజలు కోరుతున్నారు

## బహిరంగ సభకు బయలు దేరే కార్యక్రమం




కల్వకుర్తి తలకొండపల్లి మండలం జులై 28 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం పరిధిలోని వెల్జాల్ గ్రామం నుండి దివంగత కేంద్ర మంత్రి ఉత్తమ పార్లమెంట్ అవార్డు గ్రహీత సూదిని జైపాల్ రెడ్డి క్యాంశ విగ్రహ ఆవిష్కరణ, బహిరంగ సభకు బయలు దేరే కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించిన మాజీ ఎంపిటిసి అంబాజీ,మాజీ ఉప సర్పంచ్ అజీజ్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఏ. కల్పన పి. మంగమ్మ, సీసీ లక్ష్మయ్య, కాంగ్రెస్ నాయకులు మల్లెకిడి బన్సీలాల్, టి కృష్ణయ్య గౌడ్, ఏ.రవీందర్ గౌడ్, చింతకాయల లక్ష్మణ్, కల్వకోలు శ్రీశైలం, బి శివ, బచ్చలకూర శీను, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని సన్మానించిన అభి స్పోర్ట్స్ క్రికెట్ క్రీడాకారులు



వనపర్తి బ్యూరో 28 జూలై ( నిజం న్యూస్ ) : ఆదివారం వనపర్తి జిల్లాకు చెందిన అభి స్పోర్ట్స్ క్రికెట్ కోచ్ శ్రీరాం బాబు శిక్షణ పొందుతున్న క్రికెట్ క్రీడాకారులతో కలిసి రావుల గిరిధర్ ఎస్పీని శాలువాతో సన్మానించడం జరిగింది. జిల్లా ఎస్పీతో క్రికెట్ క్రీడాకారులు కలిసి క్రికెట్ ఆడడం చాలా సంతోషంగా ఉందని చిన్నారులు ఆనందం వ్యక్తం చేశారు.

## సాహిత్యం సమాజహితాన్ని కోరుకుంటుంది

**- సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ వ్యవసాయ శాఖ మంత్రి.**




వనపర్తి బ్యూరో 28 జూలై ( నిజం న్యూస్) : సాహిత్యం సమాజ హితాన్ని సామాజిక ప్రయోజనాన్ని కోరుతుందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో ఆదివారం వనపర్తి పట్టణం లోని యాదవ సంఘ భవనంలో ప్రముఖ కవి రచయిత నాగవరం బాల్ రాం రచించిన రిఫ్లెక్షన్స్ పుస్తకావిష్కరణ జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పుస్తకావిష్కరణ చేసి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాహిత్యం ఒక దేశ సంస్కృతిని ప్రతిబింబింపజేయడమే గాక మానసిక వికాసం, పరిణితిని కలిగిస్తుందని వివరించారు. నాగవరం బాల్ రాం గత యాభై ఏళ్లు తమ సాహిత్య జీవితంలో మనిషికి సమాజానికి సంబంధించిన అనేక అంశాలను వివిధ కోణాలలో విశ్లేషించి కవితలు రాశారని అన్నారు.సమాజంలో వివాదాలు, వివక్షలు లేకుండా ప్రశాంతంగా ఉండేలా మనిషి ఎదగాలనేది ఆయన ఆకాంక్షగ నిరంజన్ రెడ్డి తెలిపారు.మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ వ్యక్తిగత జీవితంలోనూ సాహిత్య జీవితంలోనూ నాగవరం బాల్ రాం అజాత శత్రువుగా ముందుకు సాగుతున్నారని కొనియాడారు.రిఫ్లెక్షన్స్ కవితలు నేటి తరం చదవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అందుకుకు ఆ పుస్తకాలు జిల్లాలోని ప్రతి పాఠశాలకు అందజేసెలా తాను ఆర్థిక సాయం అందజేస్తానని అన్నారు. నిర్వాహకులు కవి, రచయిత బాల్ రాం ను శాలువా పూలమాల జ్ఞాపికలతో సన్మానించారు.అతిథులుగా సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు లక్ష్మయ్య ప్రముఖ వైద్యులు డా భూపెష్ కుమార్,సుజాతమ్మ కిరణ్ కుమార్,సత్తార్,చిన్న రాములు, కౌన్సిలర్స్ వాకిటి శ్రీధర్, మీడియా కన్వీనర్ నందిమల్ల. అశోక్ నాగన్న,గులాం ఖాదర్ సాహితీ వేత్తలు కోట్ల వెంకటేశ్వర రెడ్డి వనపట్ల సుబ్బయ్య, డా.వీరయ్య బైరోజు చంద్ర శేఖర్,నారాయణ రెడ్డి, బండారు శ్రీనివాసులు,వహీద్ ఖాన్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## 112వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి నాయకులు

**- బచ్చు రాము పట్టణ బిజెపి అధ్యక్షులు**



వనపర్తి బ్యూరో 28 జూలై ( నిజం న్యూస్ ) : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 112 వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని 12 వ వార్డు రాజనగరం లోనీ బిజెపి నాయకులు రవి ఇంటి లో కార్యక్రమాన్ని వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వనపర్తి బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చురాము అధ్యక్షత వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాట్లాడుతూ ప్రపంచంలో 75% శాతం పెద్ద పులులు మన దేశంలో ఉన్నాయని, చేనేత వస్త్రాలు ప్రతి ఒక్కరు ధరించాలని మరియు గ్రీన్ ఎనర్జీ గురించి ఆయన మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి , 28 వ వార్డు కౌన్సిలర్ %ూ%. మంజుల గోపాల్ యాదవ్ ,పట్టణ ప్రధాన కార్యదర్శి మామిళ్ళపల్లి రాయన్న సాగర్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి జ్ఞానేశ్వర్, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ విజయ్ కుమార్, నవీన్ చారి మరియు 12 వార్డు బిజెపి నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నిజమైన లబ్ధిదారులకు ఇవ్వకుండా బిఆర్ఎస్ నాయకులకు ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం జూలై 28 (నిజం చెపుతాం న్యూస్)బాన్సువాడ నియోజకవర్గం లోని కోటగిరి మండలంలోని ఎత్తోండ క్యాంపులో గత బిఆర్ఎస్ ప్రభుత్వం లోని నాయకులు నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకుండా వారి కార్యకర్తలకు డబ్బులు ఇచ్చిన వాళ్లకు ఇండ్లు ఇవ్వడం వల్ల అసలైన నిరుపేదలు లబ్ధిదారులు ఇల్లు లేక వర్షానికి తడుస్తూ ఉన్న పరిస్థితిని బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి వారి ఇండ్లను పరిశీలించి వారికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బసవరాజ్ పటేల్ ప్రతాప్ సింగ్ రాథోడ్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## విద్యార్థులను పరామర్శించిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్



మెట్ పల్లి జులై 28 (నిజం చెపుతా%శీ%) న్యూస్ జగిత్యాల జిల్లా మెట్ పల్లి మూడు రోజుల క్రితం పెద్దపూర్ గురుకుల పాఠశాలలో అస్వస్థతకు గురై హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఫకీర్ కొండాపూర్ గ్రామనికి చెందిన ఆడేపు గణేష్ మరియు మెట్ పల్లి పట్టణానికి చెందిన రాపర్తి హర్షవర్ధన్ అనే విద్యార్థులను పరామర్శించిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ డాక్టర్స్ తో మాట్లాడి విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించలని కోరారు.. అసెంబ్లీ సమావేశాలు ఉండటం వలన నియోజకవర్గంలో లేనని అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే పాఠశాలను సందర్శించి భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తానని తెలిపారు..

## రైతు రుణమాఫీ అయిన అసైన్డ్ భూములకు రుణాలు ఇవ్వాలి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 28, (నిజం చెబుతాం):-నిజామాబాద్ జిల్లా మోపాల మండలం ఖానాకుర్టు గ్రామం లోని దొడ్డి కొమురయ్య హాలులో ఆదివారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షులు కంజర భూమన్న మాట్లాడుతూ రైతు రుణమాఫీ అయిన అసైన్డ్ భూముల రైతులకు వెంటనే రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాజిరెడ్డి, గంగారం, సాయిలు, చిన్నారెడ్డి, ఏ. గంగారం పాల్గొన్నారు.

## గ్రామదేవలకు జలాభిషేకం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 28, (నిజం చెబుతాం):- ఆర్మూర్ మండలం కేంద్రంలోని ఆదివారం గోవింద్ పేట్ గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామదేవతలకు గంగాజలంతో అభిషేకం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళల మంగళ హారతులతో గ్రామస్తులు ఊరేగింపుగా గ్రామదేవతల వద్దకు వెళ్లి ప్రతి సంవత్సరం వస్తున్న ఆనవాయితీని ప్రకారంతాము కూడా పాటిస్తున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని గ్రామ ప్రజలు ఆరోగ్యంగా బాగుండాలని అమ్మవారిని వేడుకున్నామన్నారు.

## సర్వీస్ రోడ్ల నిర్మాణాన్ని చేపట్టాలని ఖని లో సిపిఐ నిరసన



రామగుండం జూలై 28, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: గోదావరిఖని పట్టణంలోని,సర్వీస్ రోడ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టకపోతే హెచ్ కె ఆర్ టోల్ గేట్ వద్ద ఆందోళనలు ఉధృతం చేస్తాం.సిపిఐ నగర కార్యదర్శి కే కనకరాజ్ అన్నారు.గోదావరిఖని లోని ప్రధాన రహదారి అయిన నాలుగు లైండ్ల రాజీవ్ రహదారికి ఇరువైపులా సర్వీస్ రోడ్ల నిర్మాణాన్ని సరిగా చేపట్టకపోవడం వలన నిత్యం అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, సిపిఐ నగర కార్యదర్శి అన్నారు. ఆదివారం స్థానిక బస్టాండు సమీపంలోని సర్వీసు రోడ్డు వద్ద సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో.. నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సభ్యులు కామ్రేడ్ గోసిక మోహన్, జిల్లా మాజీ కార్యదర్శి కామ్రేడ్ గౌతమ్ గోవర్ధన్ లతో కలిసి, మాట్లాడుతూ.. సర్వీస్ రోడ్ల నిర్మాణంలో అధికారులు నిర్లక్ష్యం వహించిన మూలంగా వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురై మరణిస్తున్నారని ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న హెచ్ కె ఆర్ కంపెనీ ఇప్పటికైనా సర్వీసు రోడ్లను వెంటనే పూర్తిచేయాలని వారు డిమాండ్ చేశారు. 2014లో రాజీవ్ రాజీవ్ రహదారి నిర్మాణపు పనులు పూర్తి చేసి దాదాపు పది సంవత్సరాలు కావస్తున్న సర్వీస్ రోడ్లను పట్టించుకోవడంలేదని వారు విమర్శించారు. గోదావరి బ్రిడ్జి నుండి రామగుండం తహసిల్దార్ కార్యాలయం వరకు సర్వీస్ రోడ్లు అక్కడక్కడ చేపట్టి వదిలివేశారని వారన్నారు. స్థానిక బస్టాండ్ ఏరియాలో సర్వీసు రోడ్డు గుంతల మయంగా.. మారి వర్షపు నీటితో నిండి వాహనదారులు అట్టి గుంతల్లో పడిపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాజీవ్ రహదారిపై సర్వీస్ రోడ్ల నిర్మాణం పూర్తి చేయకుండానే హెచ్ కె ఆర్ సంస్థ బసంత్ నగర్ సమీపంలో టోల్ గేట్ ను ఏర్పాటు చేసి కోట్లాది రూపాయలు వసూలు చేస్తున్నారని సర్వీసు రోడ్ల నిర్మాణం వెంటనే చేపట్టకపోతే భవిష్యత్తులో టోల్ గేట్ ముందు భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. సర్వీస్ రోడ్ల నిర్మాణంలో సంబంధిత అధికారులు వెంటనే చొరవ చూపాలని లేని పక్షంలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ ప్రజా సంఘాల నాయకులు కామ్రేడ్ తాళ్లపల్లి మల్లయ్య, మాటేటి శంకర్, తోడుపునూరి రమేష్ కుమార్, మార్కపురి సూర్య, రేణిగుంట్ల ప్రీతం, బి కనకయ్య, పడాల కనకరాజు,ఆసాల నవీన్, శివ, జయపాల్ రెడ్డి ,జగన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పడకేసిన పల్లె జనం పట్టించుకోని ప్రభుత్వ దావఖానాలు

**- తెలంగాణ రాష్ట్ర మాల మహా నాడు ప్రచార కార్యదర్శి పళ్ళికొండ యాదగిరి**



మంగపేట,జులై, 28(నిజం న్యూస్) తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు ప్రచార కార్యదర్శి ప్రభుత్వ దావఖానల పరిస్థితి , ప్రభుత్వ అధికారుల తీరు పై మండి పడ్డారు. ఈ సందర్భంగా పళ్ళికొండ యాదగిరి మాట్లాడుతూ మంగపేట మండలం లోని రాజుపేట పరిధి లో సుమారు 15 గ్రామాల ప్రజలు ప్రతి ఇంటిలో ఇద్దరు చొప్పున విష జ్వరాల బారిన పడుతున్నారు, దీనికి గల కారణం పంచాయతీ పరిధిలో సరి అయిన దోమలు నివారణ చర్యలు లేకపోవటం ఒక కారణం అయితే జ్వరాలు వచ్చాక రాజుపేట పరిధిలోని దోమెడ, చింతకుంట, తక్కెల్లగూడెము, గుత్తి కోయగుంపు, లక్ష్మి నర్సాపురం, కన్నాయిగూడెం, వాగు ఒడ్డు గూడెం, నడిమి గూడెం, పెరకలకుంట, కత్తిగూడెం, దేవ నగరం, బ్రాహ్మణ పల్లి, రాజుపేట, రమన్నక్కపేట, వాడగూడెం, పాలయి గూడెం, చుంచుపల్లి, ఆఖినేపల్లి మల్లారం ఇవే కాక కొన్ని గుత్తికొయ గుంపులు తదితర గ్రామాల ప్రజలు కొన్ని గ్రామాల ప్రజలు బ్రాహ్మణ పల్లి లోని ప్రభుత్వం దవాఖానా కు వెళ్తారు ప్రభుత్వ దావఖానా కోట్ల రూపాయలు వెచ్చించి కట్టించారు కానీ అక్కడ ఎటువంటి వసతులు ఉండవు, పరీక్షలు ఉండవు సమయానికి డాక్టర్స్ అందుబాటులో ఉండరని ఇక్కడ కు వస్తే చుంచుపల్లి పొమ్మని అంటారు, అక్కడ కు పోతే మంగపేట వెళ్ళండి ఇక్కడ సరియైన పరికరాలు, పరీక్షలు లేవు అంటున్నారు, మంగపేట పోతే ఏటూరునాగారం లోని ప్రభుత్వ దావఖానాకు వెళ్ళండి అని పంపిస్తున్నారు ఇదేమి చోద్యం ప్రజలు విష జ్వరాలు డెంగీ, మలేరియా, వైరల్ చికున్ గున్య లాంటి రోగాలు వచ్చి హాస్పిటల్ కు వస్తే పట్టించుకొనే నాథుడే లేడు, పరీక్షలు లేవు, సామాజిక మధ్యమాల్లో ఊక దంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారు, ఎక్కడ డెంగి లేదు, మలేరియా లేదు, చీకున్గున్య కేసులు లేవు, అంటూ అధికారులు జిల్లా కేంద్రం లో ఉండి ప్రకటన లు ఇస్తూ ఉంటారు, పల్లెలోని డాక్టర్స్ వరంగల్, హన్మకొండ తదితర సిటీల్లో ఉంటూ సమయానికి రారు, వచ్చిన 3గంటలకే మాయం అవుతారు అదేమిటి అంటే మీటింగ్స్ అంటారు, ప్రజలను ఒక్కసారి గ్రామాల్లోకి వెళ్లి పలకరించే నాథుడే లేకపోయే, ఆంహాం అంటే ఆశాల, అంగన్వాడీ ల సర్వే లు తప్ప అధికారులు మీరు చేసింది ఏమిటి, ప్రజల ఆరోగ్యం మీకు అవసరం లేదా, ప్రతి ఒక్క దవాఖాన లో అన్ని పరీక్షలు చేయండి, మందులు ఇవ్వండి మీరు, మీ నిర్లక్ష్యం వలన ప్రజలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నరు, ప్రైవేట్ దవాఖాన లకు లక్షలు తగలేస్తున్నారు, మీరు ప్రజలతో మమేకం అవ్వాలి, స్థానికంగా నివాసం ఉండి 24 గంటలు ప్రజల సేవ చేయండి అంటూ తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు ప్రచార కార్యదర్శి పడకేసిన పల్లె జనం, పట్టించుకోని ప్రభుత్వ దవాఖానలు, అధికారులు ఈ పరిస్థితి మరెదెన్నడు, ప్రభుత్వ అధికారులు నిద్ర లెవ్వండి, దవాఖాన ల్లో పరీక్షలు చేయండి, మందులు ఇవ్వండి స్థానికంగా నివాసం ఉంటూ ప్రజల కు 24గంటలు అందుబాటులో ఉండండి అప్పుడు ప్రజల మనసులో మీరు దేవుడు అవుతాడు అంటూ తెలియజేశారు.

## ఎమ్మెల్యే కోరం కనకయ్య చే సభ్యత్వ పంపిణీ




గార్ల, జులై 28, నిజం న్యూస్:- గార్ల మండలంలోని పుల్లూరు గ్రామపంచాయతీ గిరిజన మత్స్యశాఖ సొసైటీ సంఘం నూతనంగా ఎన్నికైన వారికి సభ్యత్వ కార్డులు ఐడి కార్డుల పంపిణీ కార్యక్రమానికి స్థానిక ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగినది. అదేవిధంగా పుల్లూరు గ్రామంలో ఇటీవల మరణించిన గుండ్లపల్లి ఎల్లయ్య కుటుంబానికి కింటా బియ్యం 100 దిశ దశ కర్మలకు సహాయార్థం చేకూర్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనియాకుల రామారావు మండల గ్రామ కాంగ్రెస్ నాయకులు, భూక్య నాగేశ్వరరావు కీసర మోహన్ రెడ్డి భాను సురేష్ బానోతు రవి కాంట్రాక్టర్ మత్స్య శాఖ అధ్యక్షులు కిషన్ లింగాల నాగేష్ నెల్లూరు శ్రీను జాటోత్ రమేష్ జగదీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాకు మేమే సాటి అని నిరూపిస్తున్న మానుకోట జిల్లా పోలీసులు

**- జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన తదుపరి తన మార్క్ చూపిస్తున్న సుధీర్ రామ్నాథ్ కేకన్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధులు, జులై 28,( నిజ%శీ% న్యూస్)ఉద్యోగ ధర్మాన్ని పాటిస్తూ సామాజిక రుగ్మతలను రూపు మాపడమే కాదు.మానవీయ కోణాన్ని ఆవిష్కరించడంలో మాకు మేమే సాటి అని నిరూపిస్తున్నారు మానుకోట జిల్లా పోలీస్ లు.జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సుధీర్ రాంనాథ్ కేకన్ తన మార్కు చూపిస్తూ జిల్లాలో గుడుంబా,నల్ల బెల్లం,గంజాయి సాగు రవాణాపై ఉక్కుపాదం మోపుతూ అక్రమార్కుల గుండెల్లో వణుకు పుట్టిస్తున్నారు.జిల్లా లో వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్ ప్రమాదాల బారిన పడి అమాయక కుటుంబాలు రోడ్డున పడటం తో చలించిన ఎస్పీ రోడ్ల మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నారు.దీన స్థితి లో వున్నా రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలకు నిత్యావసర వస్తువులు, ఇతర సామాగ్రి, అటవీ ప్రాంత యువకులు కి వాలీ బాల్, క్రికెట్ కిట్స్ అందివ్వడం లాంటి సామజిక కార్యక్రమాలు చేస్తు కమ్యూనిటీ పోలీసింగ్ చేస్తూ తద్వారా ప్రజలకు మరింత చేరువవుతూ మానవీయతను చాటుకుంటున్నారు,అసాంఘిక కార్యకలపాల పై దృష్టిని కేంద్రీకరించే పోలీస్ బాస్ కు నర్సింహుల పేట మండలం పెద్ద నాగారం గ్రామానికి చెందిన అంధత్వం గల వ్యక్తి దీనస్థితి నీ గురించి స్థానిక ఎస్ ఐ గంద్రతి సతీష్ ద్వారా విషయాన్ని తెలుసుకున్నారు.ఎస్పీ ఆదేశాలతో తన సిబ్బందితో కలిసి పెద్ద నాగారం గ్రామానికి చేరుకుని వ్యక్తి దీనస్థితి నీ చూసి చలించిన ఎస్ ఐ తక్షణ సహాయంగా కొన్ని నిత్యావసర వస్తువులను అందించడం తో పాటు బాధితుడికి ఉండటానికి ఇల్లు లేని విషయాన్ని ఎస్పీ దృష్టికి ఎస్ ఐతీసుకెళ్లారు.స్పందించిన ఎస్పీ ఇంటి నీ నిర్మించి ఇచ్చే ప్రయత్నానికి శ్రీకారం చుట్టారు..తన వంతుగా సహాయం చేయడం తోపాటు.. నర్సింహుల పేట స్టేషన్ సిబ్బంది,కొంత మంది దాతలను ముందుకొచ్చేల చేశారు.ఎస్పీ సహాయ సహకారాలతో పాటు,దాతల సహకారంతో ఇంటి నిర్మానాన్ని పూర్తి చేసారు.స్వయంగా పెద్ద నాగారం గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబ సభ్యులు చేస్తున్న గృహ ప్రవేశానికి హాజరయ్యి తమ సహకారం ఆ కుటుంబానికి ఏళ్ల వేళలా ఉంటుందని భరోసా కల్పించారు.మానవీయ కోణంలో స్పందించి సహాయం అందించడంలో తోడ్పాటు ఇచ్చిన జిల్లా ఎస్పీకి బాధిత కుటుంబం,తోపాటు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## నలంద డిగ్రీ కాలేజీలో ప్రపంచ కార్డియోపల్మోనరీ రిససిటేషన్ దినోత్సవము

**- ముఖ్య అతిథిగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతి భాయి.**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 28,( నిజం న్యూస్)మహబూబాబాద్ పట్టణంలోని నలంద డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన ప్రపంచ సి ఆర్ పి దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సమావేశానికి కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ డోలి సత్యనారాయణ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిదీగా హాజరైన జిల్లా వైద్య, ఆరోగ్య' శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి మాట్లాడుతూ, సడెన్ కార్డియాక్ అరెస్ట్ అనేది గుండె లయ అప్రక్రమంగా మారడం కారణంగా గుండె పనులు ఆకస్మికంగా కోల్పోవడం వల్ల శ్వాస ఆగిపోతుందని అటువంటి వ్యక్తి స్పృహ కోల్పోతాడని, తక్షణ నిర్వహణ లేనట్లయితే ఆకస్మిక గుండె పోటు వ్యక్తి మరణానికి దారి తీస్తుందని పేరుకొన్నారుఆకస్మిక కార్డియాక్ అరెస్ట్ కోసం అత్యవసర నిర్వహణలో కార్డియోపల్మోనరీ రిససిటేషన్ ఆటోమేటెడ్ ఎక్సట్నల్ డీఫిబ్రిలేటర్ ఉంటాయి. వేగంగా సరైన వైద్య సంరక్షణ అందించడం వల్ల బ్రతికే అవకాశం సాధ్యమవుతుందని తెలుపుతూ, కార్డియోపల్మోనరీ రిససిటేషన్ ఛాతీ దగ్గర నొక్కడం రెస్క్యూ శ్వాసలు ఒకదాని తరువాత ఒకటి ఇవ్వాలని, ఇవి అత్యవసర వైద్య సేవలు అందే వరకు శరీరమంతా ఆక్సిజన్తో కూడిన రక్తాన్ని ప్రసరింపజేయడంలో సహాయపడుతుందని పేరుకొన్నారు. కార్డియోపల్మోనరీ రిససిటేషన్ ఆటోమేటెడ్ ఎక్సట్నల్ డీఫిబ్రిలేటర్ తక్షణమే నిర్వహించబడితే సడెన్ కార్డియాక్ అరెస్ట్ నుండి బ్రతికే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని వాస్తవానికి, కార్డియోపల్మోనరీ రిససిటేషన్ , సిపిఆర్ డిఫిబ్రిలేషన్ త్వరగా ప్రారంభించడం వల్ల 50% వరకు బ్రతికే అవకాశం రేటును మెరుగుపరుస్తుందని అధ్యయనాలుసూచిస్తున్నాయనితెలిపారు.ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వర్ రావు కార్డియోపల్మోనరీ రిససిటేషన్ (సి పి ఆర్), ఛాతి ని నొక్కడం ద్వారా గుండె నుండి శరీర బాగాలకు రక్తప్రసరణ అందించడం మొదటిదశ అని, ఎయిర్వే -రెండవ దశ హెడ్-టిల్ట్-చిన్-లిఫ్ట్ నైపుణ్యం ద్వారావాయుమార్గాన్నితెరవడం.శ్వాస - అవసరమైతే కృత్రిమ శ్వాసలను ఇవ్వాలని ఏ విధంగా చేయాలో డెమో చేసి చూపించడం జరిగింది.ఇట్టి సమావేశము లో నలందా కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ డోలి సత్యనారాయణ, ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వర్ రావు, డాక్టర్ శ్రవణ్ కుమార్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఇన్ చార్జ్ డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎంపిహెచ్ఈఓ వొబిలిశెట్టి రామకృష్ణ, కళాశాల ఎన్ఎస్ఎస్ కొ ఆర్డినేటర్ ప్రసాద్, రవి, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా చట్టాలపై వెల్లివిరిసిన న్యాయ చైతన్యం

- వేరు వేరు కార్యక్రమాల్లో పాల్గొన్న జడ్జీలు.
- సీనియర్ సివిల్ జడ్జి, సురేష్
- ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మౌనిక.
- అదనపు జూనియర్ సివిల్ జడ్జి, తిరుపతి.
- పర్యవేక్షించిన ప్రిన్సిపల్ జిల్లా జడ్జి శ్రీ పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 28,( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన న్యాయచైతన్య సదస్సులలో జడ్జీలు పాల్గొని మహిళా చట్టాలపై చైతన్యం కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా మొదటగా సీనియర్ సివిల్ జడ్జి , సెక్రటరీ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, మహబూబాబాద్ వారు జైల్లో ఖైదీలతో న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో 85 మంది ఖైదీలు పాల్గొనడం జరిగింది. ఇదే రోజు జైల్లో ఖైదీలతో జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ అయిన మౌనిక జైల్ అదాలత్ నిర్వహించడం జరిగింది. ఈ జైల్ అదాలత్ లో 3 కేసులను సెట్ అప్ చేయడం జరిగింది. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, శ్రీమతి పి మౌనికచే మహబూబాబాద్ జిల్లా కేంద్రం పరిధిలోని వెంకటేశ్వర స్వామి టెంపుల్ దగ్గర గల ప్రభుత్వ బాలికల ఫార్మసీ కళాశాలలో విద్యార్థినిలకు మహిళా చట్టాలపై న్యాయ చైతన్యం కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలికలకు ఫోక్సు చట్టం, బాల కార్మిక చట్టం, బాల్యవివాహాలు, మహిళల అక్రమ రవాణా మొదలైన ఆకృత్యాల గురించి సవివరంగా విద్యార్థినిలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాసరి నాగేశ్వర్రావు,కళాశాల ప్రిన్సిపల్ స్వప్నారెడ్డి పాల్గొన్నారు.జిల్లా పరిషత్తు హైస్కూల్, తాళ్లపూసపల్లిలో జరిగిన మరొక న్యాయచైతన్య సదస్సులోఅదనపు అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ అయిన తిరుపతి పాల్గొని మహిళా చట్టాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం పోలీస్సబ్ఇన్స్పెక్టర్,మురళీధర్ రాజ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య పాల్గొని కార్యక్రమాన్ని విజవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలన్నింటిని ప్రిన్సిపల్ జిల్లా జడ్జి అయిన పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్ పర్యవేక్షించారు.

## రెడ్ అలర్ట్.. అడవులను జల్లెడ పడుతున్న పోలీసులు



ఏటూరు నాగారం జూలై 28 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:మావొయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో ఏటూరునాగారం అడవి ప్రాంతంలోనీ లింగపురం. గోతి కోయ గూడెంలో ఆదివారం విస్తృతంగా తనిఖీలు చేస్తూ అడవులనుజలడపడుతున్నారు. అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారించి వదిలేస్తున్నారు. గూడాలలో అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం కల్పించవద్దని అన్నారు. అనుమానస్పద కొత్త వ్యక్తులు సంచరించినట్లయితే తమకు సమాచారం అందించాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గూడాలలో వారి ఆరోగ్య పరిస్థితి. సౌకర్యాలు. పిల్లలకు విద్య పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గూడాలలో వృద్ధులు గర్భిణీ స్త్రీలు ఉన్నట్లయితే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిల వద్ద వాహన తనిఖీ చేపట్టారు. వాహనాల ధ్రువీకరణ పత్రాలు డ్రైవింగ్ లైసెన్స్, ప్రతి ఒక్క ద్విచక్ర వాహన దారుడు ఎలిమెంట్ ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం. ఎస్సై తాజుద్దీన్, రెండవ ఎస్సై రమేష్ సివిల్, సిఆర్పిఎఫ్ పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ఉన్న ఇండ్లను ఖాళీచేయాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**
**- ప్రజలు అధికారులకు సహకరించాలి.**



ఏటూరునాగారం (ములుగు)జూలై 28 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:శిథిలావస్థలో ఉన్న ఇండ్లను ఖాళీచేయాలని, వర్షాలు, వరదల పట్ల ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.జిల్లా వ్యాప్తంగా కురిసిన భారీ వర్షం వల్ల, ఎగువ కురుస్తున్న వర్షాలకు గోదావరి హై లెవెల్ కు పెరుగుతూ తగ్గుతున్నదని అన్నారు. జిల్లాలో లోతట్టు గ్రామాల ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేస్తూ,శిథిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి, సమీప బంధువు ల దగ్గరికి, పునరావాస కేంద్రాల్లోకి, పంపడం జరుగుతుందని, అదేవిధంగా మంగపేట మండలం బ్రహ్మణపల్లి గ్రామ పంచాయతి పేరకులకుంట హ్యాబిటేషన్, పాంద్ర వెంకటరమణ, భర్త మల్లేశం, గృహము శిథిలావస్థ లో ఉన్న విషయం గ్రహించి మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శి ముందస్తు గా ఇంట్లో ఉన్నవారిని, ఇంటిలో ఉన్న విలువైన సామాగ్రిని తేది.25/07/2024 న సంబంధిత బంధువుల ఇంటి కి తరలించడం జరిగినదని, తేది 27.07.2024న అర్ధరాత్రి 2 గంటల ప్రాంతంలో ఆ ఇంటి గోడ కూలీ పోయినదని అధికారుల సూచనల ప్రకారం ముందస్తుగా ఇంటి నుండి తరలి వచ్చినందున ఎటువంటి ప్రాణ నష్టం గాని ఆస్తి నష్టం గాని జరగలేదని ఆయన పేర్కొన్నారు.జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంత ప్రజలు స్వచ్ఛందంగా శిథిలావస్థలో ఉన్న ఇండ్లను ఖాళీ చేసి అధికారులకు సహకరించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.వర్షాకాలం దృష్ట్యా తక్షణ సహాయం కొరకు ఐటిడిఏ ఏటూరు నాగారంలో కంట్రోల్ రూమ్ సెల్ నెంబర్. 6309842395. ల్యాండ్ లైన్ నెంబర్ 08717-293246 లకు సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. కంట్రోల్ రూమ్లో 24 గంటలు అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారిగా అందుబాటులో ఉంటూ, వర్షానికి, జలమాయమైయ్యే ప్రాంతాల సమస్య కు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను తక్షణ పరిష్కార నిమిత్తం పంపడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## మేడిపల్లిలో ఘనంగా మడేలేశ్వర స్వామి బోనాలు



రామగుండం జూలై 28, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: గోదావరిఖని పట్టణంలోని,ఎన్టిపిసి పట్టణ రజక సేవ సంఘం అధ్యక్షులు పూసాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో.. ఆదివారం రోజున మూడవ డివిజన్ మేడిపల్లి గ్రామంలో.. రజక కులదైవం మడేలేశ్వర స్వామి బోనాలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలను నెత్తిమీద పెట్టుకొని ఊరేగింపుగా డప్పు చప్పులతో.. బయలుదేరి మడేలేశ్వర స్వామికి నైవేద్యం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు.

## పారిస్ ఒలింపిక్స్‌లో ఎయిర్ పిస్టల్ 10 మీటర్ల విభాగంలో కాంస్య పతకం బోణీ కొట్టిన మను భాకర్ కు శుభాకాంక్షలు

**- మహబూ మహబూబా బాద్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డుపల్లి ఉపేంద్రం.**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ,జులై 28,(నిజం న్యూస్). మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ తరపునపారిస్ లో జరుగుతున్న ఒలింపిక్ క్రీడలలో భారతదేశం నుండి ప్రాతినిధ్యం వహించి షూటింగ్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో మను భాకర్ కాంస్య పతకం సాధించడం పట్ల మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షుడు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒలింపిక్స్ క్రీడల్లో మన భారత దేశం తరపున పాల్గొనడం గొప్ప విషయం అని ప్రపంచంలో అత్యంత ప్రతిభ కలిగిన క్రీడాకారులు పాల్గొనే మహిళా విభాగంలో జరిగిన పోటీల్లో గెలుపొంది సాధించే పాయింట్ల పట్టికలో మన దేశం పేరు నమోదు చేసిన మను భాకర్ కు మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ తరపున శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో కూడా మరెన్నో పతకాలు సాధించి మన దేశం గౌరవం పెంచడంలో క్రీయాశీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

## ఎస్సైని మర్యాదపూర్వంగా కలిసిన విశ్వబ్రాహ్మణులు




నర్సంపేట టౌన్ రిపోర్టర్ జులై 28(నిజం న్యూస్ ) కొత్తగూడ మండలానికి నూతనంగా బదిలీ ఫై వచ్చిన ఎస్.ఐ కుష కుమార్ ను మండల కేంద్రానికి చెందిన విశ్వబ్రాహ్మణులు మర్యాదపూర్వకంగా కలిసీ శాలువా తో సత్కరించారు.ఈ కార్యక్రమం లో కొత్తగూడ మండల విశ్వబ్రాహ్మణుల నాయకులు రవీంద్ర చారి. వెంకట్ నారాయణ చారి. కల్లూరు కృష్ణ. కటకం రాజు కుర్మిళ రాజు లు పాల్గొన్నారు

నిజం చెపుతాం Nijam Cheputham తెలుగు దినపత్రిక


# పంచాయితీ పాలకవర్గాన్ని,బదిలీ అయిన అధికారులను సన్మానించిన పిసిసి సభ్యులు



**- సన్మానం సంతోషాన్నిచ్చింది -ఏం డి సలీమ్**
**అభివృద్ధిలో ప్రజల సహకారం మరువలేనిది- మాజీ సర్పంచ్ దయామణి**

బోనకల్‌లిజులై 28, నిజం చెపుతాం:మండల పరిధిలోనే కలకోట గ్రామపంచాయతీలో ఆదివారం పంచాయతీ మాజీ సర్పంచ్,మాజీ వార్డు సభ్యులను,ఉద్యోగ రీత్యా బదిలీ అయిన పంచాయతీ సెక్రెటరీని,ఉపాధ్యాయులను, ఆశ కార్యకర్త ను ఘనంగా సత్కరించిన గ్రామ ప్రజలు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మధిర నియోజకవర్గ పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల పదవీకాలంలో గ్రామపంచాయతీ అభివృద్ధిలో మాజీ సర్పంచ్ యంగల దయామణి,వార్డు సభ్యులు కీలకపాత్ర పోషించారని అన్నారు, ఉద్యోగరీత్యా బదిలీ అయిన సెక్రటరీ బుద్ధుల లక్ష్మీ సేవలను ఆయన కొనియాడారు,విద్యాభోధనలో పాఠశాల ఉపాధ్యాయులు జ్యానీ, సలీమ్, కోటి మురళి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, నాగేశ్వరావు పిల్లల పట్ల నిబద్ధత కలిగి పాఠ్యాంశాలు బోధించారని వారు బదిలీ కావటం కొంత బాధాకరమైనప్పటికీ ఉద్యోగ ధర్మం అని అన్నారు, మాజీ సర్పంచ్ యంగల దయామణి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో ప్రజల సహకారం మరువలేనిదని అన్నారు, సెక్రటరీ బుద్ధుల లక్ష్మి మాట్లాడుతూ కలకోట గ్రామపంచాయతీతో ఆత్మీయ సంబంధాన్ని కలిగి ఉన్నానని ఈ గ్రామం నుంచి బదిలీ కావటం కొంత బాధ కలిగిస్తుందని అయినా తప్పదని అన్నారు, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఏం డి సలీం మాట్లాడుతూ గ్రామస్తుల సన్మానం మాకు ఆత్మీయ సంతృప్తిని ఇచ్చిందన్నారు, ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్,సెక్రటరీ బుద్ధుల లక్ష్మి, మాజీ సర్పంచ్ యంగల దయామణి,మాజీ ఉప సర్పంచ్ చావా హరిత, వార్డు సభ్యులు, యంగల వెంకటేశ్వర్లు,కుడుపుగంటి పురుషోత్తం, ధర్నాసి ఆంజనేయులు, బలుగూరి రత్తమ్మ, తోటపల్లి నాగరత్నం,గ్రామ పెద్దలు తోటపల్లి సాల్మన్, చావా లక్ష్మణరావు,యంగల మోహన్ రావు, యంగల సుందర్ రావు,తోటపల్లి దావీదు,మాజీ విద్యాకమిటి చైర్మన్ యంగల ఆనందరావు,కిరణ్,మాతంగి శ్రీనివాసరావు, తోటపల్లి ఏసు,బందెల ముత్తయ్య, యంగల ఏలిసు, ఇటికాల శ్రీనివాసరావు, యంగల కనకయ్య,తోటపల్లి ఏలీయా,పెద్దప్రోలు సుధాకర్ రావు, పైడిపల్లి కమలాకర్,పంచాయితీ కార్మికులు బాబు, కిరణ్ చందు తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేట మండల వ్యాప్తంగా జడ్పీటిసి పైడి సేవలు అమోఘం

**- జడ్పీ చైర్మన్ చంద్రశేఖర్.**



దమ్మపేట జులై 28(నిజం న్యూస్):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు సేవలు దమ్మపేట మండలంలో అమోఘమని జడ్పీ చైర్మన్ చంద్రశేఖర్ అన్నారు. కొత్తగూడెంలో జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో జిల్లావ్యాప్తంగా ఉన్నా జడ్పీటీసీలకు చివరి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావుకు సన్మానం చేసి దమ్మపేట మండలం వ్యాప్తంగా వారు చేసిన సేవలను జడ్పీ చైర్మన్ గుర్తు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దమ్మపేట జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు సేవలు అమోఘమని, మండల వ్యాప్తంగా ప్రతి వ్యక్తితో సత్సంబంధాలు కలిగిన వ్యక్తిగా జెడ్పిటిసి పైడి మండల ప్రజలకు సుపరిచితుడని, మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఆయన చేసిన అభివృద్ధిని ఆయన గుర్తు చేశారు. జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు కేవలం ఒక రాజకీయ నాయకుడిలా కాకుండా కుటుంబ సభ్యుడిగా ప్రతి ఒక్కరికి జెడ్పిటిసిగా సేవలందించారని గుర్తు చేశారు.జిల్లావ్యాప్తంగా ఉత్తమ జడ్పిటిసిలో పైడి వెంకటేశ్వరరావు ఒకరని, కల్మషం లేని వారని,ప్రతి వ్యక్తికి ప్రతి గ్రామానికి అమోఘమైన సేవ చేశారని అన్నారు.ఆయన తన జడ్పిటిసి పదవీకాలంలో చివరి సర్వసభ్య సమావేశంలో పాల్గొనడం బాధాకర విషయం అయినాసరే జడ్పిటిసి పదవికి తగిన న్యాయం చేశారని తెలిపారు.

# ఐటిసి పిఎస్ పిడిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు సకాలంలో చెల్లించాలని సిఐటియు డిమాండ్

**- జనరల్ సెక్రెటరీ ఎస్.కె పాషా**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: సత్యనారాయణ జులై 28 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ప్రతి నెల 10వ తారీకులోపు వేతనాలు చెల్లించాలని కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఐటిసి ఎస్ పి డి కాంట్రాక్టు కార్మికుల గేట్లో కరపత్రాలు పంచుతూ వారి సమస్యల్ని యజమానికి తెలియజేస్తున్నారు ఎస్ కే పాషా జనరల్ సెక్రెటరీ మాట్లాడుతూ కాంట్రాక్టులు 10 తారీకు లోపు చెల్లించకపోతే యజమాన్యం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం అదేవిధంగా 13వ వేతనం ఒప్పందంలో చేసుకున్నటువంటి స్కిల్డ్ మ్యాట్రిక్స్ మరియు వి.ఆర్ఎస్ స్కిమ్ ను వెంటనే అమలుపరచాలి కాంట్రాక్టు కార్మికులకు పని ప్రదేశంలో బోజనం వచ్చే విధంగా యజమాన్యం చర్యలు తీసుకోవాలి కాంట్రాక్టు కార్మికులకు నెలకు 26 డ్యూటీలు ఇవ్వాలి బైక్ స్టాండ్ ను వెంటనే ఏర్పాటు చేయాలి పి ఎం వి ఐ గేటు వద్ద టిఫిన్ పాయింట్లో ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని ప్రాజెక్ట్ కార్మికులకు బైక్ స్టాండ్ ను ప్రాజెక్టు గేటు పక్కకు మార్చాలి అని ప్రతి నెల ఇ.ఎస్.ఐ కార్పొరేషన్ కు ఐటిసి పిఎస్పీడీ నుండి సుమారు నెలకు 30 లక్షల రూపాయలు కాంట్రాక్టు కార్మికులు మరియు యజమాన్యం కలిసి ఈఎస్ఐ బోర్డుకి చెల్లిస్తున్నారని కానీ ఈఎస్ఐ డిస్ప న్సరీలో సరైన సౌకర్యం లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కావున యజమాన్యం వారు కార్పొరేషన్ తో చర్చలు జరిపి 50 పడకల ఆసుపత్రిని కట్టించాలని యజమాన్యం బాధ్యత తీసుకోవాలని డిమాండ్ ఈ కార్యక్రమంలో కందాల వెంకటరెడ్డి మర్రి వెంకట్ రెడ్డి బత్తుల గోపాల్ రావు డి రాము తదితరులు పాల్గొన్నారు

# చినుకు పడితే చిత్తడే

**- ఓడ్డుగూడెం- బర్లగూడెం రహదారి పరిస్థితి ఇది పట్టించుకునే నాధుడు లేడు.**
**- అస్తవ్యస్తమైన రహదారులతో గ్రామ ప్రజలు ఇక్కట్లు**
**- కాలు జారితే అంతే పరిస్థితి. ప్రత్యేక పాలనలో అధికారులు ఎక్కడ.**




టేకులపల్లి జూలై 28 ( నిజం చెబుతాం న్యూస్):ఏళ్ల తరబడి రోడ్డుకు మరమ్మతులు చేయకపోవడం, గత ఐదు రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాలకు తెకులపల్లి మండలంలోనీ ఓడ్డుగూడెం - బర్లగూడెం గ్రామాల ప్రధాన రహదారిలో గుంతలు ఏర్పడి వర్షపు నీరు నిలిచి బురదమయమై అధ్వానంగా తయారైంది. చిన్నపాటి వర్షానికే గుంతల్లో నీరు చేరి రహదారిగా నడవాలంటే ప్రజలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ప్రయాణిస్తున్నారు. రాత్రివేళల్లో సరిగా కనిపించక గుంతల్లో పడి వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలంటే కనీసం నడిచి వెళ్లే పరిస్థితి కూడా లేదు. రోడ్డు మొత్తం గుంతలమయం కావడంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు నీరు చేరి బురదతో ఎక్కడ గుంతలున్నాయో.. ఎక్కడ రోడ్డు ఉందో తెలీని పరిస్థితి నెలకొంది.ద్విచక్ర వాహనాలను నడపాలంటే వాహనదారులు చంపుతున్నారు. బురదమయంగా ఉండడంతో వాహనాలు నడిపే క్రమంలో జారిపడే పరిస్థితులు ఉన్నాయి. గతంలో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ గెలిచారు రహదారిని పట్టించుకున్న పాపాన పోలేదు, అలాగే మండల ఎంపీపీ, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీలు, మండల ప్రజాప్రతినిధులుగా చెందిన ప్రజలు వారి పై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు కళ్ళు తెరిచి రహదారిని నిర్మాణం పనులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# పల్లె దవాఖానలో కానరాని డాక్టరు.... వైద్యం నిర్లక్ష్యం

**- సీజనల్ వ్యాధులతో గోస పడుతున్న పల్లె ప్రజలు..**
**- గ్రామ ప్రజలకు ఆర్ఎంపీ డాక్టర్ దేవుడు.**



టేకులపల్లి జులై 28 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతిష్ఠాత్మకంగా పల్లె ప్రజల ఆరోగ్య అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం లక్షల నిధుల వెచ్చించి సుందరమైన సువిశాలమైన అన్నీ వసతులతో కూడిన పల్లె దవాఖానలను కట్టించి,సరిపడ సిబ్బందిని నియమించి,జీతాలం,ఎనిమంటల్ల,వైద్య సామాగ్రి,మందులు,మెయింటనెన్సు అలవెన్సులు ఇచ్చి ప్రజలకు కనీస ఆరోగ్య అవసరాలు తీర్చజూస్తుంటే స్థానిక టేకులపల్లి మండలంలోని నిర్మించిన పల్లె దవాఖానతో మాత్రం తమకు ఏమాత్రం ప్రయోజనం లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మీ సేవే మా లక్ష్యమని- మేమున్నాము,మీరు ధైర్యంగా వచ్చి వైద్యం చేయించుకొమ్మని ప్రజలకేనాడు నమ్మకం కల్గించిన పాపాన ఇక్కడి సిబ్బంది పోలేదంటున్నారు.ఈ దవాఖానలో పనిచేస్తున్న సిబ్బంది ఇక్కడ నియామకమైనప్పటి నుండి నేటికీ స్థానికంగా నివాసముండక, అందుబాటులో అసలుండక, పట్నం నుండి నిత్యం రాకపోకలు చేస్తుంటారు.గ్రామంలో విషజ్వరాలు,డెంగీ కేసులు పెరిగాయి గ్రామస్థులు ఆందోళన భయంతో బతుకుతున్నారు. మెడికల్ క్యాంపుల నేర్పాటు చేసిన దాఖలు లేవు. కొంత మంది వైద్య ఆరోగ్య శాఖ అధికారులు కనపడి,మిగతా వేళల్లా అపరిచితమే అన్నట్టుంది.వేలకు వేల జీతాలు తీసుకుంటూ,ఏజన్సీ పల్లె ప్రజల అనారోగ్యాలను బేఖాతరు చేస్తూ వైద్య వృత్తికే కళంకం చేస్తున్నారని ప్రజలు నిర్భయంగా మాట్లాడుకుంటున్నారు.ఆస్పత్రి చుట్టూ పిచ్చి మొక్కలు,సిరంజీలు,వైద్య వేస్టులు, కుళాయి లేని నల్లా కనెక్షను, అద్దాలు పగిలిన కిటికీలు,నీటితో నిండే నిరంతర మురికి గుంటలతో పరిసరమంతా మురికిమయమైనా ఈ సిబ్బందికి మాత్రం పట్టదు.కురుస్తున్న వర్షాలకు పల్లెలో ఇంటికో ముగ్గురు చొప్పున విషజ్వరాల బారినపడి గిరిజన ప్రజలకు ఆర్ఎంపీ డాక్టర్ దగ్గరికి వైద్యం కోసం పరుగులు తీస్తున్నారు. అయినా సరే ఇంత జరుగుతున్నా పల్లె దవాఖాన తెరిచినా దాఖలాలు లేవు, ఎంత నిర్లక్ష్యం అంటే తమకెవరు ఏమి చేయలేరనే ధీమాతో మొక్కుబడిగా సేవలందిస్తున్నారు.ప్రయివేట్ వైద్యం తో ప్రజలు ఆర్థికభారంతో సతమతమవుతున్నారు.సూదిమందుకి గానీ మందుబిళ్ళకి గానీ ఆసరా లేక,ఏనాడూ తిమోఫాస్ వంటి దోమల మందులు పిచికారీ చేయక,దోమతెరల పంపిణీ చేయక,ఫ్రైడే-డ్రైడేలు,శానిటేషన్ నిర్వహించక ఈ దావాఖాన మాకెందుకు అని ప్రజలు మొరపెట్టుకుంటున్నారు.,పేదలకు నెలవారీ బి.పి,షుగరు మాత్రలు మాత్రమే అంకితమైన ఈ దవాఖాన మాకెందుకని పల్లె ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పల్లె దవాఖానలో వైద్యం ప్రజలకు అందుబాటులో తేవాలని కోరుతున్నారు. ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజల వైపు కన్నెత్తి చూడాలని ప్రజల ప్రాణాలు కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# లక్ష్య టాలెంట్ స్కూల్ ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్



పెనుబల్లి, జులై 28(నిజం చెపుతాం )పెనుబల్లి మండలం వి ఎం బంజర్ లక్ష్య టాలెంట్ టాలెంట్ స్కూల్ ఉపాధ్యాయులు, విశ్వనాధుని శ్రీలత, ఎం తరుణ్ కుమార్ వీరికి ప్రయివేట్ విద్యా రంగంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ ను పొందారు, 2024-25విద్యా సంవత్సరానికి గాను సూరపనేని శేషుకుమార్ మెమోరియల్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ ను ఆదివారం ఖమ్మం లో జిల్లా విద్యా శాఖాధికారి వీరిని శాలువాతో సత్కరించి, అవార్డ్ ను ప్రదానం చేశారు, ఈ సందర్భంగా స్కూల్ క్యాస్పాండెంట్ పాలగాని ఈశ్వర్ , తోటి ఉపాధ్యాయులు, పలువురు వారి అభినందనలు తెలిపారు,

# సీఐ సాగర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నేత బీపీ నాయక్

**- గంజాయి నివారణకు టెక్నాలజీ తో కూడిన రాపిడ్ యాక్షన్ ఏజెన్సీల ఆవశ్యకత ఉన్నది: బీపీ నాయక్**




జూలై 28 (నిజం చెపుతాం న్యూస్) వైరా వైరా నియోజకవర్గ పరిధిలోని మండలంవైరా: స్థానిక సిఐ కార్యాలయం నందు సీఐ సాగర్ ను శనివారం నాడు మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నేత బీపీ నాయక్ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు గ్రామాల్లో గంజాయి బెడద ఉందని వారి దృష్టికి తీసుకువచ్చారు,ఇప్పటికే గంజాయి మహమ్మారిపై పలు చర్యలు తీసుకుంటున్నప్పటికీ, రాబోయే రోజుల్లో టెక్నాలజీతో కూడిన పటిష్టమైన రాపిడ్ యాక్షన్ ఏజెన్సీ బృందాలను ఏర్పాటు చేసి గంజాయి రహిత సమాజాన్ని కాపాడాలని కోరారు ఈ కార్యక్రమంలో బోనకల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భద్రు నాయక్,రమేష్ నాయక్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు వైరా నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన

**- స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి**



జూలై 28 (నిజం చెపుతాం న్యూస్): వైరా ప్రతినిధివైరా నియోజకవర్గంలోనివైరా మండలంలో తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వైరా నియోజకవర్గంలో ఆదివారం పర్యటించారుఈ మేరకు మంత్రి పొంగులేటి పర్యటనలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి మధ్యాహ్నం మూడు గంటలకు వైరా పరుచూరి గార్డెన్స్ లోని ధార్నశేఖర్ తమ్ముడు కుమార్తె ఓణీల వేడుకలో,మూడున్నర గంటలకు వైరా రెబ్బవరంలో భాస్కర్ నాయుడు తండ్రి చనిపోగా వారి కుటుంబాన్ని, సాయంత్రం నాలుగు గంటలకు వైరా వల్లాపురంలో వేల్పుల రామారావు కి ఆపరేషన్ జరిగినందున అతన్ని పరామర్శించారు కావున స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై పర్యటనను విజయవంతం చేశారు

# దమ్మపేట మండలంలో ఘనంగా బోనాల పండగ





దమ్మపేట జులై 28(నిజం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో ఆషాడమాష బోనాల పండుగ ఘనంగా నిర్వహించడం జరిగింది. దమ్మపేట లో భవానీ గురుస్వాములు మిడతా లక్ష్మీనారాయణ, మురికి రాంబాబు ఆధ్వర్యంలో ముందుగా ముత్యాలమ్మతల్లి ఆలయం నుంచి బోనాలను తీసుకొని మహిళలు భారీ సంఖ్యలో ఊరేగింపుగా బయలుదేరి అయ్యప్ప స్వామి దేవాలయం వరకు చేరుకొని అక్కడ కనకదుర్గ అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిదంగా అంకంపాలెం పంచాయితీ యర్రగుంపు గ్రామంలో బోనాల పండుగ ఉత్సవం గ్రామ పెద్దలు తాటి రాము,తాటి రామచంద్రరావు,వాడే భద్రం ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది.మహిళలు బోనాలు ఎత్తుకొని ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించి, ఈ సంవత్సరం వరుణుడు కరుణించి వర్షాలు మంచిగా పడాలని పాడి పంటలతో గ్రామ రైతులు అందరూ సుభిక్షంగా,సంతోషంగా ఉండాలని కోరుకుంటూ మొక్కులు చెల్లించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తాటి బాబురావు,తాటి వెంకటేష్,పద్దం వెంకటేష్,చిన్న రాజు,వెంకటేష్,తాటి రాములమ్మ,సుశీల,కుమారి,లక్ష్మీ చంద్రమ్మ,జయ,సీతామహాలక్ష్మి, గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

# ఎస్టి హాస్టల్లో బాలికలచే పని చేయిస్తున్న వార్డెన్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: సత్యనారాయణ జులై 28 (నిజం చెపుతాం) బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ఉన్న బాలికల ఎస్టి హాస్టల్లో ఆదివారం ఉదయం బాలికలచే పని చేయిస్తున్న వార్డెన్. హాస్టల్ లో చదువు కోసం వచ్చిన బాలికలచే రోడ్డు సైడ్ నీళ్లు నిలిచిపోయినయి అని పారా గడపార ఇచ్చి పని చేయమని ఆదేశాలు ఇచ్చిన హాస్టల్ వార్డెన్. బాలికలను అడగగా మా వార్డెన్ పని చేయమన్నది అని వార్డెన్ భర్త వచ్చి మీరు ఈ పని చేయాలని బెదిరిస్తే పనిచేస్తున్నట్లు బాలికలు వాపోయారు. ఉన్నతాధికారులు ఇకనైనా స్పందించి ఇలాంటి వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు , ప్రజా సంఘాలుకోరుతున్నాయి

# అరుణోదయ మెరిట్ స్కూల్ ఉపాధ్యాయునికి" ఉత్తమ ఉపాధ్యాయ "అవార్డు



పెనుబల్లి, జులై 28(నిజం చెపుతాం )పెనుబల్లి మండలం వి ఎం బంజర్ ప్రయివేట్ పాఠశాల అరుణో దయ మెరిట్ స్కూల్ ఉపాధ్యాయులు కొనకాల రాము ప్రయివేట్ విద్యా రంగంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ పొందారు, 2024-25విద్యా సంవత్సరానికిగాను సూరపనేని శేషుకుమార్ మెమోరియల్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ ను, ఆదివారం ఖమ్మం లో జిల్లా విద్యాశాఖాధికారి రాముకి శాలువాతో సత్కరంచి అవార్డును ప్రదానం చేశారు, ఎన్నో సంవత్సరాలు గా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ, పాటశాల విద్యార్థులకు విద్యలో మంచి పునాదులు వేస్తూ, వారి విద్యాభి వృద్ధికి కృషి చేస్తూ పాట శాలకు తనవంతు గా మంచి పేరు తెస్తూ ,పాటశాల విద్యార్థుల అభిమాన్నాన్ని, విద్యార్థుల తల్లి దండ్రుల మన్ననలు పొందుతూ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును పొందారు, ఈసందర్బంగా స్కూల్ యాజమాన్యం, తోటి ఉపాధ్యాయులు, పలువురు అభినందనలు తెలిపారు.

# డిగ్రీ కళాశాల విద్యార్థిపై ముక్కుమ్మడి దాడి: విద్యార్థి మృతి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: సత్యనారాయణ జులై 28 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి పై శనివారం రాత్రి ఇంటర్ విద్యార్థుల మూకుమ్మడి దాడికి పాల్పడ్డారు.ఈ దాడిలో డిగ్రీ సెకండ్ ఇయర్ విద్యార్థి విష్ణు పరిస్థితి విషమించడంతో, గమనించిన విద్యార్థులు పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.వైద్యులు పరీక్షించిన అనంతరం విష్ణు మృతి చెందినట్లు తెలిపారు.కాగా గతంలో పాత గొడవల నేపథ్యంలో ఈ హత్య జరిగినట్లుగా స్నేహితులు చెప్పుకుంటున్నారు.ఈ ఘటనపై పాల్వంచ రూరల్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# జిల్లా ప్రజా పరిషత్ పాలకవర్గ వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ ముత్తినేని సుజాత



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: సత్యనారాయణ జూలై 28 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జిల్లా పరిషత్ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన పాలకవర్గ వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొని జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ కి పుష్పగుచ్చం అందజేసి వీడ్కోలు శుభాకాంక్షలు తెలియజేసిన ఎంపీపీ ముత్తినేని సుజాత ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి షరీఫ్, మండల కాంగ్రెస్ నాయకులు వలబోజు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దివంగత కేంద్ర మాజీమంత్రి సూదిని జైపాల్ రెడ్డి వర్ధంతి



మాడ్గుల జులై 28(నిజం చెపుతాం): మాడ్గుల మండల కేంద్రంలో దివంగత కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి ఐదవ వర్ధంతి సందర్భంగా మాడ్గుల జయప్రకాష్ నగర్ కాలనీలో ఉన్న ఆయన కాంస్య విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు జైపాల్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఏఎంసీ చైర్మన్ భట్టు కిషన్ రెడ్డి,తాజా మాజీ జెడ్పిటిసి గౌరవరం ప్రభాకర్ రెడ్డి,తాజా మాజీ ఎంపీటీసీ సభ్యులు కొత్త పాండుగౌడ్,పులుకంటి లక్ష్మి లక్ష్మయ్య,తాజా మాజీ ఉపసర్పంచ్ మిద్దె రాములు, మాజీ ఎంపీపీ అన్నేపాక జంగయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూదిని కొండల్ రెడ్డి,సూదిని శరత్ రెడ్డి, కాట్ల యాదయ్య గౌడ్,ముందేంటి దేవయ్య గౌడ్, మక్తాల కృష్ణయ్య గౌడ్, వరికుప్పల వెంకటరమణ,పల్లె జంగయ్య గౌడ్, విజయకుమార్,మహేష్, ఎమ్మె బీరయ్య,ఎమ్మె శ్రీనివాసులు, ఎమ్మె వెంకటయ్య,శివగౌడ్, మహేష్ గౌడ్,శేఖర్,నరసింహ, అంజయ్య,ఇండియన్ గ్యాస్ ఎండి సూదిని శ్రవణ్ కుమార్ రెడ్డి లతోపాటు అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

# అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి సీతక్క

**- మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి తో కలిసి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క**





మహేశ్వరం, జులై 28 నిజం న్యూస్ ప్రతినిధి:తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు బోనాల పండుగలు నిదర్శనమని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి తన సరి సీతక్క అన్నారు. ఆదివారం సరూర్నగర్ డివిజన్ పరిధిలోని ఖిలా మైసమ్మ దేవాలయంలో బోనాల పండుగను పురస్కరించుకొని అమ్మవారికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచెన్ అన్న గారి లక్ష్మారెడ్డి తో కలిసి పట్టు వస్త్రాలు సమర్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం బోనాల పండుగను పెద్ద ఎత్తున జరుపుకోవడానికి అధిక నిధులను వెచ్చించడం జరిగిందని అన్నారు.కిల్లా మైసమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించి అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతో వైభవంగా నిర్వహించే బోనాల పండుగను ప్రజలంతా ఆనందంగా సంతోషంగా కలిసి జరుపుకోవడం ద్వారా సంస్కృతిని సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. బోనాల పండుగను ప్రతి ఏడాది ఆషాడ మాసంలో ఘనంగా నిర్వహించుకుంటామని ఆమె తెలిపారు. బోనాల పండుగను చైతన్యంగా జరుపుకోవడం ద్వారా దేవతల కృపతో ప్రజలకు అన్ని రకాల సుఖసంతోషాలు లభిస్తాయని ఆమె తెలిపారు. బోనాల పండుగకు రాష్ట్ర ప్రభుత్వం మరింత భద్రతాపరమైన అంశాలను పరిగణంలోకి తీసుకొని బోనాల పండుగ సందర్భంగా ప్రజలకు అసౌకర్యంగా లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆమె తెలిపారు. బోనాల పర్వదినం సందర్భంగా కిల్లా మైసమ్మ దేవాలయానికి తనను ఆహ్వానించినందుకు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డికి అలాగే మహేశ్వరం నియోజకవర్గం నాయకులకు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం సీనియర్ నాయకులు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి పిసిసి మెంబర్ దీప భాస్కర్ రెడ్డి, బడంగ్పేట్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి, మాజీ జడ్పీ చైర్ పర్సన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి,ఏనుగు జంగారెడ్డి, నాయకులు బేర బాలకిషన్ బాలన్న, ధనరాజ్ గౌడ్, మహేందర్ యాదవ్, శంకర్ యాదవ్, అరుణ, నాగమణి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా అమ్మవారి బోనాల మహోత్సవ వేడుకలు



శేరిలింగంపల్లి, 28 జులై ( నిజాం చెపుతాం ):- అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో , ఆయురారోగ్యాలతో ఉండాలి. పలు ఆలయాలలో నిర్వహించిన ప్రత్యేక పూజలలో పాల్గొన్న...బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవి కుమార్ యాదవ్. శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్, వివేకానంద నగర్ డివిజన్ , ఆల్విన్ కాలనీ డివిజన్ల పరిధిలోని పలు దేవాలయాలలో బోనాల మహోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవి కుమార్ యాదవ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ బోనాల ఉత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరికి అమ్మ వారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. మన సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ఒక ప్రతీక. అమ్మవారి దీవెనల కోసం బోనమెత్తే ప్రతి ఆడబిడ్డ హిందూ సంస్కృతికి నిజమైన వారసురాలు. అమ్మవారి దీవెనలతో ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలని కోరుకున్నారు, భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆలయ కమిటీల వారికి సూచించారు.

# కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ రాష్ట్ర ప్రజలందరికి, బోనాల పండుగ శుభాకాంక్షలు




శేరిలింగంపల్లి, 28 జులై ( నిజాం చెపుతాం ) :- తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల్లో బోనాల పండగ ఓ భాగమని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. శేరిలింగంపల్లి డివిజన్ లోగల %వీ×+% ఫేస్ - 1 ఎల్లమ్మ దేవాలయం, ఆదర్శ్ నగర్ రేణుక ఎల్లమ్మ, తారానగర్ తుల్జ భవాని, వేముకుంట, రాజీవ్ గృహ కల్ప, పాపిరెడ్డి బీరప్ప టెంపుల్, సున్నపోల బస్తీ, వడ్డెర బస్తీలో మరియు పలు ఆలయాల్లో బోనాల పండుగను పురస్కరించుకుని నిర్వాహకుల, ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి మొక్కును చెల్లించుకున్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేఖపూడి గాంధీ తో కలిసి తారనగర్ లోని శ్రీశ్రీశ్రీ తుల్జా భవాని అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా డప్పుచప్పుళ్ల మధ్య పోతరాజుల విన్యాసాలు, పూనకంతో శివ సత్తుల నృత్యాలతో ఊరేగింపుగా వచ్చి మరీ క్యూలో నిల్చొని అమ్మవారికి బోనం సమర్పించి మొక్కుల తీర్చుకున్నారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రజలందరికి, బోనాల పండుగ శు భాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పండుగ బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తూ సహకరిస్తుందన్నారు. బోనాల పండుగను ప్రజలు ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలని సూచించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని వేడుకున్నారు, అందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉన్నత స్థాయికి ఎదగాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, మాజీ కౌన్సిలర్ లు, సీనియర్ నాయకులు, మిరియాల రాఘవ రావు, రామ్ మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, గోపాల్ యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, ఆయా ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నాపై బాధ్యత మరింత పెరిగింది

**- సామాజిక సేవ రంగంలో డాక్టరేట్ అవార్డు అందుకున్న ఆదిల్ అహమ్మద్**

**- గ్లోబల్ హ్యూమన్ యూనివర్సిటీ ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఆదిల్ అహమ్మద్**




చేవెళ్ల, జూలై 28 (నిజం న్యూస్): గ్లోబల్ హ్యూమన్ పీస్ ఇంటర్నేషనల్ వర్చువల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో పీపుల్ ఫోరం ఆఫ్ ఇండియా భారత్ సేవక్ సమాజ్ వారు ఢిల్లీలోని శ్రీ సత్య సాయి ఆడిటోరియంలో నిర్వహించిన వివిధ రంగాలతో పాటు సామాజిక సేవా రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న ప్రముఖులకు గౌరవ డాక్టరేట్ ప్రదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం ఆదిల్ గ్రూప్స్ చైర్మన్ మరియు మన్నెగూడ మాజీ ఎంపీటీసీ సయ్యద్ ఆదిల్ అహమ్మద్ సామాజిక సేవా రంగంలో అందిస్తున్న సేవలను గుర్తించి గ్లోబల్ హ్యూమన్ పీస్ సంస్థ వారు ఆయన సేవలను ప్రశంసిస్తూ సామాజిక సేవా రంగంలో గౌరవ డాక్టరేట్ పట్టాను గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్శిటీ వ్యవస్థాపకులు డాక్టర్ మాన్యుల్, వరల్డ్ పీస్ ఇనిస్టిట్యూట్ యునైటెడ్ నేషన్ ఫౌండర్ డాక్టర్ పర్విందర్ సింగ్ మరియు తమిళనాడు స్పెషల్ కమీషనర్, రిటైర్డ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఐఏఎస్ సంపత్ కుమార్ చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ తో పాటు జాతీయ ఏపీజే అబ్దుల్ కలాం అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆదిల్ గ్రూప్స్ చైర్మన్ మన్నెగూడ మాజీ ఎంపీటీసీ సయ్యద్ ఆదిల్ అహమ్మద్ మాట్లాడుతూ.. ఈ గౌరవ డాక్టరేట్ పట్టాతో తన బాధ్యత మరింత పెరిగిందని, నేను చేస్తున్న సేవలను గుర్తించిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్శిటీ సంస్థ ప్రతినిధులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఇదే ఉత్సాహంతో తమ సేవాకార్యక్రమాలను మరింత ముందుకు తీసుకువెళ్తానని, అదే విధంగా జిల్లా ప్రజలకు సేవలందించేందుకు తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు.ఆదిల్ గ్రూప్స్ చైర్మన్ మన్నెగూడ మాజీ ఎంపీటీసీ సయ్యద్ ఆదిల్ అహమ్మద్ కు గౌరవ డాక్టరేట్ రావడం పట్ల జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా సామాజిక సేవకు దక్కిన ఉన్నత గౌరవం అని డాక్టర్ సయ్యద్ ఆదిల్ అహమ్మద్ కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# అందరికీ ఆరోగ్యం ఉచిత వైద్య శిబిరం విజయవంతం




శేరిలింగంపల్లి, 28 జులై ( నిజాం చెపుతాం ) : - కమ్మ సంఘం మియాపూర్ వారి ఆధ్వర్యంలోమియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రగతి ఎంక్లేవ్ లోని ప్రగతి కళా మండపంలో కమ్మ సంఘం మియాపూర్ వారి ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం కుల మతాలకు అతీతంగా నిర్వహించిన శిబిరంలో సుమారు 346 మంది కి పైగా పాల్గొ ని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వీరికి ఈసీజీ , బీపి,షుగర్, 2 డి ఎకో పరీక్షలు నిర్వహించి ఆర్థోపెటిక్ గైనకాలజీ ,కార్డియాలజీ ,చిన్నపిల్లలు వివిధ రకాల వైద్యులు వైద్య సేవలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్మ సంఘం మియాపూర్ వారు మెడికవర్ ఆసుపత్రి ద్వారా ఒప్పందం కుదుర్చుకున్నారు 30 శాతం కన్సిషన్ సదుపాయం కమ్మ సంఘం మియాపూర్ వారి ద్వారా వచ్చే రోగులకు కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కమ్మ సేవా సమితి అధ్యక్షులు శ్రీ మొవ్వా సత్యనారాయణ మాట్లాడుతూ కమ్మ సంఘం మియాపూర్ వారు వివిధ సేవా కార్యక్రమాలు చేయడం పట్ల అభినందనలు తెలియజేశారు. యాంత్రిక జీవనానికి అలవాటు పడ్డ ప్రజలు ఆర్య విషయంలో అశ్రద్ధ వహించకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీ గంగాధర్, భాష మియాపూర్ కమ్మ సంఘం గౌరవ అధ్యక్షులు శ్రీ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, మియాపూర్ కమ్మ సంఘం అధ్యక్షులు శ్రీ లీలా ప్రసాద్, వల్లభనేని సత్యనారాయణ, పిహెచ్ చౌదరి, రాజేంద్రప్రసాద్, మూర్తి, తారక్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవాలు ప్రజలను సుఖసంతోషాలతో ఉండాలి:నీలం మధు ముదిరాజ్



సంగారెడ్డి జూలై 28(నిజం చెపుతాం) మెదక్ పార్లమెంట్ సంగారెడ్డి పట్టణంలో ముదిరాజ్ సంఘం, కుమ్మరి సంఘం, పలు కాలనీలలో అంగరంగ వైభవంగా నిర్వహించిన బోనాల ఉత్సవాలలో నీలం మధు ముదిరాజ్ టిజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్, కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు చేసి కొబ్బరి కాయ కొట్టి ఫలరాంబండి ఊరేగింపు ప్రారంభించారు. బోనాల నిర్వాహకులు నీలం మధు ముదిరాజ్‌ను ఘనంగా సత్కరించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ఊరూరా ఉత్సవాలు ఘనంగా జరగడంలో ముఖ్యంగా ప్రభుత్వం పండగులకు ప్రాధన్యత ఇవ్వడం వల్లే సాధ్యమైందన్నారు. ఈకార్యక్రమంలో వరలక్ష్మి ,పిట్టల రమేష్,కుమ్మరి బాలకృష్ణ, కుమ్మరి సతీష్,,రామకృష్ణ,బొట్టు వెంకట్,జనార్ధన్,రమణ, ఎస్వీ శ్రీనివాస్,శ్రీనివాస్,పవన్, కృష్ణ, ఆనంద్, కుమ్మరి అశోక్,కుమ్మరి సాయిలు, కుమ్మరి రాములు, ముదిరాజ్, కుమ్మరి సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి సేవలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



రామగుండం జూలై 28, నిజం న్యూస్. హైదరాబాద్ శాలిబండ హరిబౌలిలోని అక్కన్న మాదన్న మహంకాళి ఆలయంలోని బోనాల జాతర లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న ఐటి. పరిశ్రమల. శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు రామగుండం శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రాజ్ ఠాగూర్ పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబుకి మరియు రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ కి స్వాగతం పలికిన దేవదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్.అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.మంత్రి శ్రీధర్ బాబు వెంట ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఉన్నారు.

# చేయి చేయి కలిపి.. మిత్రుని కుటుంబానికి భరోసా కల్పించారు

**- కలిసి చదువుకున్నారు .. కష్టాల్లో అండగా ఉన్నారు.**

**- స్నేహితుని కుటుంబానికి 25000 వేలు, అందజేత**



నర్సింహుల పేటజూలై 28(నిజం న్యూస్ ): మండల కేంద్రంలోని లోక్య తండా గ్రామపంచాయతీ శివారు పాండ్య తండాకు చెందిన గుగులోత్ సుదర్శన్ అకాల మరణంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న తమ పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి 25000 రూ.వేల రూపాయలు , మృతుడి కుటుంబ సభ్యులకు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా అతని స్నేహితులు మాట్లాడుతూ... చిన్న వయసులో మిత్రుడిని కోల్పోవడం బాధాకరమన్నారు .స్నేహితుని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని మనోధైర్యాన్ని ఇచ్చారు .ఈ కార్యక్రమంలో దోమల యాదగిరి, గుగులోతు తిరుపతి, భారీ లక్ష్మీనర్సు, పొన్నం సురేష్, రావుల యాకయ్య, కొండ్రెడ్డి కరుణాకర్ రెడ్డి, కొంపెల్లి నరేష్, ఆకుతోట సతీష్, కొండబత్తిని కిరణ్, నిమ్మల నరేష్, పొన్నం శ్రీకాంత్, భారీరమేష్, శంకర్, జంపయ్య, యాకయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టళ్ల సమస్యలను పరిష్కరించాలి

**-హాస్టల్ లో సర్వే లో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య**

డోర్నకల్ నియోజకవర్గం ప్రతినిధి మరిపెడ జూలై 28 నిజం న్యూస్ మహబూబాబాద్ జిల్లామరిపెడ మండలంలో ఉన్న పలు సంక్షేమ హాస్టల్ ల్లో పేర్కపోయిన పలు సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) మహబూబాద్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మరిపెడ పట్టణ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తెలుసుకున్నారు. కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా సర్వే నిర్వహించారు. ప్రభుత్వం ప్రకటించిన మెనూ ప్రకారంగా హాస్టల్లోఅమలు కావటం లేదని విద్యార్థులు మా సర్వేలో వెల్లడించినట్లు తెలిపారు. హాస్టల్లో 15 మరుగుదొడ్లు ఉండగా అందులో ఏదీ సక్రమంగా పనిచేయటం లేదని, నిరుపయోగంగా ఉన్నాయని , వాటిని రిపేర్ చేసి వినియోగంలోకి తేవాలని విద్యార్థులు కోరారు.ప్రతి ఆదివారం విద్యార్థికి 150 గ్రాముల చికెను పెట్టవలసింది ఉండగా, కేవలం మూడు ముక్కలు వేసి వార్డెన్లు దులుపుకుంటున్నారని విద్యార్థులు మా దృష్టికి తీసుకొచ్చినట్లు లచ్చయ్య ఆరోపించారు. త్రాగే నీరు, రోజువారీగా వాడే వాటర్ లో శుభ్రంగా లేవని ట్యాంకులలో నాచు పెరిగిపోయిందన్నారు. దీంతోవిద్యార్థులకు దురద, గజ్జి తో ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు తమ దృష్టికి తీసుకువచ్చారు. హాస్టల్ కు ప్రతివారం హెల్త్ క్యాంపులు నిర్వహించాల్సి ఉండగా, ఒక్కసారి కూడా రాలేదని తెలిపారు.అంతేగాక సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల వినోదాలకు, విద్యకు, సంస్కృతి సంప్రదాయాలకు దూరం చేస్తున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్లో గ్రంథాలయాన్ని నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఉన్నప్పటికీ దానిని అమలు చేయడం లేదని లచ్చయ్య తెలిపారు. పిల్లలకు రావలసిన నోటుబుక్స్, బట్టలు, బెడ్ షీట్, ప్లేట్లు, గ్లాసులు, కొత్త విద్యార్థులకు ఇవ్వలేదని వారికి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చెబుతున్న దానికి విద్యార్థులకు ఇస్తున్న దానికి పొంతనలేదని లేదని విమర్శించారు. విద్యార్థులకు ఇవ్వాల్సిన సభ్యుల బిల్లులు ఇంతవరకు ఇవ్వలేదని, గత సంవత్సరం మొత్తంలో కేవలం 125 రూపాయల సోబిల్లులు ఇచ్చినట్లువిద్యార్థులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సంక్షేమ హాస్టల్లో సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనియెడల విద్యార్థులందరితో ఉద్యమానికి శ్రీకారం చుడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మరిపెడ పట్టణ నాయకులు గంగుల వెంకటేష్, పత్తిపాటి వినయ్, బాష్పంగు వికాస్, తదితరులు పాల్గొన్నారు.





**-కెవిపిఎస్ నూతనకమిటీ ఎన్నిక...**

!సాంఘిక సంక్షసంక్షేమ హాస్టల్ బాలుర వసతి గృహంలో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా భూక్య వీరేందర్ నాయక్, ఉపాధ్యక్షులుగా వాంకుడోత్ హరికిషన్, కార్యదర్శిగా జరుపుల గణేష్, సహాయ కార్యదర్శిగా అజ్మీర సంతోష్, కోశాధికారిగా మున్సిపాలిటీ పట్టణానికి చెందిన జాటోత్ జగన్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులుగా 20 మంది ఉన్నారు.

## రైతు భీమా కి దరఖాస్తు చేసుకోవాలి



**- మండల వ్యవసాయ అధికారి సర్వసుద్ది సరితా**

బోనకల్, జూలై 28.నిజం చెపుతా%శీ% మండల పరిధిలో జూన్ 28, 2024 లోపు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు, రైతు భీమా నమోదు చేసుకోవడానికి అర్హులు అని,18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల రైతులు, అంటే 14-08-1965 నుండి 14-08-2006 మధ్య జన్మించినవారు రైతు భీమా నమోదుకు,వారు అర్హులుఅని.రైతు భీమా దరఖాస్తుకు చివరి తేదీ 05-08-2024వరకు ఉంటుదని అర్హులైన రైతులు భీమా దరఖాస్తు చేసుకోవడానికి అవసరమైన పత్రాలు,దరఖాస్తు ఫారం,పట్టాదారు పాస్ బుక్,పట్టాదారు ఆధార్ కార్డ్,నామినీ ఆధార్ కార్డ్, నకలును, దరఖాస్తు ఫారంకు జతచేసి, సంబంధిత గ్రామానికి చెందిన వ్యవసాయ విస్తరణ అధికారి కి(ఏఈవో) దరఖాస్తు చేసుకోవాలి. ఆమె ఒక ప్రకటనలో తెలియపరిచారు

## కరివారి గూడెం పెద్దవాగులో వ్యక్తిగల్లంతు



జూలై 28 (నిజం చెపుతాం న్యూస్): వైరా భద్రాద్రి కొత్తగూడెం వైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు మండలం కరి వారిగూడెం గ్రామంలోని రమావత్ వెంకటేశ్వర్లు కరివారిగూడెం వద్ద పెద్దవాగులో గల్లంతయిన వ్యక్తి రామావత్ వెంకటేశ్వర్లు పశువుల తోలుకొని పొలానికి వెళ్లి తిరిగి వచ్చే క్రమంలో వాగుదాటుతుండగా ప్రమాదం జరిగినట్లు గుర్తించారు అతని ఆచూకీ కోసం పోలీసు వారు గ్రామ ప్రజలు ముమ్మరంగా గాలింపు ప్రయత్నం చేస్తున్నారు ఇప్పటివరకు ఎలాంటి ఆచూకీ దొరకలేదు ఇంకా వాగులో వెతుకుతూనే ఉన్నారు.

## పారదర్శకతే ప్రాధాన్యంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం దక్కేలా ముఖ్యమంత్రి సహాయ నిధి



**- జోగాపూర్ లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

చందుర్తి జూలై 28(నిజం న్యూస్):పేదవర్గాల వారు ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకొని, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని.. అలాంటి వారికి సీఎంఆర్ఎఫ్ ఎంతో కొంత ఆర్థిక వెసులుబాటు కలిపిస్తుందని ముఖ్యమంత్రి విశాల హృదయంతో... ముఖ్యమంత్రి సహాయధి నుండి ఉదారంగా నిధులు మంజూరు చేస్తున్నారు. చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి మాజీ జడ్పీటీసీ నాగం కుమార్ స్థానిక తాజా ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్ధిదారులకు పంపిణి చేశారు... చెక్కుల మంజూరు కు కృషి చేసిన గౌరవ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి మంజూరు చేసిన సిఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మ్యాకల గణేష్, నాయకులు ఎండీ సలీం, అమరబండ ప్రసాద్, వరికెల ముకుందం, వేముల శ్రీనివాస్, నామాల నర్సయ్య, గొట్టె ప్రభాకర్, పులి సత్యం, వేల్పుల దేవస్వామి, లింగంపల్లి అజయ్, వొల్లాల శ్రీనివాస్, లబ్ధిదారులు పాల్గొన్నారు...

## మహాలక్ష్మి దిష్టికుంభం కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



వేములవాడ,జులై 28,(నిజం చెపుతాం)వేములవాడ పట్టణంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి దేవాలయంలో నిర్వహించిన మహాలక్ష్మి దిష్టికుంభం కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆలయం అర్చకులు,నిర్వాహకులు ప్రభుత్వ విప్ కు ఘనస్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.లోక కల్యాణం జగరగలని వారు చేస్తున్న కార్యక్రమం అభినందనీయం అన్నారు.ఆషాడమాసంలో పల్లె నుంచి మొదలకొని పట్నం వరకు బోనాలు సమర్పించడం మన సంప్రదాయనికి ప్రతీక అన్నారు. ఆధ్యాత్మిక చింతనలో,సామాజిక సేవలో వారు చేస్తున్న సేవలను కొనియాడారు. అమ్మవారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వర్షాలు సకాలంలో సమృద్ధిగా కురిసి రైతు వర్గంతో పాటు అందరూ బాగుండాలని ఆకాంక్షించారు.అనంతరం ప్రభుత్వ విప్ ను పట్టణ ఆర్యవైశ్య సభ్యులు ఘనంగా సన్మానించారు.

## జూలై 30 న రైతు రుణమాఫీ రెండవ విడత విడుదల



**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

వేములవాడ,జూలై 28, (నిజం చెపుతాం)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ రెండవ విడత నిధులను ప్రభుత్వం జూలై 30న ఉదయం 11 గంటలకు విడుదల చేస్తుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 30న ఉదయం 11 గంటలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రజా ప్రతినిధుల, రైతుల, అధికారుల సమక్షంలో రెండో విడత రుణమాఫీ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. రెండో విడత రుణమాఫీ కార్యక్రమంలో రైతులు, ప్రజాప్రతినిధులు అధికారులు వ్యవసాయ శాఖ సిబ్బంది సహకార శాఖ సిబ్బంది బ్యాంక్ సిబ్బంది పాల్గొంటారని, ఈ కార్యక్రమంలో రుణమాఫీ లబ్ధిదారులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్ లలో బహుజన శ్రామిక ప్రజలకేమిచ్చాయి?




జూలై 28 (నిజం చెపుతాం న్యూస్): వైరా భద్రాద్రి కొత్తగూడెం కేంద్రంలో బిజెపి నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వ బడ్జెట్ ఉత్తరాది ఆధిపత్య కులాల గుత్తాపెట్టుబడిదార్ల అభివృద్ధికి బాటలు వేసింది బహుజన శ్రామిక ప్రజలకు ముఖ్యంగా ఈ దేశ జనాభాలో 60% ఉన్న బిసి కులాల అభివృద్ధికి గొడ్డలి పెట్టులా ఉంది కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్నూటికి తొంభై శాతం ప్రజలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు వివిధ రూపాల్లో పన్నులు చెల్లిస్తున్న లక్షల కోట్ల రూపాయలను15% మున్న ఆధిపత్య కులాలకు చెందిన అతి కొద్దిమంది గుత్తా పెట్టుబడిదారుల అభివృద్ధికి కేటాయించడం ద్వారా ఆదాని,అంబానీ లాంటి స్వదేశీ,విదేశీ పెట్టుబడిదారులకు ఊడిగం చేసేలా ఉంది బిజెపి బడ్జెట్లో కేటాయింపులను పరిశీలిస్తే అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో బిసిలకు చేసిన వాగ్దానం ప్రకారం లక్షల కోట్ల రూపాయలకుగాను ప్రతి సంవత్సరం బడ్జెట్లో బిసిలకు 20 వేల కోట్లు కేటాయించాల్సి ఉండగా కేవలం 9,900 కోట్ల రూపాయల నిధులను కేటాయించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో బిసి కులాలకు చేసిన వాగ్దానాన్ని తుంగలో తొక్కిందని అర్థమవుతుందిఈ కేటాయింపుపై అసెంబ్లీలో బిజెపి,టీఆర్ఎస్ లు బిసి కులాలకు బడ్జెట్లో కేటాయింపుల్లో జరిగిన అన్యాయంపై నోరు మెదపకపోవడంపై కాంగ్రెస్, బిజెపి,టిడిపి,టీఆర్ఎస్ లాంటి ఆధిపత్య కులాల యాజమాన్యంలోని రాజకీయ పార్టీల భ్రమల నుండి బయటపడకపోతే భవిష్యత్తులో బిసిలు శాశ్వతంగా రాజకీయ బానిసత్వంలోనే ఉండిపోతారని ఆలోచించాలిబిసిలు మహాత్మా జ్యోతిభా పూలే,సావిత్రమ్మ పూలే,నారాయణ మేఘాజీ లోకాండే,పెరియార్ నారాయణ గురు,డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ సైద్ధాంతిక రాజకీయ దృక్పథంతో కూడిన ఒక రాజకీయ దృక్పథంతో ఓటు అనే ఆయుధంతో బహుజన శ్రామిక ప్రజాస్వామ్య రాజ్యాధికారం కోసం ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందిగత పది సంవత్సరాలుగా కేంద్రంలోని మోదీ సర్కార్, రాష్ట్రంలోని కేసీఆర్ సర్కార్ బీసీ అభివృద్ధికి గొడ్డలి పెట్టులా పని చేశాయిగత బిజెపి,టీఆర్ఎస్ ప్రభుత్వాలు అమలు చేసిన బిసి కులాల ఆర్థిక సామాజిక రాజకీయ వ్యతిరేక విధానాల వల్ల బిసిల అభివృద్ధి 20 సంవత్సరాల వెనక్కి నెట్టేవేయబడిందిఆధిపత్య కులాల యాజమాన్యంలోని రాజకీయ పార్టీలు నాయకత్వంలోని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బిసి కులాలకు గొర్రెలు,చాప పిల్లలు బర్రెలు ఇస్తే,ఆధిపత్య కులాల వారేమో ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు,మంత్రులు ఎంపీలు,లక్షల కోట్ల రూపాయల కాంట్రాక్టర్లుగా లక్షల కోట్ల రూపాయలను సంపాదిస్తుంటే,బహుజన శ్రామిక ప్రజల పిల్లలు చాప పిల్లలు,గొర్రెలు మేకలు అమ్ముకోని బతమని చేపడుతున్నారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 2024-2025 సంవత్సరానికి గాను 2,91,150 కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ సమాజంలో 65% ఉన్న బిసి సమాజ అభివృద్ధికి కేవలం9,900 కోట్ల రూపాయల నిధులు కేటాయించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా బిసిలకు చేసిన వాగ్దానాన్ని తుంగలో తొక్కిందనడంలో ఎలాంటి సందేహమూ లేదుబిసిల అభివృద్ధి కోసం ప్రతి సంవత్సరం ప్రవేశపెట్టే బడ్జెట్ లో బిసిలకు 20 వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించడం ద్వారా ఐదు సంవత్సరాల్లో బిసి కులాల అభివృద్ధి కోసం లక్ష కోట్ల రూపాయలను ఖర్చు చేస్తామని వాగ్దానం చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఈరోజు ప్రవేశపెట్టిన బడ్జెట్లో కేవలం9,900 కోట్ల రూపాయల నిధులను కేటాయించడం ద్వారా ఈ సంవత్సరాల్లో కాంగ్రెస్ పార్టీ బిసి కులాల ప్రజలకు చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకోదని బిసి సమాజం గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందిఅదేవిధంగా ఎస్సీ, ఎస్టీ ప్రజలకు గత టీఆర్ఎస్ ప్రభుత్వానికి కంటే మెరుగ్గా నిధులు కేటాయింపు జరిగిందిఅయితే ప్రభుత్వం ఆ నిధులను ఇతర అవసరాలకు మళ్లించకుండా చిత్తశుద్ధితో కృషి చేయాలిదేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ సమాజంలో బహుజన కులాలు 93% ఉంటే ఆధిపత్య కులాలు కేవలం 7% మాత్రమే ఉన్నారుగతంలో బీఆర్ఎస్ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ యావత్తు 7%మున్న ఆధిపత్య కులాల సంపన్న కుటుంబాలకు చెందిన కాంట్రాక్టర్లు పారిశ్రామికవేత్తలు, భూస్వాముల అభివృద్ధి కోసమే లక్షల కోట్ల రూపాయలను ఖర్చు చేసే విధంగా ప్రణాళికలున్నాయిగ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులివ్వడం సాధ్యం కాదనే విషయం వాస్తవమే నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల అభివృద్ధి కోసమైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే నిధులు కేటాయింపు ద్వారా గ్రామీణ పట్టణ భారతాన్ని మౌలిక సదుపాయాల కల్పనతో అద్భుతమైన అభివృద్ధి సాధించివచ్చుతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు విజ్ఞాన తెలంగాణ నిర్మాణం అంటునే విద్య, వైద్య అభివృద్ధి కోసం తగిన విధంగా నిధులను కేటాయించలేకపోయింది తెలంగాణ సమాజంలో రెండు కోట్ల మంది అసంఘటిత రంగంలో పనిచేసే బహుజన శ్రామిక కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించకపోవడం అత్యంత శోచనీయం ప్రభుత్వ రంగంలో పెద్ద ఎత్తున ఉన్నత విద్యావంతులు ఔట్ సోర్సింగ్ కార్మిక, ఉద్యోగులుగా చాలీచాలని వేతనాలతో ప్రభుత్వానికి ఎట్టి చాకిరీ చేస్తున్నారుగత టీఆర్ఎస్ ప్రభుత్వం లాగాగే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ లో నిధులు కేటాయింపులో గత ప్రభుత్వ ఆర్థిక విధానాలనే అనుసరిస్తున్నాని చెప్పకనేచెప్పింది ప్రస్తుత కాంగ్రెస్ ఆ ప్రభుత్వ బాటలో నడిస్తే ప్రజా వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలంగాణ సమాజం హెచ్చరించే స్థితిని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెచ్చుకోకూడదని తెలంగాణ సమాజం హెచ్చరించక తప్పదు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ఉత్తరాది ఆధిపత్య కులాల గుత్తా పెట్టుబడిదార్ల అభివృద్ధికి,బహుజన శ్రామిక ప్రజలకు వ్యతిరేక బడ్జెట్!కేంద్రంలో బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం 2024, 2025 సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పూర్తిగా ఉత్తరాది ఆధిపత్య కులాల గుత్తా పెట్టుబడిదార్ల అభివృద్ధికి బహుజన శ్రామిక ప్రజల వ్యతిరేక బడ్జెట్ గా భావించాలి కేంద్ర ప్రభుత్వంతో పాటు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు గత 77 సంవత్సరాలుగా అనేక బడ్జెట్ లు ప్రవేశపెట్టాయిఇందులో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చెప్పే అందమైన పదాల అల్లిక ఏమిటంటే పేదల సంక్షేమానికి పెద్దపీట వేశామని చెపుతుంటాయిఅసలు ప్రజా సంక్షేమం అంటే ఏమిటి?కుల,మతాలకు అతీతంగా నైపుణ్యంతో కూడిన నాణ్యమైన విద్య,వైద్యం, ఉపాధి, బహుజన శ్రామిక కార్మిక వర్గానికి కనీస వేతనాలు,మౌలిక వసతుల కల్పనయే అభివృద్ధి అంటేకానీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చెప్పే అందమైన పదాల అల్లికలో భయంకరమైన వ్యవస్థీకృత పెట్టుబడిదారీ వ్యవస్థ కుట్ర కోణం దాగివున్న విషయాన్ని సాధారణ ప్రజలు అర్థంచేసుకోలేరు ఆమాటకొస్తే 90% విద్యావంతులకు సైతం అర్థంచేసుకోలేరునిజంగా విద్యావంతులు కనుక బిజెపి,కాంగ్రెస్ లాంటి పార్టీలు చేస్తున్న రాజకీయ వ్యాపారాన్ని అర్థంచేసుకుంటే ఆయా పార్టీలకు చెందిన ఏ ఒక్క అభ్యర్థి కూడా అసెంబ్లీ పార్లమెంట్ గేట్లను కూడా తాకలేరు ప్రజలే చరిత్ర నిర్మాతలు ఆ ప్రజలు అర్థంచేసుకోలేనంతకాలం రష్యన్ విప్లవ నిర్మాత కామ్రేడ్ లెనిన్ చెప్పినట్లు ఎవరి మాటల వెనుక ఎవరి ప్రయోజనాలు దాగివున్నాయో ప్రజలు అర్థంచేసుకోలేనంత కాలం మోసపోతూనే ఉంటారనే సత్యాన్ని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్ లను బహుజన శ్రామిక ప్రజలు అర్థం చేసుకోలేనంతకాలం బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇలాంటి బడ్జెట్ లే ప్రవేశపెడతాయని తెలియజేస్తూ

**జైభీం లాల్ సలాంలతో దండి వెంకట్**
**బహుజన లెఫ్ట్ పార్టీ**

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల ప్రక్రియను వేగవంతం చేయండి

**- ఖమ్మం కలెక్టర్ ముజామిల్ ఖాన్ కు మంత్రి తుమ్మల ఆదేశాలు**



ఖమ్మం బ్యూరో జులై 28(నిజం చెపుతాం).ఖమ్మం నియోజక వర్గంలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు సమస్యల పై జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ తో మంత్రి తుమ్మల సమీక్ష జర్నలిస్ట్ ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించి సత్వరమే ఇళ్ల పట్టాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలు జారీ చేశారు. అర్హులైన జర్నలిస్ట్ లకు ఇళ్ల స్థలాలు కేటాయించేలా ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఖమ్మం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి తుమ్మల జిల్లా కలెక్టర్, నగర కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో ఆదివారం క్యాంప్ కార్యాలయంలో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముస్లిం మత పెద్దలతో చర్చించి ఖమ్మం నగరంలో అవసరమున్న చోట ఖబరస్థాన్, షాదిఖానా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలోనీ అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం ఉండేలా చూడాలన్నారు.శిథిలావస్థలో ఉన్న సోషల్ వెల్ఫేర్ , మైనార్టీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ తో పాటు ఇతర ప్రభుత్వ స్కూల్స్ ఏవైనా ఉంటే తక్షణమే ఖాళీ చేసి వాటిని కూలగొట్టి నూతన భవనాల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అవసరమున్న చోట తాత్కాలిక భవనాల్లో నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలనీ మంత్రి తుమ్మల సూచించారు. ఖమ్మం కార్పొరేషన్ లో శానిటేషన్ విషయంలో అపరిశుభ్రత ఉందని, అసౌకర్యంగా ఉందని ప్రజల నుంచి పిర్యాదులు ఉన్నాయని, మున్సిపల్ కమిషనర్ సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. ఖమ్మం నగరంలో వరద నీరు ఎక్కడ నిలవకుండా డ్రైనేజ్ వ్యవస్థ పటిష్టంగా ఉండేలా మెరుగు పరచాలని సూచించారు. సారథి నగర్ రైల్వే అండర్ బ్రిడ్జి సత్వరమే ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. గోళ్ళపాడు ఛానల్ ఆధునీకరణ పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ పరిధిలోని ప్రైవేట్ స్థలాల్లో పరిశుభ్రత ఉండేలా యజమానులకు తగిన ఆదేశాలు జారీ చేసి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పౌర సమాజానికి పెను విపత్తుగా మారిన గంజాయి డ్రగ్స్ మహమ్మారి ఖమ్మం లో కనపడకుండా చేయాలన్నారు. వెలుగు మట్ల అర్బన్ పార్క్ ప్రజలకు ఆహ్లాదం పంచేలా మౌలిక వసతుల కల్పన చేయాలనీ, మెయిన్ రోడ్ నుంచి పార్క్ వరకు రహదారి మంజూరు అయిన నిర్మాణం సత్వరమే చేపట్టాలని మంత్రి తుమ్మల ఆదేశాలు ఇచ్చారు. అర్బన్ పార్క్ లో ఆహ్లాదం కోసం ఏయే శాఖలు నిర్మాణం చేపట్టాలో శాఖల వారీగా నివేదిక తయారు చేయాలని, వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను మణిహారంలా తీర్చిదిద్దాలనీ అధికారులకు ఆదేశించారు.

## గురుపూజోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా పీఠాధిపతి.సోమయ్యప్ప మహారాజ్. మరియు శివాచార్య మహారాజ్ జుక్కల్ పీఠాధిపతి



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం జూలై 28 (నిజం చెపుతాం న్యూస్)నిజామాబాద్ జిల్లానందిపేట మండల కేంద్రంలోని నంది గుడి ప్రాంగణంలో వీరశైవ జంగమ సమాజ్ నందిపేట్ వారి ఆధ్వర్యంలో గురు మార్గదర్శనం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శ్రీ సోమలింగ శివాచార్య బిచ్కుంద, బసవలింగ శివాచార్య జుక్కల్ గారు పాల్గొన్నారు వీరికి లింగాయత్ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి నందిగుడి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వారికి భక్తులు పాదపూజ చేశారు ఈ సందర్భంగా సోమలింగ శివాచార్య బసవ లింగ శివాచార్య గారు గురు యొక్క విశిష్టత గురించి జీవన విధానం గురించి ప్రవచనాలు చేశారు గురువు దైవంతో సమానమని ప్రతి ఒక్కరికి మార్గదర్శి గురువు అని అన్నారు మనిషి జీవితానికి సార్థకత గురుతోనే అని గురువు లేని విద్య వ్యర్థమని చెప్పారు ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావంతో ఆచార సంప్రదాయాలను పాటిస్తూ ధర్మాన్ని రక్షిస్తూ జీవించాలని అప్పుడే మనిషి జీవితానికి సార్థకతను సూచించారుజిల్లా అధ్యక్షులు శివకుమార్. బోధన్ అజయ్ స్వామి. అప్ప. రవికాంత్ తప్ప ఆర్మూర్ ప్రధాన కార్యదర్శి. ఈశ్వరప్ప రాజేంద్రప్ప.సంఘ సభ్యులు గంగాధర్ రాజు పెర్కిట్ కుదన్పూర్ రాజు నందిపేట్ శివ లాలప్ప మహారాజ్. తదితరులు పాల్గొన్నారు

## ఆషాడ బోనాల పండుగ సందర్భంగా సోవర్కర్ ఆలయంను దర్శించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూలై 28,( నిజం న్యూస్)ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని మల్కాజిగిరి నియోజకవర్గంలో పలు డివిజన్లోలోని ఆలయాలను సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మల్కాజ్గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ రాగిడి లక్ష్మారెడ్డి .ఉప్పల్ నియోజకవర్గంలోని నాచారం మల్లాపూర్, కాప్రా, హౌసింగ్ బోర్డ్ డివిజన్లో పలు ఆలయాలను సందర్శించిన మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని వారు ప్రార్థించడం జరిగింది. అనంతరం ఆయా ఆలయాల కమిటీ సభ్యులు ఘనంగా రాగిడి లక్ష్మా రెడ్డి ని సత్కరించి తీర్థప్రసాదాలు ఇచ్చి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## మహాలక్ష్మి అమ్మవారి దిష్టికుంభం కార్యక్రమంలో పాల్గొన్న చల్మెడ లక్ష్మీనరసింహారావు



**- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి,**

వేములవాడ,జూలై 28,(నిజం చెపుతాం)వేములవాడ పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటుచేసిన మహాలక్ష్మి అమ్మవారి దిష్టి కుంభ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు , బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు వారికి ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించి సత్కారం చేశారు. సీనియర్ నాయకులు కుమ్మరి శ్రీనివాస్, కొండ కనకయ్య, కొండ నరసయ్య, వెంగళ శ్రీకాంత్ గౌడ్, మాడిశెట్టి కృపాల్, కట్కూరు శ్రీనివాస్, సుంకపాక రాజు, రూరల్ మండల అధ్యక్షుడు గోస్కుల రవి, పోతు అనిల్, లింగం రాకేష్, సందీప్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రేణుకింది అశోక్, ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.